ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ బుధవారం, 26 జూన్ 2024 సంపుటి: 17 సంచిక: 53 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , జేష్ఠ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ రుతువు , సూర్యోదయం : 05:54 AM , సూర్యాస్తమయం : 06:49 PM. దిన ఆనందాది యోగము : మృత్యు యోగము , ఫలితము: మృత్యు భయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ఢిల్లీలో వెంకయ్యతో ప్రధాని మోడీ భేటీ

ఇరువురి మధ్య జాతీయ ప్రయోజనాలపై చర్చ

న్యూఢిల్లీ,జూన్25: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం మాజీ ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడుతో సమావేశమయ్యారు. మంగళవారం ఢిల్లీలోని త్యాగరాజ్ మార్గ్‌లోని వెంకయ్య నాయుడు మిగతా 2లో..

కాంగ్రెస్ గూటికి గూడెం మహిపాల్ రెడ్డి

సిఎం రేవంత్ వెంట ఢిల్లీకి చేరుకున్న ఎమ్మెల్యే

హైదరాబాద్,జూన్25: బీఆర్ఎస్‌కు వరుసగా షాకుల మీద షాకులు తగులుతున్నాయి. ఇటీవలే బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ లో చేరగా.. లేటెస్ట్ గా మిగతా 2లో..

రాజ్యాంగ ప్రతులతో విపక్ష ఎంపిల ప్రమాణం

దానినే పాటించిన రాహుల్, అఖిలేశ్ యాదవ్

లోక్‌సభలో తెలుగు ఎంపిల ప్రమాణం

అసదుద్దీన్ పాలస్తీనా నినాదాలు

మండిపడ్డ లోక్‌సభ ఎంపిలు

రికార్డుల్లో తొలగిస్తామన్న ప్యానల్ స్పీకర్

న్యూఢిల్లీ,జూన్25: 18వ లోక్‌సభ తొలి సమావేశాలు కొత్త పార్లమెంట్ భవనంలో విపక్షాల ఆందోళనల నడుమ కొనసాగుతున్నాయి. ఈ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలి రోజు 280 మంది ఎంపీలు లోక్‌సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఎంపీలతో ప్రొటెం స్పీకర్ బర్తృహరి మహతాబ్ ప్రమాణం చేయించారు. రెండోరోజైన మంగళవారం కూడా మిగిలిన ఎంపీలు ప్రమాణం చేసారు. అయితే, ఈ సమావేశాల్లో మిగతా 12లో..

ఎన్‌డిఎకు షాక్ ఇచ్చిన ఇండియా కూటమి

స్పీకర్ పదవికి పోటీని పెట్టిన కాంగ్రెస్

ఓంబిర్లాకు పోటీగా కొడికున్నల్ సురేశ్ నామినేషన్

నేడు స్పీకర్ ఎన్నికకు ఓటింగ్

న్యూఢిల్లీ,జూన్25: దేశ చరిత్రలో తొలిసారి స్పీకర్ ఎన్నికకు పోటీ జరుగుతోంది. అధికార ఎన్‌డిఎ ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పై అంటోంది. లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్డీయే అభ్యర్థిగా ఓం బిర్లా ఏకగ్రీవం మిగతా 12లో..

ప్రజాభిప్రాయ సేకరణతో ముందుకు వెళతాం

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

రైతుభరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

అసలు రైతులకే భరోసా ఇవ్వాలని పలువురి అభిప్రాయం

హైదరాబాద్,జూన్25: రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల అధికారులతో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖల అధికారులతో వార్షిక బ్జడెట్ ప్రతిపాదనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘు నందన్ రావు తదితరులు హాజరయ్యారు. వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు చర్చించారు. అనంతరం మీడియాతో ఈ సమీక్షలో చర్చించిన విషయాలను మీడియాకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

ప్రజాభిప్రాయ సేకరణ చేద్దామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో నిలిపివేసిన వ్యవసాయ పథకాలు ఏంటి.. అందుకు గల కారణాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటల భీమాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు. రాబోయే సీజన్‌కు మిగతా 2లో..

డ్రగ్స్ విషప్రయోగంతో సమానం

డ్రగ్స్ నిర్మూలకు ప్రభుత్వం కఠినచర్యలు

జలవిహార్ వద్ద ర్యాలీని ప్రారంభించిన భట్టి

హైదరాబాద్,జూన్25: రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరి స్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ఏ స్థాయిలో అయినా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్ మిగతా 2లో..

నీట్‌అక్రమాలపై సిబిఐ దూకుడు

పలువురిపై కేసులు నమోదు

అక్రమాలను ఆరా తీస్తున్న అధికారులు

న్యూఢిల్లీ,జూన్25: నీట్ అక్రమాలపై దర్యాప్తు బాధ్యతలను స్వీకరించిన సీబీఐ జోరు పెంచింది. బిహార్, గుజరాత్ రాష్ట్రాల్లో నీట్ అవకతవకలకు సంబంధించి నమోదైన ఒక్కో కేసును రీ రిజిస్టర్ చేసింది. రాజస్థాన్‌లో మూడు కేసుల దర్యాప్తును స్వీకరించింది. మహారాష్ట్రలోని లాతూరులో యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) నమోదు చేసిన మరో కేసును కూడా సీబీఐ స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. కాగా.. మిగతా 12లో..

ఆదాయపన్నును మంత్రులే చెల్లించాలి

మధ్యప్రదేశ్ కేబినేట్ కీలక నిర్ణయం

భోపాల్,జూన్25: మధ్యప్రదేశ్‌లోని భాజపా సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని మంత్రులు ఇకపై సొంతంగా ఆదాయపు పన్ను చెల్లించాల్సిందేనని సీఎం మోహన్ యాదవ్ నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వమే ఆ భారాన్ని భరిస్తూ వస్తోంది. 1972 నుంచి ఈ నిబంధన అమల్లో ఉంది. మంత్రులకు చెల్లించే జీతం, ఇతర భత్యాలపై రాష్ట్ర ప్రభుత్వమే వారి తరఫున ఆదాయపు పన్ను చెల్లిస్తోంది. ఈ నేపథ్యంలో దాదాపు 52 ఏళ్ల తర్వాత ఈ నిబంధనకు కేబినెట్ చరమగీతం పాడింది. కేబినెట్ సమావేశంలో మంత్రి కైలాష్ విజయ వర్గీయ ఈ అంశాన్ని లేవనెత్తగా.. మంత్రులు సొంతంగానే మిగతా 12లో..

నేడు స్కూళ్ల బంద్‌కు ఎబివిపి పిలుపు

హైదరాబాద్,జూన్25: ప్రైవేటు బడుల్లో ఫీజులను నియంత్రించాలని, సర్కారు బడుల్లో వసతులు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా బుదవారం స్కూళ్ల బంద్‌కు ఎబివిపి విద్యార్థి సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ఒక ప్రకటనలో తెలిపారు. సర్కారు బడుల్లోని సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాల దృష్టికి అనేక సార్లు తీసుకుపోయినా ఫలితం మిగతా 2లో..

ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

మూడు బాక్సుల్లో ఆధారాలు కోర్టుకు సమర్పణ

హైదరాబాద్,జూన్25: తెలుగు రాష్ట్రాల్లో పెనుసంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు తుది దశకు చేరుకుంది. ఇప్పటికే పలు సంచలన విషయాలు ఈ కేసులో బయటకిరాగా.. తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి ఎవిడెన్స్ మెటీరియల్ మొత్తాన్ని పోలీసు మిగతా 2లో..

ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయండి

రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలి

కేంద్ర మంత్రి నడ్డాకు సిఎం రేవంత్ రెడ్డి వినతి

ఢిల్లీలో బిజీగా సిఎం రేవంత్ షెడ్యూల్

నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జి విచారణకు డిమాండ్

న్యూఢిల్లీ,జూన్25: జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని మంగళవారం ఆయన కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైద్యారోగ్య రంగంపై తెలంగాణ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర మంత్రికి వివరించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనలన్నింటిని తాము ఈ ఏడాది జనవరి నుంచి అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి నడ్డాకు తెలియజేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మిగతా 2లో..

విద్యుత్ విచారణ కమిషన్ రద్దుచేయండి

జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌కు చట్టబద్ధతలేదు

ఏకపక్షంగా వ్యవహరిస్తోందని హైకోర్టులో కేసీఆర్ పిటిషన్

రైల్‌రోకో కేసులో విచారణపై స్టే విధించిన కోర్టు

హైదరాబాద్,జూన్25: తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ కమిషన్‌ను రద్దు చేయాలని రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని పునరుద్ఘటించారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో కమిషన్, జస్టిస్ నరసింహారెడ్డి, ఎనర్జీ విభాగాలను ప్రతివాదులుగా ఉన్నారు. తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్- 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి, తెలంగాణ విద్యుత్తు సంస్థలకు మిగతా 2లో..

భవిష్యత్ బిఆర్ఎస్‌దే..

ఎవరూ తొందరపడకండి

ఎమ్మెల్యేలతో కేసీఆర్ లంచ్ మీటింగ్

హైదరాబాద్,జూన్25: మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. భవిష్యత్ మనదేనని వారికి భరోసా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి లంచ్ చేసిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని మిగతా 2లో..

ఎమ్మెల్యేలను చేర్చుకోవడం నీతిమాలిన చర్య

రేవంత్ తీరుపై మండిపడ్డ కేటీఆర్

రైతు సంక్షేమం లక్ష్యంగా కేసీఆర్ రైతుబంధు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

పార్టీమారిన వారిపై అనర్హత వేటువేయాలి

స్పీకర్‌ను టైమ్ కోరినట్లు జగదీశ్‌రెడ్డి వెల్లడి

హైదరాబాద్,జూన్25: పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్న రేవంత్ తీరును ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎండగట్టారు. ప్రచారంలో నీతులు మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ప్రభుత్వంలోకి వచ్చాన నీతిమాలిన పనులు చేస్తున్నారని విమర్శించారు. ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలో చేరడం నేరం. ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టిచంపమన్నారు. రాజీనామా చేయకుండా ఇతర పార్టీల్లో చేరితే ఊళ్లనుంచే తరిమికొట్టమన్నారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డినే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఏ ఎమ్మెల్యేనైనా రాజీనామా చేయకుండా పార్టీ ఫిరాయిస్తే.. రాళ్లతో కొట్టించే బాధ్యత తీసుకుంటా అన్నది మీరే. అందుకే జవాబు చెప్పాల్సింది కూడా మీరే అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ ప్రశ్నించారు. ఇదిలావుంటే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి మిగతా 2లో..

సంపాదకీయం

దేశం ముందు ఎమర్జెన్సీని మించిన సవాళ్లు !

కోత్తగా మూడోసారి ప్రధానిగా అవకాశం దక్కించుకున్న నరేంద్ర దామోదర దాస్ మోడీ..మాట తీరులో మార్పు కనిపించడం లేదు. పనితీరులోనూ మార్పు వస్తుందని అనుకోవడం కూడా భ్రమే అవుతుంది. ఇంకా పాత విషయాలను పట్టుకుని వేలాడుతూ..కాంగ్రెస్ లక్ష్యంగా విమర్శలతో ముందకు సాగాలని అనుకుంటు న్నట్లు తొలిరోజు పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎమర్జెన్సీపై చేసిన వ్యాఖ్యలతో స్పష్టం అవుతోంది.

ఆయన చేపట్టిన కాంగ్రెస్ ముక్త భారత్ నినాదం ఇప్పటికే బెడిసి కొట్టింది. తన పదేళ్ల కాలంలో దెబ్బతిన్న రంగాలను, ప్రజల గురించి ఆలోచించి, వాటిని సరిదిద్దుతానని చెప్పడం లేదు. ప్రధానంగా దేశం ఆర్థికంగా కుదేలయ్యింది. డాలర్ మారకం రేటు పెరుగుతోంది. నిరుద్యోగం పెరుగుతోంది. అగ్నిపథ్ పథకం పై దేశవ్యాప్తంగా అసంతృప్తి ఉంది. జిఎస్టీ భారాలు తట్టుకోలేక పోతున్నారు. వ్యవసాయానికి చేయూత కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగాయి. పదేళ్లయినా మోడీ ఇలాంటి సమస్యలపై మాట్లాడడం లేదు. అధికార, విపక్షాలు తమ రాజకీయాల కోసం ప్రజలు బలిపశువులుగా చేసి ఆడుకుంటున్నారు. ఇందిరా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీని విధించి మంగళవారం తో 50 ఏళ్లు పూర్తవుతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎమర్జెన్సీ ఓ మచ్చ అని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు ఇంకా అవసరమా అన్నది ప్రజలు చర్చించాలి. పదేళ్లుగా మోడీ ఏటా ఇది వల్లె వేస్తూనే ఉన్నారు. ప్రజలు తమ విధానాలను విశ్వసించారని మోడీ చెప్పుకోవడం ఇంకా సిగ్గుచేటు. ఫలితాలను విశ్లేషిస్తే మోడీ పాలనా తీరుపై ప్రజలు అంకుశం దింపారు. ఇది గుర్తెరిగి దేశానికి మూడోసారి సేవ చేసే అదృష్టాన్ని కల్పించారని ఆనందపడాలి. అందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలపడం కాదు..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని చెప్పాలి. ఇంకా ఎమర్జెన్సీ, కాంగ్రెస్ పాలన అంటూ సాగితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. గత పదేళ్ల పాపాలను కడుక్కుని ప్రజలకు మెరుగైన పాలన అందించాలి. ఇప్పుడు ఉన్నది బిజెపి పాలన కాదని, ఎన్‌డిఏ పాలన అని మోడీ గుర్తిస్తే మరీ మంచిది. సరికొత్త విశ్వాసంతో తాజాగా సమావేశాలను ప్రారంభిస్తున్నామని, ఈ ఐదేళ్లపాటు రాజ్యాంగాన్ని గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుం టామని మోడీ స్పష్టం చేశారు కనుక అందుకు అనుగుణంగా ముందుకు సాగాలి. స్వాతంత్ర్యానంతరం వరుసగా మూడోసారి ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం గొప్ప విషయంగా భావించాలి. ప్రజలు బాధ్యతాయుతమైన ప్రతిపక్షాన్ని కోరుకుంటున్నారని అంటున్న మోడీ అందుకు తగ్గట్లుగా విపక్షాలను కూడా గౌరవించాలి. వారు ప్రజల పక్షాన పోరాటం చేసినప్పుడు సమస్యలను గుర్తించాలి. గతంలో ప్రతిపక్షాలను బుల్‌డోజ్ చేశారు. ఇప్పుడా పరిస్థితి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్య మర్యాదను కాపాడేలా, సామాన్య పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా విపక్షాలు నడుచుకోవాలని అంటున్న మోడీ..తనకూ అదే సూత్రం వర్తిస్తుందని గుర్తించాలి. ప్రధాని మోదీ 50 ఏళ్ల కిందటి ఎమర్జెన్సీ గురించి ఇప్పుడు మాట్లాడు తున్నారని, కానీ, గత పదేళ్లలో అప్రకటిత ఎమర్జెన్సీ గురించి ఆయన మర్చిపోయారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలు గమనార్హం. నీట్ ఆందోళనలు, పశ్చిమ బెంగాల్లో రైలు ప్రమాదం, మణిపూర్‌లో కొనసాగుతున్న అశాంతిపై ఆయన మాట్లాడాలని దేశం కోరుకుంటోందని వ్యాఖ్యానించారు. మోదీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. పార్లమెంటు లోపల, బయట ప్రజల గళాన్ని వినిపిస్తూనే ఉంటామన్నారు. ఇకపోతే పార్లమెంట్ కొత్త భవనంలో 18వ లోక్‌సభ కొలువుదీరింది. ఈ భవనంలో లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారం జరగడం ఇదే తొలిసారి. విపక్ష కూటమి 'ఇండియా' నేతలు తొలిరోజే తమ ఐకమత్యాన్ని చాటుకునే ప్రయత్నం చేశారు. లోక్‌సభలో తమకు కేటాయించిన చోట ముందు వరసలోనూ కూటమి పార్టీల నేతలు కూర్చున్నారు. తొలుత వారంతా పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. రాజ్యాంగ ప్రతులను చేతబట్టుకుని, లోక్‌సభకు కలిసి వెళ్లారు. ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారం సమయంలో రాహుల్‌గాంధీ సహా.. ఇండియా కూటమి నేతలు రాజ్యాంగ ప్రతులను గాల్లోకి ఊపారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రమాణ స్వీకార సమయంలో.. 'నీట్.. నెట్'.. 'నీట్ షేమ్' అంటూ నినాదాలు చేశారు.నీట్ అక్రమాలపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుపట్టారు. మరోవైపు.. ప్రొటెం స్పీకర్‌గా పార్లమెంట్‌కు ఎక్కువ సార్లు ఎన్నికైన వారికి అవకాశమివ్వాలి. అయితే.. సీనియర్ ఎంపీలున్నా.. బీజేపీ ఉద్దేశపూర్వకంగా భర్తృహరి మెహతాబ్‌ను నియమించడంపై ముందు నుంచి ఇండియా కూటమి అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో.. ప్రొటెం స్పీకర్ ప్యానెల్‌లో నియమితులైన కాంగ్రెస్ సభ్యుడు కొడికున్నిల్ సురేశ్, డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు, తృణమూల్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ్.. భర్తృహరి నియామకాన్ని నిరసిస్తూ వాకౌట్ చేశారు. ఇండియా కూటమి నేతలు ప్రొటెం స్పీకర్ నియామక తీరు రాజ్యాంగ ఉల్లంఘనేనంటూ నిరసన తెలిపారు. భర్తృహరి కంటే.. కాంగ్రెస్ ఎంపీ కె.సురేశ్ సీనియర్ అని వివరించారు. దళితుడైనందువల్లే సురేశ్‌కు అవకాశమివ్వలేదని ఆరోపించారు. ఇలాంటి చిన్న విషయాల్లో కూడా ఉదారంగా ఉండడం అసవరం. ఒకవేళ సురేశ్ సీనియర్ అయివుంటే గౌరవించి ఉండాల్సింది. ఇకపోతే ఇప్పటికే మంత్రివర్గంలో మెజార్టీ పోర్టుఫోలియోలన్నీ బిజెపి నేతలే చేపట్టారు. ఈ క్రమంలో స్పీకర్ విషయంలోనూ మోడీ నిరంకుశం బయటపడింది. మరోమారు ఓం బిర్లానే ఆయన ఎంపిక చేసుకున్నారు. లోక్‌సభలో బిజెపి బలం తక్కువగా ఉన్నందు వల్ల మోడీ ముందుచూపుతో ఓంబిర్లాకు అవకాశం ఇచ్చివుంటారు. ఎన్‌డిఏ పక్షాలు పట్టుబట్టివుంటే ఇలా జరిగేది కాదు. అలాగే అనేక సమస్యల విషయంలో ఎన్‌డిఏ పక్షాలు కప్పదాటు వైఖరిని వదిలి గట్టిగా నిలబడాలి. దేశం కోసం తమ గొంతు ఎత్తాలి. అప్పుడే మెరుగైన పాలనను చూస్తాం. మోడీ నిరంకుశాన్ని తగ్గించగలుగుతాం. ఇది గుర్తించి విపక్షాలుకూడా ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించి, ప్రజల సమస్యలపై పోరాడితే మంచిది.

ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి..

ఉన్నతాధికారులు కోర్టుకు సమర్పించారు. మూడు బాక్సులలో న్యాయస్థానంలో ఆధారాలు సమర్పించడం జరిగింది. ఇందులో హార్డ్ డిస్కులు, సిడీ, పెన్ డ్రైవ్‌లను పోలీసు కోర్టు ముందు ఉంచారు. +నైల్‌గా అన్నిటినీ జత పరుస్తూ పోలీసులు మూడోసారి ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. కాగా.. ఈ ఆధారాలను నిందితులకు తెలీకుండా రహస్యంగా ఉంచాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ కోరారు. అనంతరం మాజీ అడిషనల్ ఎస్పీల బెయిల్ పిటిషన్ ల పై విచారణ వాయిదా పడింది. ఇదిలా ఉంటే.. బుధవారం నాడు తిరుపతన్న, భుజంగ రావ్ బెయిల్ పిటిషన్‌లపై న్యాయస్థానంలో విచారణ జరగబోంది.

ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయండి

మొదటిపేజీ తరువాయి..

అందించేందుకుగానూ 5,159 బస్తీ దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు) సమర్థంగా నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నందున కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రి నడ్డాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్‌హెచ్‌ఎం 2023-24 మూడు, నాలుగు త్రైమాసి కాల నిధులు రూ.323.73 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, 024-25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.138 కోట్లు మంజురు చేయాల్సి ఉందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఎన్‌హెచ్‌ఎం కింద చేపట్టిన మౌలిక వసతులు, నిర్వహణ కాంపోనెంట్ కింద 2023-2024 సంవత్సరానికి సంబంధించి రావల్సిన రూ.231.40 కోట్లు తక్షణమే రీయింబర్స్ చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్ ఎంకు సంబంధించి కేంద్రం నుంచి రావల్సిన నిధులు ఆలస్యం కావడంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాష్ట్ర వాటాతో పాటు కేంద్రం నుంచి రావల్సిన వాటా మొత్తాన్ని 2023, అక్టోబరు నుంచి తామే విడుదల చేస్తున్నామని కేంద్ర మంత్రి నడ్డా దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ము ఖ్యమంత్రి వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి ఉన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ కాంగ్రెస్ పెద్దలతో పాటు, కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ వాటి కోసం మంత్రులను అర్థిస్తున్నారు. ఈ క్రమంలో నీట్ అవకతవకలపై సిట్టింగ్

ప్రజాభిప్రాయ సేకరణతో ముందుకు వెళతాం

మొదటిపేజీ తరువాయి..

పంటల భీమాకు సంబంధించి పిలవాల్సిన టెండర్లపై చర్చించారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల్లో

ఉన్న వ్యవసాయ కళాశా లలు, ఇప్పటికీ కళాశాలలు లేని జిల్లాల వివరాలను డిప్యూటీ సీఎం సమావేశంలో తీసుకున్నారు. తెలం గాణలో ఈ వానాకాలం సీజన్ నుంచి ప్రారంభించ నున్న రైతుభరోసా పథకంపై రైతుల అభిప్రాయాలను సేకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆ శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో మంగళవారం రాష్ట్రంలో 110 నియోజకవర్గాల్లోని రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా అధికారులు అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఆ నియోజకవర్గాల్లోని క్లస్టర్ల నుంచి రైతులను రైతువేదికలకు ఆహ్వానించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. చాలామంది రైతులు సన్నచిన్నకారు రైతులకే రైతుబంధు అమలు చేయాలని, బడా రైతులకు చేయడం వల్ల తమకు నష్టం జరుగుతుందని తెలిపినట్లు సమాచారం.

క్లస్టర్ల వారీగా సేకరించిన సమచారాన్ని సమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న రైతుబంధు పథకం స్థానంలో 'రైతుభరోసా'ను అమలుచేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 'రైతుబంధు' నిబంధనలను మార్చి కొత్త మార్గదర్శకాలతో 'భరోసా'ను అమలుపరిచేందుకు కసరత్తు చేస్తోంది. రైతులు, వివిధ వర్గాలవారి అభిప్రాయాలను తెలుసుకొని వాటికి అనుగుణంగా రైతుభరోసాపై నిర్ణయం తీసుకోవాలని ఇటీవలి మంత్రిమండలి సమావేశం తీర్మానించింది. అర్హులకు మాత్రమే ప్రజాధనం అందాలని ప్రభుత్వం భావిస్తోందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వం రైతుభరోసా విధివిధానాలను ఖరారు చేయనుందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, సూచనలను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేస్తామని వివరించారు. సంక్షేమం, అభివృద్ధి ఈ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని, అర్హులైన పేదలకే సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. రుణమాఫీ, రైతుభరోసా అమలుపై భారాస నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అక్కసు వెళ్లగక్కుతున్నారని, వీటిని పారదర్శకంగా, ఆదర్శంగా అమలుచే యాలన్న ఉద్దేశంతోనే ఆలస్యమవుతుందన్న విషయాన్ని గుర్తించాలని భారాస శ్రేణులకు హితవు పలికారు.

డ్రగ్స్ విషప్రయోగంతో సమానం

మొదటిపేజీ తరువాయి..

నెక్లెస్‌రోడ్డులో జలవిహార్ వద్ద డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం విషప్రయోగం లాంటిది.. ఇది అత్యంత ప్రమాదకరం.

కుటుంబ వ్యవస్థలను విచ్ఛిన్నం చేస్తుంద ని అన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న సంఘ విద్రోహశక్తుల చేతిలో యువత జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తెలిసీ తెలియని వయసులో వాటి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు కావాలనే తమ అక్రమ సంపాదన కోసం యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారు. దేశాన్ని బలహీనపరిచేందుకు దేశద్రోహులు చేస్తున్న ప్రయత్నంగానూ దీన్ని చూడొచ్చని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనపైనే ఉంది. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరోకు ఎంత బడ్జెట్ అయినా కేటాయిస్తాం. వాటి వినియోగం, రవాణా లేకుండా చేయాల్సిన బాధ్యత ఆ అధికారులదే. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా ప్రజల నుంచి

కూడా సహకారం అందాలి. డ్రగ్స్ సరఫరా చేసేవారు ఎక్కడున్నా అరెస్ట్ చేసే శక్తి సామర్థ్యాలు పోలీసు వ్యవస్థకు ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇచ్చే వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన కమిటీలు వేయాలి. కొత్త వ్యక్తులపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలి. తాత్కాలిక సంతోషాలకు విద్యార్థులు బలి కావొద్దు. వారు అడ్డదారులు తొక్కితే కుటుంబంతో పాటు సమాజం మొత్తం బాధపడాల్సి ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో సిఎస్ శాంతికుమారి, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలను చేర్చుకోవడం నీతిమాలిన చర్య

మొదటిపేజీ తరువాయి..

వెళ్లిన ఎమ్మెల్యేలపై సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు కావాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చట్టం ప్రకారం డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి సభ్యత్వాలు రద్దు కావాలి. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ ఇచ్చేందుకు స్పీకర్‌ను సమయం కోరాం. వెసులుబాటు చూసుకొని సమయం ఇస్తానని స్పీకర్ చెప్పారు. స్పీకర్ న్యాయంగా సమయం ఇస్తారని ఆశిస్తున్నాం. అనర్హత పిటిషన్లపై ఈ నెల 27న హైకోర్టులో విచారణ ఉంది. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను వంచిస్తోంది. రాహుల్ కాంగ్రెస్‌ది ఒక విధానం.. రేవంత్ కాంగ్రెస్‌ది మరో విధానం. గత పదేండ్లలో ఫిరాయింపులను ప్రోత్సహించింది బీజేపీ. బీజేపీకి తోకగా తెలంగాణ పీసీసీ వ్యవహరిస్తోంది అని జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాన్సువాడ, జగిత్యాల ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలుపొందారు. వీరిద్దరిని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరిపై గులాబీ శ్రేణులు మండిపడుతున్నారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ విప్లవాత్మక పథకాలు అమలు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశంలోనే తొలిసారి కేసీఆర్ హయాంలో రైతు బంధు అమలు చేశామన్నారు. ఫార్మర్ ఫస్ట్ అనేది కేవలం నినాదం కాదని, దీనికి కొన్ని విప్లవాత్మక విధానాలు మద్దతుగా నిలిచాయని చెప్పారు. అది కేసీఆర్ ప్రభుత్వం సాధించిన గొప్ప విజయం అని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో రైతు మరణాలు తగ్గడంపై అరవింద్ వారియర్ అనే నెటిజన్ చేసిన ట్వీట్‌కు కేటీఆర్ స్పందించారు. తాము తీసుకొచ్చిన పథకాల గురించి వెల్లడించారు. 70 లక్షల మంది రైతులకు రూ.73 వేల కోట్లు ఖాతాల్లో వేశామన్నారు. ప్రతి రైతుకు రైతు బీమా పేరుతో రూ.5 లక్షల జీవిత బీమా కల్పించామని తెలిపారు. రూ.25 వేల కోట్లతో రుణమాఫీ అమలు చేశామని వెల్లడించారు. 24 గంటల ఉచిత విద్యుత్ అందించామన్నారు. మిషన్ కాకతీయలో భాగంగా వేల చెరువులను పునరుద్ధరించామని పేర్కొన్నారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ వంటి భారీ ప్రాజెక్టులను నిర్మించామని చెప్పారు.

అయోధ్య గర్భగుడిలో లీకేజీ నిజమే

పై అంతస్తు పూర్తయితే సమస్య ఉండదన్న ఛైర్మన్

అయోధ్య,జూన్25: అయోధ్య రామమందిరం గర్భగుడిలోకి పైకప్పు నుంచి నీరు కారుతున్నట్టు.. ఆలయ ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ వెల్లడించిన క్రమంలో దీనిపై ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్ర స్పందించారు. లీకేజీ నిజమేనని అంగీకరించిన ఆయన..దీనికి డిజైన్ సమస్యలు కారణం కాదని వెల్లడించారు. ప్రస్తుతం నేను అయోధ్యలోనే ఉన్నాను. మొదటి అంతస్తు నుంచి వర్షం నీరు కారడాన్ని చూశాను. గురుమండపం నుంచి ఆకాశం కనిపిస్తుంది. శిఖర నిర్మాణం పూర్తయితే అది కవర్ అవుతుంది. ప్రస్తుతం మొదటి అంతస్తు నిర్మాణ పనుల్లో పురోగతి ఉంది. ఒకసారి ఆ పనులు పూర్తయితే అక్కడి పైపులు అన్ని మూసివేస్తాం. అలాగే గర్భగుడిలో ఎలాంటి డ్రైనేజీ తరహా నిర్మాణం లేదు' అని వెల్లడించారు. మొత్తం ఆలయ నిర్మాణ పనులు డిసెంబర్ నాటికి పూర్తవుతాయని తెలిపారు. శనివారం రాత్రి భారీ వర్షం పడటంతో లీకేజీ సమస్య బయటపడిందని, నీరు సరిగ్గా రామ్‌లల్లా విగ్రహానికి ఎదురుగా పూజారి కూర్చునే, వీఐపీలు దర్శనం చేసుకునే చోట కారుతోందని సత్యేంద్రదాస్ పేర్కొన్నారు.ఆలయ నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని, ఆలయ ప్రాంగణం నుంచి వర్షపు నీరు పోయేందుకూ సరైన ఏర్పాట్లు లేవని.. ఈ సమస్యపై ఆలయ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయండి

మొదటిపేజీ తరువాయి..

అందించేందుకుగానూ 5,159 బస్తీ దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు) సమర్థంగా నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నందున కేంద్ర ప్రభుత్వం సహకరించాలని, ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయాలని కేంద్ర మంత్రి నడ్డాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్‌హెచ్‌ఎం 2023-24 మూడు, నాలుగు త్రైమాసి కాల నిధులు రూ.323.73 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, 024-25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.138 కోట్లు మంజురు చేయాల్సి ఉందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఎన్‌హెచ్‌ఎం కింద చేపట్టిన మౌలిక వసతులు, నిర్వహణ కాంపోనెంట్ కింద 2023-2024 సంవత్సరానికి సంబంధించి రావల్సిన రూ.231.40 కోట్లు తక్షణమే రీయింబర్స్ చేయాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్ ఎంకు సంబంధించి కేంద్రం నుంచి రావల్సిన నిధులు ఆలస్యం కావడంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాష్ట్ర వాటాతో పాటు కేంద్రం నుంచి రావల్సిన వాటా మొత్తాన్ని 2023, అక్టోబరు నుంచి తామే విడుదల చేస్తున్నామని కేంద్ర మంత్రి నడ్డా దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ము ఖ్యమంత్రి వెంట మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి ఏ.పి.జితేందర్ రెడ్డి ఉన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం రేవంత్ కాంగ్రెస్ పెద్దలతో పాటు, కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ వాటి కోసం మంత్రులను అర్థిస్తున్నారు. ఈ క్రమంలో నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్ష నిర్వహణలో కేంద్రం విఫలం అయిందని మండిపడ్డారు. సీబీఐ విచారణ సరిపోదని చెప్పారు. కోట్లాదిమంది విద్యార్థుల భవితవ్యానికి సంబంధించిన అంశం, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మరోవైపు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆహ్వానించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారు. ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. అలాగే ఏఐసీసీ అగ్రనేతలతో రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ అధ్యక్ష ఎంపిక, తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. సాయంత్రం హైదరాబాద్ తిరిగి రానున్నారని సమాచారం. తన రాజకీయ జన్మ మొదలైంది కాంగ్రెస్‌తోనే, చివరకు ముగిసేది కాంగ్రెస్‌లోనే అని ఎమ్మెల్యే పోచారం ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీలో చేరా, పదేళ్లు కేసీఆర్ నాయకత్వంలో పనిచేశానని అన్నారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆరునెలలుగా పరిపాలనను గమనిస్తున్నా, అంకితభావంతో రేవంత్ నడుపుతున్నారని వివరించారు. రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. రైతులకు మంచి జరగాలనే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తాను, తన అనుచరులు మొత్తం కాంగ్రెస్‌లో చేరారు అని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే మంత్రివర్గ విస్తరణలో పోచారంకు స్థానం ఉందంటూ ప్రచారం సాగుతోంది.

ఢిల్లీలో వెంకయ్యతో ప్రధాని మోడీ భేటీ

మొదటిపేజీ తరువాయి..

నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ జాతీయ ప్రయోజనాలపై అభిప్రాయాలను పంచుకున్నారు. వీరిద్దరి భేటీపై మోడీ ట్వీట్ చేశారు. తాను వెంకయ్య నాయుడును కలిశానని, ఆయనతో దశాబ్దాలుగా పని చేసే అవకాశం లభించిందని వ్యాఖ్యానించారు. భారతదేశ పురోగతి పట్ల ఆయన వివేకం, అభిరుచిని ఎప్పుడూ ప్రశంసించానని అన్నారు. అలాగే మోడీ తన నివాసానికి వచ్చి కలిశారని, భారత ప్రధానిగా మూడోసారి బాధ్యతలు చేపట్టిన మోడీకి ఈ సందర్భంగా నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశాని వెంకయ్యనాయుడు ట్వీట్ చేశారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన వివిధ అంశాలపై ఈ సందర్భంగా మా అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నాము. నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే సంవత్సరాలలో భారత్ మరింత ప్రకాశిస్తుందని, సరి కొత్త శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాను అని అన్నారు.

కాంగ్రెస్ గూటికి గూడెం మహిపాల్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ చేరేందుకు సిద్ధమయ్యారు. సీఎం రేవంత్ వెంట ఢిల్లీ వెళ్లిన మహిపాల్ రెడ్డి ఏఐసీసీ పెద్దల సమక్షంలో కాంగ్రెస్ లో చేరనున్నారు. ఎన్నికల ముందు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్ రావు కాంగ్రెస్ కండువా కప్పుకోగా.. ఎన్నికల ఫలితాల తర్వాత పోచారం, సంజయ్ కుమార్ పార్టీలో చేరారు. గూడెం మహిపాల్ కాంగ్రెస్ లో చేరితే బీఆర్ఎస్ ను వీడిన ఎమ్మెల్యేల సంఖ్య 6 కు చేరుతుంది. ఎమ్మెల్యే గూడెం మహిప

విధులను బహిష్కరించిన సింగరేణి ఐటి విభాగంలోని ఔట్ సోర్సింగ్ సర్వీస్ ఇంజనీర్స్

పనికి తగిన వేతనం ఇవ్వాలి

మంచిర్యాల(ప్రజాజ్యోతి)జూన్ 25

సింగరేణి వ్యాప్తంగా ఐటి విభాగంలో ఔట్ సోర్సింగ్ ద్వారా గత 15 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న దాదాపు 100 మంది సర్వీస్ ఇంజనీర్స్ కు పనికి తగిన వేతనం అందక ఇబ్బందులు పడుతున్నారాని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. వారి సమస్యలను సదరు కాంట్రాక్టు సంస్థ

గాని సింగరేణి యాజమాన్యం గాని ఎలాంటి చొరవ చూపకుండా కాలయాపన చేస్తూ వారి సమస్యల గురించి ప్రశ్నించిన సర్వీస్ ఇంజనీర్స్ ని ఉద్యోగుల నుండి తొలగిస్తామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. దీంతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరూ ఈ నెల 24వ తేదీ సాయంత్రం నుండి విధులను బహిష్కరించారు. సింగరేణిలో ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేయడంలో ఈ ఉద్యోగుల పాత్ర చాలా కీలకం కాబట్టి , వీరి సమ్మె వలన సింగరేణి బొగ్గు రవాణాలో అంతరాయం కలిగే అవకాశం ఉంటుంది. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం చొరవ చూపి వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలి .

అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసి ప్రాంతం

ప్రజా జ్యోతి. కొమరం భీం జిల్లా 25/06/2024.

ఆదివాసి జిల్లా అడవుల తల్లి జిల్లా అభివృద్ధికి అన్ని సహజ పనులు కలిగి ఉన్న జిల్లా అభివృద్ధికి నోచుకోకపోవడం చాలా బాధాకరం గత పాలకుల దోపిడీకి గురి అయిన జిల్లా నీతికి కూడా అభివృద్ధి బాట పట్టని పల్లెలు. ఎటు చూసినా

సహజ సంపద కలిగిన ప్రాంతం అయ్యుండి కూడా దోపిడీకి గురికాక తప్పడం లేదు పల్లెల్లో సమస్యలు ఉంటే పట్టణ ప్రాంతంలో కూడా సమస్యల చుట్టూ తిరుగుతుంది జిల్లా రాజకీయం. ప్రధానంగా పల్లెలకు వెళ్లే మార్గంలో సరిగ్గా బ్రిడ్జిలు లేక ఇబ్బందులు కొన్ని ప్రాంతాలకు సరిగ్గా మట్టి రోడ్లు కూడా లేకపోవడం విచారకరం గతంలో కూడా జిల్లా కేంద్రంగా ఉన్నటువంటి ప్రాంతం అభివృద్ధికి ఆమడ దూరంలోనే గిరిజన పల్లెలు పల్లె వాసులు. ఏటికి ఏమైనా కానీ నీటి ప్రభుత్వం పల్లె పట్టణ ప్రాంతాల్లో గల సమస్యలు పరిష్కరించి మౌలిక వసతులు కల్పించే విధంగా చొరవ చూడాలని ప్రజా జ్యోతి దినపత్రికతో పల్లె పట్టణవాసులు కోరారు. అడవుల తల్లి జిల్లా ఆదివాసి జిల్లా కేంద్రంలో చాలావరకు అన్ని వస్తువులు కల్పించలేని కథ ప్రభుత్వాలు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసి జిల్లాలను అభివృద్ధి దిశకు ముందుకు నడిపించాలని కోరిన స్థానిక ప్రజానీకం.

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్.

నిర్మల్ జూన్ 25 (ప్రజా జ్యోతి)

పోడు సాగుదారులకు పట్టాలివ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఖానాపూర్

డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ మాట్లాడుతూఖానాపూర్ మండలంలోని ఎక్బాల్ పూర్ గ్రామంలో గత 30 సంవత్సరాలుగా పోడు భూములను సాగు చేసుకుంటున్నారు. గత ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తామని సర్వేలు ప్రారంభించారు అప్పుడు గ్రామం లో సాగు చేస్తున్న భూములను సర్వ చేశారు. కానీ గ్రామం ప్రభుత్వపరంగా ఆన్లైన్లో లేకపోవడం వలన గత ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదు. అందువలన పోడు సాగుదారులు నష్టపోయారు. పట్టాలు ఇవ్వలేదు. సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఈ గ్రామానికి పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు దుర్గం లింగన్న, ఐఎఫ్టియు నాయకులు ముంజ దేవేందర్, మాలావత్ జే, గోవింద్, గోపీచంద్, గుగ్లావత్ గౌను, లావుడ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమశాఖ ద్వారా ప్రజా సంక్షేమం దిశగా చర్యలు

రాష్ట్ర స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ

నస్పూర్ జూన్ 25 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్త్రీ, శిశు , దివ్యాంగులు, వయోవృద్ధులు, ప్రజల సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంచాలకులు నిర్మల కాంతి విస్లే, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంగనవాడీల నిర్వహణ, పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ, ట్రాన్సెజెండర్ల ధృవపత్రాల జారీ, పిల్లల దత్తత, వయోవృద్ధుల పోషణ ఇతర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్త్రీ, శిశు, వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ కార్యదర్శి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు పిల్లలకు విద్యాబోధనపై ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలను పర్యవేక్షిస్తూ శామ్-మామ్ పరిధిలోకి వచ్చే పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలని, సకాలంలో పోషకాహారం, అవసరమైన మందులను అందిస్తూ వారికి మామూలు పిల్లల స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు ప్రభుత్వం అందించే బాలామృతం, పోషకారాన్ని సకాలంలో పంపిణీ చేస్తూ వారికి సమయానుసారంగా ఆరోగ్య పరీక్షలు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలు లేని వారు పిల్లల దత్తతకు ఆసక్తి గల వారికి సరైన సూచనలు అందించి నిబంధనల మేరకు దత్తత తీసుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. గృహహింసకు గురైన మహిళలు, లైంగిక వేధింపులకు గురైన బాలికలు, యువతులకు సఖి కేంద్రం ద్వారా ఆశ్రయం కల్పిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టడంతో పాటు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమంలో భాగంగా వారి పోషణలో పిల్లలు నిర్లక్ష్యం వహించి వేధింపులకు గురిచేస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడంతో పాటు పిల్లల

నుండి తిరిగి వారి తల్లిదండ్రుల పేరిట ఆస్తిని బదలాయింపు చేసే ప్రక్రియపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలని, పోషణ నిర్లక్ష్యంపై వృద్ధ తల్లిదండ్రులు చేసుకున్న దరఖాస్తులను ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ట్రాన్స్జెండర్లకు నిర్ధారణ ధృవపత్రాలు సకాలంలో జారీ చేసే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 4 ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టుల పరిధిలోని 896 అంగన్వాడీ కేంద్రాలు, 74 మినీ అంగన్వాడీ కేంద్రాల ద్వారా సేవలు అందించడం జరుగుతుందని, 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నెలకు 2.5 కేజీల బాలామృతంతో పాటు నెలకు 16 కోడిగ్రుడ్లను అందించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా జిల్లాలోని 4 వేల 628 మంది గర్భిణులు, 4 వేల 420 మంది బాలింతలకు నెలకు 25 రోజుల పాటు ప్రతి రోజు ఆహారంతో పాటు ఒక కోడిగ్రుడ్డు. 200 మిల్లిలీటర్ల పాలు అందించడం జరుగుతుందని తెలిపారు. పోషణ్ అభియాన్ కార్యక్రమం ద్వారా పిల్లలు,

గర్భిణులకు సకాలంలో పోషక ఆహారం అందించడంతో పాటు మంచి ఆరోగ్యం కోసం పాటించవలసిన జాగ్రత్తలపై అంగన్వాడీ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ, ర్యాలీల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. అంగన్వాడీలలోని శామ్-మామ్ పిల్లలను గుర్తించి వారిని ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచి సకాలంలో పౌష్టికాహారం, మందులు అందించి మామూలు స్థితికి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బాల్యవివాహాల నిరోధంపై కళాజాత, వివిధ ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా 2017 నుండి ఇప్పటి వరకు 106 బాల్యవివాహాలను నిలిపివేయడం జరిగిందని తెలిపారు. సి.డబ్ల్యు.సి., జె.జె.బి., సఖి కేంద్రం కార్యక్రమాల ద్వారా పిల్లలు, మహిళల సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులకు ఆర్థిక చేయూత అందించేందుకు అర్హత గల వారికి ఉ పకార వేతనాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ట్రాన్సె జెండర్స్ కొరకు సఖి కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న అర్హత గల వారికి గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని, ఇప్పటి వరకు జిల్లాలో 4 మంది ట్రాన్స్ జెండర్లకు ధృవపత్రం, గుర్తింపు కార్డు జారీ చేశామని తెలిపారు. దివ్యాంగులకు చేయూతగా స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న ఆశ్రమాలకు అవసరమైన మేర ప్రభుత్వం నుండి సహాయక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమం దిశగా టోల్ ఫ్రీ నం. 14567 ద్వారా అందిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం జరుగుతుందని,పోషణ నిర్లక్ష్యం వహించడంపై అందిన ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్య, బాలల పరిరక్షణ సమితి అధికారి ఆనంద్, సి.డి.పి.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు

దేశ చరిత్రలో చీకటి రోజు ఎమర్జెన్సీ జూన్ 25 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు ఎప్పటికీ మర్చిపోము. ఎప్పటికీ క్షమించం: బండారి శాంతి కుమార్.

నిర్మల్ జూన్ 25 (ప్రజా జ్యోతి)

మంగళవారం రోజు ఎమర్జెన్సీ చీకటిదినం కార్యక్రమం లో భాగంగా నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆర్కే కన్వెన్షన్ లో బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి

కుమార్ పాల్గొని ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడిన వీరులను, ఉద్యమకారులను సన్మానం చేశారు. 1977 మార్చి 21వరకు ఇందిరాగాంధీ రాజకీయ ప్రత్యర్థులను జైలుపాలు చేసి ప్రతికలను సెన్సార్ చేశారన్నారు. వాస్తవాలను చెప్పేందుకు ప్రయత్నించిన పత్రికలపై తీవ్ర నిర్బంధం విధించారని, ప్రశ్నించే మేధావులు, పాత్రికేయుల గొంతునొక్కారని, ఎన్నో సంస్థలను రద్దు చేశారని విమర్శించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలోనే 1975 జూన్ 25న ఒక 'చీకటి రోజు'గా నిలిచిపోయింది. ఇదే రోజున నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశంలో అంతర్గత అస్థిరతను, అశాంతిని కారణంగా చూపుతూ జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించి, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కారు. ఇదే రోజున ప్రధాన మంత్రి ఆదేశాల మేరకు హేమాహేమీ నాయకులైన అటల్ బిహారీ వాజ్‌పేయి, మొరార్జీ దేశాయ్, బిజూ పట్నాయక్, చంద్రశేఖర్ లాంటి మరెందరో ప్రముఖులతో సహా లక్ష మందికి పైగా ప్రజలను నిర్బంధించి జైళ్లలో పెట్టారు. అంతేకాకుండా ఎన్నికలు వాయిదా వేయడం, ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను ఉక్కుపాదంతో అణచివేయడం, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు విధించడంతో పాటు కొన్ని చట్టాలను ప్రభుత్వానికి అనుకూలంగా మార్చడం జరిగింది. 'ఎమర్జెన్సీ' అంటే ఇందిరా గాంధీకి ఒక పర్యాయపదంగా మారిపోయింది. 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ 1977 మార్చ్ 21 వరకు అంటే 21 నెలల పాటు అమలులో ఉంది. నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 ప్రకారం దేశంలో అంతర్గత అశాంతిని కారణంగా ఉటంకిస్తూ అధికారికంగా ఎమర్జెన్సీని జారీ చేశారని కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు.

ఈ కార్యక్రమం లో ఉమ్మడి అదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య . సీనియర్ నాయకులు రావుల రామనాథ్ . సీనియర్ నాయకులు సత్యనారాయణ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు సామ రాజేశ్వర్ రెడ్డి, మెడిసెమే రాజు. నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్. జిల్లా ఉపాధ్యక్షులు కమల్ నయన్ .తలొడ్ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి .ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్.పట్టణ అధ్యక్షుడు సాదం అరవింద్. బీజేవైఎం నిర్మల్ జిల్లా అధ్యక్షులు అర్జున్, మహిళా మోర్చ అధ్యక్షులు రజినీ వైద్య, పలు మండల/డివిజన్ ల ఇన్చార్జిలు, అధ్యక్షులు మరియు ఉద్యమకారులు, వివిధ మోర్చా నాయకులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు గడువులోగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా..

ప్రాజాజ్యోతి.... నార్నూర్....

అంగన్వాడి అమ్మ ఆదర్శ పాఠశాల పనులు గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.మంగళవారం

ముందుగా జామడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు.వర్ష కాలంలో చిన్నారులకు ఇబ్బంది కావడంతో భవన నిర్మాణ వివిధ పనులకు 2 లక్షల రూపాయల నిర్మాణ పనులను చేపట్టాలని అధికారులను సూచించారు.అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న పోషక ఆహారం, పాలు,గుడ్లు, బాలామృతం,బియ్యం పప్పు స్టాక్ గర్భిణీ బాలింతల రిజిస్టర్ పరిశీలించారు.రక్తహీనత లేకుండా గర్భిణీ బాలింతలకు సక్రమంగా పౌష్టిక ఆహారం అందించాలని సిడీపి ఓ ను ఆదేశించారు .అంగన్వాడి నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం మండలంలోని మాన్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాజులగూడ ఫాంక్షన్ హాల్ లో అధికారులతో నితి అయోగ్ సంపూర్ణ అభియాన్ లో భాగంగా సమావేశం నిర్వహించారు.అమ్మ ఆదర్శ పాఠశాల పనులు,గ్రామాల్లో నెలకొన్న పనులపై ఆరా తీశారు.వర్షాకాలం సమీపిస్తున తరుణంలో గ్రామాల్లో,కార్యదర్శులు అందరి భాగస్వామ్యంతో క్లోరినేషన్ చేయాలని సూచించారు.వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించకుండ గర్భిణీ వివరాలు ఆన్లైన్ లో రికార్డులో నమోదు చేయాలన్నారు.ప్రణాళిక ప్రకారం గ్రామాల్లో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలన్నారు.గర్భిణీలు వంద శాతం ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.ప్రభుత్వ పాఠశాలలో ఆగష్టు 31 వరకు విద్యార్థులకు ప్రవేశం కల్పించి సంఖ్యను పెంచాలని ప్రధానోపాధ్యాయుల ఆదేశించారు.సమైఖ్య సంఘాల ద్వారా కుట్టే విద్యార్థుల యునిఫాం ను గడువులోగా పాఠశాలకు అందజేయాలని సిసిలీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. రైతులు వేస్తున పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు పత్తి వేశారని పర్టిలైజర్ దుకాణంలో మొత్తం 30 వేల పత్తి విత్తనాల ప్యాకెట్ దిఏపీ అందుబాటులో ఉందని అన్నారు.అంగన్వాడి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని అలాగే జిల్లా పరిషత్,మండల పరిషత్,ఐటిడిఎ పాఠశాలలో విద్యార్థుల సకల సౌకర్యాలను కల్పించడానికి తీసుకొచ్చిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను గడువులోగా పూర్తి చేయాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఏఓ ఐటిడిఎ అధికారులను సూచించారు.వర్షకాలం నేపథ్యంలో రోడ్డు సమస్య ఉన్న లోతట్టు గ్రామాలకు ముందస్తుగా రేషన్ బియ్యం, అంగన్వాడీ సరుకులను అందుబాటులో ఉంచాలని ఆశాఖ అధికారులను ఆదేశించారు.సమావేశంలో ఐటిడిఎ పిఓ ఖుష్బు

గుప్త, డిఏంహెచ్ఓ నరేందర్ రాథోడ్, డిఆర్డిఓ సాయన్న, ఐసిడీఏస్ పిడి మిల్కా,ఐటిడిఎ ఈ ఈ రాథోడ్ భీంరావ్, డిఎల్పిఓ గంగాధర్,ఎంపీడీఓ జవహర్ లాల్, తహసిల్దార్ రాజలింగం, డిఈ శ్రీనివాస్, ఏఈలు సునీల్,శుభాని,లింగన్న సిడిపిఓ శారద, ఏఓ రమేష్, ఏపిఎం రమేష్, ఏపిఓ సురేష్ జాదవ్,డాక్టర్ రాంబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రాణాలు అడ్డం పెట్టి అయిన ఓపెన్ కాస్ట్ బొగ్గుగని అడ్డుకుంటాం

– నేతకని సంగం రాష్ట్ర కార్యదర్శి సోదారి తిరుపతి

బెల్లంపల్లి,జూన్ 25 (ప్రజా జ్యోతి)

బెల్లంపల్లి//– నేన్నల్ మండలం లోని శ్రవనపల్లి గ్రామంలో ఓపెన్ కాస్ట్ నీ అడ్డుకొని తీరుతామని నెతకని సంగం రాష్ట్ర కార్యదర్శి సోదరి తిరుపతి ఆరోపించారు.

మంగళవారం ఆయన మాట్లాడుతూ ఒక పేద గ్రామం నిరుపేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన లంబాడి తండ ఇక్కడ కేవలం వరి సాగు చేసుకొని , మామిడి తోటల మీద వారి కుటుంబం పోషణ సాగుతుంది. ఇక్కడ ఓపెన్ కాస్ట్ స్టార్ట్ చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చుట్టూ పక్కల గ్రామాల్లో అన్ని కూడా కేవలం రైతుకు వరి పంట మీద వారి జీవన ఆధారం కొనసాగుతుందని , మా లాంటి చిన్న చిన్న గ్రామాల్లో ఇలా చేయడం సరికాదన్నారు. అన్నం పండించే రైతుల్లో వారి నోట్లో మట్టి కొట్టినట్లు అవుతంది అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ యొక్క బొగ్గు గని నీక్షేపన్ని తక్షణమే ఆపాలని విన్నవించారు. ఎవరు వచ్చినా ఊర్లో అడుగు పెట్టే ప్రసక్తి లేదని, జై జవాన్ జై కిసాన్ అని నినాదంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.ఇక్కడ కేవలం ఎస్సీ ఎస్టీ లు ఎక్కువగా నివసించే గ్రామాలు. చిన్న చిన్న పనులు చేసుకుంటూ బ్రతికే కూలీలు వారి జీవితాల్లో చీకటి కమ్మే విధంగా చేయవద్దని అన్నారు.బొగ్గు లేకున్నా బ్రతుకవచ్చు కానీ అన్నం పండించే రైతులు అన్నం పండిచకపోతే ఎలా బ్రతుకుతారు అని అన్నారు.

నేడు ఏబీవీపీ బంద్

నస్పూర్ జూన్ 25 (ప్రజా జ్యోతి)

పాఠశాలల్లో పెంచుతున్న అధిక ఫీజులు తగ్గించాలని, అదేవిధంగా అనుమతి లేని పాఠశాలలను మూసివేయాలని, విద్యార్థుల జీవితాలతో దోపిడి చేస్తున్న పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని బుధవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అఖిల

భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) బందును ప్రకటించింది. ప్రభుత్వ పాఠశాలు మొదలై 15 రోజులు గడుస్తున్న ఇంత వరకు పుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేయలేదని ఏబీవీపీ నాయకులు మండిపడ్డారు. ఈ సందర్భంగ (ఏబీవీపీ) నాయకురాలు మామిడి అక్షిత మాట్లాడుతూ, మన తెలంగాణలో మెగా డీఎస్సీ నిర్వహించి 24 వేల ఖాళీ ఉపాధ్యాయుల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని , మధ్యాహ్న భోజన పథకంలో జరుగుతున్న అవకతవకలపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు .ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఏం ఈ ఓ , డి ఈ ఓ,లు చూసుకోవాలని , అదేవిధంగా విద్యారంగ అభివృద్ధి కోసం "ఫీజు నియంత్రణ చట్టం"అమలు చేసి విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యం సహకరించాలి కోరారు. ఈ బందుకు అందరూ సహకరించి విజయవంతంగా మా నిరసనకు మద్దతు ఇయాలని కోరారు.

గోర్ బంజారా జాతీయ సమ్మేలనాన్ని జయప్రదం చేయాలి

ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద నాయక్.

నిర్మల్ జూన్ 25 (ప్రజా జ్యోతి):

లంబాడా హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 1న హైదరాబాదులో నిర్వహించే గోర్ బంజారా జాతీయ సమ్మేలానాన్ని విజయవంతం చేయాలని లంబడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాణావత్ గోవింద్ నాయక్ పిలుపునిచ్చారు మంగళవారం ఆయన మాట్లాడుతూ లంబాడా హక్కుల సాధన కోసం ఎల్ హెచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తేజవత్ బేల్లయ్య నాయక్ నేతృత్వంలో గోరు బంజారా జాతీయ సమ్మేళనం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు వివరించారు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి ఉ పముఖ్యమంత్రి బట్టి విక్రమార్కులతో జూపల్లి కృష్ణారావు హాజరు అవుతారని తెలిపారు లంబాడీలు ఆదిత్య సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాలల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

-మౌళిక వసతులు కల్పించేందుకుకృషి
-అధికారుల సమీక్షలోఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి) 25 జూన్:
పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,పాఠశాలలలో సమస్యలు ఉంటే తనకు తెలిపాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ

కూచుకుళ్ల దామోదర్ రెడ్డి తో కలిసి పాఠశాలలలో నెలకొన్న సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థలు,మరియు గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల భవనాల స్థితిగతులు,మూత్రశాలలు మరుగుదొడ్లు,తాగునీటి సౌకర్యం,పారిశుద్ధ్యం,మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.గ్రామీణ ప్రాంతాలలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ముందుగానే పాఠశాలలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో జిల్లా విద్యాధికారి గోవిందరాజులు నియోజకవర్గంలోని వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని అప్పగించే ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రజా జ్యోతి):
రైస్ మిల్లర్లు ఎఫ్.సీ.ఐ కి ఇవ్వాల్సిన సీ.ఎం.ఆర్ ధాన్యాన్ని అప్పగించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.మంగళవారం వనపర్తి శివారులోని రాఘవేంద్ర ఇండస్ట్రీస్, చిట్యాల గోడౌన్, పెద్దమందడి మండలం వీరాయ పల్లిలో ఉన్న మల్లిఖార్జున ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను

ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. మిల్లులలో రికార్డులను తనిఖీ చేశారు. రోజుకు మిల్లింగ్ సామర్థ్యం ఎంత? ఎంతమేర ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు.అనంతరం చిట్యాల గోడౌన్ లో ఎస్.పీ.ఆర్ స్టాక్స్ తనిఖీ చేశారు. ధాన్యం నిల్వలను పరిశీలించారు.రాఘవేంద్ర ఇండస్ట్రీస్ రైస్ మిల్ ఖరీఫ్ 2023-24 సీజన్ కి గాను గత మార్చి నుంచి నేటికి 12 ఏసీకేలు మాత్రమే డెలివరీ చేసిందని, మిగతా 43 ఏసీకేల ధాన్యాన్ని త్వరగా అప్పగించాలని ఆదేశించారు. అదేవిధంగా మిల్లింగ్ విషయంలో మిల్లర్లకు ఉన్న ఇబ్బందులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మల్లిఖార్జున ఇండస్ట్రీస్ 2022-23 ఖరీఫ్ సీజన్ లో కేవలం 11ఏసీకే ల ధాన్యం మాత్రమే అప్పగించారని,మిగతా ధాన్యం త్వరగా అప్పగించాలని అన్నారు. లేని పక్షంలో రెవెన్యూ రికవరి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పౌర సరఫరాల కార్పొరేషన్ మేనేజర్ షేక్ ఇర్ఫాన్, డిటీ నంద కిషోర్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

గత ఐదు నెలలుగా అందని 1962 సిబ్బంది వేతనాలు

కల్వకుర్తిజూన్25(ప్రజాజ్యోతి)
మూగజీవాలు కొరకు ప్రవేశపెట్టిన అత్యవసర పశువు వైద్య సేవల కొరకు 1962 అంబులెన్స్ ని ప్రవేశపెట్టారు మూగజీవాలకు సేవ చేస్తున్న సిబ్బందికి మాత్రం గత 5 నెలలుగా జీతాలు రావట్లేదని మరియు పెండింగ్ బిల్లులు రావట్లేదని సిబ్బందిలబోదిబోమంటున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సకాలంలో మా జీతాలు అందించి జీవితాలను ఆదుకోవాలని సిబ్బంది కోరుతున్నారు.

వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 25(ప్రజా జ్యోతి):
గ్రామీణ ప్రజలకు వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఏ.ఎన్.ఎంలు, ఆశాలతో తరచూ సమావేశాలు నిర్వహించి గ్రామాల్లో నెలకొన్న ఆరోగ్య సమస్యలు తెలుసుకొవాలని సూచించారు.మంగళవారం పెద్ద మందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారు. ఇన్ పేషంట్స్ ఎంతమంది అన్నారు అనే వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఫార్మసీ స్టోర్ ను పరిశీలించారు. అత్యవసర మందుల నిల్వలు సరిగ్గా నిర్వహించాలని సూచించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు ల్యాబ్ లో చేస్తున్న పరీక్షలపై ఆరా తీశారు. వైద్య పరీక్షల రిపోర్టులు సకాలంలో అందజేయాలని సూచించారు.ల్యాబ్ లో పరీక్షలు చేయు విధానాన్ని స్వయంగా పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించాలని సూచించారు.

ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

ధరణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. మంగళవారం కలెక్టర్ పెద్దమందడి తహసీల్దార్ కార్యాలయానికి సందర్శించారు. ధరణి రిజిస్ట్రేషన్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు.అనంతరం అధికారులతో సమావేశమై ధరణిలో వచ్చే

దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.డిప్యూటీ తహసీల్దార్ చక్రపాణి, ఎంపీడిఓ, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

ప్రతి చిన్నదానికి నారాయణపేట జిల్లా ఆసుపత్రికి రెఫర్
కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు
ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తానని కలెక్టర్ హామీ

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్25:
నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలోని పీహెచ్ సి,సి.హెచ్.సి ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.సిహెచ్ సి లో ఔట్ పేషెంట్

ఇన్ పేషెంట్ ఎంతమంది ఉంటారని,? డ్యూటీ డాక్టర్ ఎవరున్నారని అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో నెలకు ఎన్ని సాధారణ కాన్పులు జరుగుతాయని అక్కడ నర్సును అడిగి తెలుసుకున్నారు.అలాగే కేంద్రం లోని రక్తపరీక్ష గదిని,ల్యాబ్ ను, ఆరోగ్య మిత్ర వార్డును,క్యాజువాలిటీ గదితో పాటు డ్రగ్ స్టోర్ గదిని పరిశీలించారు.కాల పరిమితి ముగిసిన మందులను రోగులకు ఇవ్వరాదని అక్కడ సిబ్బందికి ఆదేశించారు.ఇప్పటిదాకా రోగులకు డ్రగ్ స్టోర్ నుంచి ఇచ్చిన మందుల రిజిస్టర్ ను కూడా కలెక్టర్ పరిశీలించారు. తర్వాత ఆమె ఆస్పత్రిలోని బర్త్ యూనిట్ గదిని పరిశీలించారు.అయితే జిల్లా కలెక్టర్ ఆస్పత్రికి వచ్చిందని తెలుసుకున్న అక్కడి రోగులు, రోగుల బంధువులు కలెక్టర్ ను కలిసి ఆస్పత్రి నిర్వహణ అధ్వానంగా ఉందని,అసలు ఆస్పత్రిలో వైద్యులు లేనే లేరని,వైద్యులు లేని కారణంగా గతంలో ఒకరిద్దరు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని,ప్రతి చిన్నదానికి నారాయణపేట ఆసుపత్రికి

రెఫర్ చేస్తారని, ఇక్కడున్న స్కానింగ్ యంత్రాన్ని(సెంటర్ ను) మక్తల్ ఆస్పత్రికి తరలించారని అక్కడున్న రోగుల బంధువులు,కొంతమంది గ్రామస్తులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.దీనిపై స్పందించిన కలెక్టర్ త్వరలోనే మద్దూరు పీహెచ్సీ,సిహెచ్ సి పనితీరును మెరుగుపరిచి ఈ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేస్తానని ఆమె భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మద్దూరు,కొత్తపల్లి తహసిల్దారులు మహేష్ గౌడ్,అనిల్ కుమార్, మద్దూరు ఎంపీడీవో జయ రాములు,ఏఈ విలోక్,నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఎస్ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపూర్ గ్రామాన్ని పరిశీలించిన:జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్

ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల,అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
అంగన్వాడి కేంద్ర%శీ% స్థితిని చూసి కలెక్టర్ అసహనం
గ్రామంలో పారిశుధ్య పనులు సరిగాలేవని ఎంపీఓ పై అగ్రహారం

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్25:
నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కోడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాల పాఠశాలలకు

ఆదర్శ%శీ%గా ఉండాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.కొడంగల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను చూసి మిగతా జిల్లాలోని పాఠశాలల రూపు రేఖలు మారాలన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లాలోని మద్దూరు మండలం ఖాజీపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించి ఆ పాఠశాలలో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన మౌలిక వసతి కల్పన పనులను పర్యవేక్షించారు.నిర్మాణ పనులు పూర్తి అయిన వెంటనే పాఠశాలకు రంగులు వేయాలని,ప్లే గ్రౌండ్ సామాగ్రిని ఏర్పాటు చేయాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూనిఫామ్ లను పంపిణీ చేశారా లేదా అని తెలుసుకున్నారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో ఇవ్వాలన్నారు.అనంతరం కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలన్ని తిరిగారు.ఆ పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయుల కొరత ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత ఉపాధ్యాయ బదిలీలతో సమస్య పరిష్కారం అవుతుందని కలెక్టర్ చెప్పారు. అలాగే పంచాయతీ కార్యదర్శితో గ్రామ ప్రొఫైల్ ను అడిగి తెలుసుకున్నారు.మిషన్ భగీరథ మొబైల్ యాప్ సర్వేను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు.ప్లాని టేషన్ వివరాలపై ఆరా తీశారు.గ్రామంలో ఉపాధి హామీ జాబ్ కార్డ్స్ ఎన్ని ఉన్నాయని ప్రశ్నించారు.తర్వాత కలెక్టర్ పక్కనే ఉన్న అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించి కేంద్రంలో ఉన్న చిన్నారులతో ముచ్చటించారు.కేంద్రంలో

శ్వాస అనే చిన్నారి ఆంగ్ల పద్యాన్ని చెప్పడంతో కలెక్టర్ ఆ చిన్నారిని అభినందించారు.అంగన్వాడి కేంద్రం శిథిలావస్థలో ఉందని, కేంద్రాన్ని మార్చాలని అంగన్వాడి కార్యకర్తతో పాటు గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు.అంగన్వాడి కేంద్ర%శీ% స్థితిని చూసి కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.వెంటనే ఐసిడిఎస్ సిడిపిఓ,సూపర్ వైజర్ ను పిలిపించాలని ఎంపీడీవోను ఆదేశించారు.

గ్రామంలో పారిశుద్ధం సరిగా లేదని,కలెక్టర్ వస్తున్నారని తెలిసి కూడా పారిశుద్ధ సేవలు మెరుగుపరచకపోవడంపై ఎంపీ ఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామస్తుల కోరిక మేరకు కలెక్టర్ గ్రామ శివారులోని క్రీడా ప్రాంగణ స్థలాన్ని పరిశీలించారు.క్రీడా ప్రాంగణంలో నే అంగన్వాడి కొత్త భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు కలెక్టర్ ను కోరారు.దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మద్దూరు ఎంపీడీవో జయ రాములు,ఏఈ విలోక్, ఎంఈఓ గోపాల్ నాయక్,నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఎస్ఓ శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ వీరారెడ్డి,మహిపాల్,సి.చంద్రప్ప,శ్రీనివాస్ రెడ్డి, సాయప్ప,లాలప్ప,గ్రామ ప్రజలు బుకీపర్లు. సిసిలు,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సెలక్షన్ కర దీపికలను విడుదల చేసిన కలెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి)జూన్ 25
తెలంగాణ రాష్ట్రంలో గల వివిధ క్రీడా పాఠశాలలో 4వ తరగతి ఎంపికల కోసం కరదీపికల (పోస్టర్ ను) జిల్లా కలెక్టర్ బడావాత్ సంతోష్ మంగళవారం విడుదల చేశారు.రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఎస్ ఏ టి జి ఆధ్వర్యంలో హకీంపేట్ లో నిర్వహిస్తున్న క్రీడా పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాల కోసం 8 నుండి 9 సంవత్సరములు గల బాల, బాలికలు కొరకై రాష్ట్ర స్థాయి

సెలెక్షన్స్ 2024 జూలై నెలలో నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారము, నాగర్ కర్నూల్ జిల్లాలో బాల, బాలికలకు జిల్లా స్థాయి ఎంపికలు తేది. 28-06-2024 నాడు జిల్లా పరిషత్ హైస్కూల్ (బాలుర) క్రీడా మైదానం (గ్రౌండ్), మెయిన్ రోడు, నాగర్ కర్నూల్ నందు నిర్వహించబడును.ఇట్టి కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ సి.హెచ్. శ్రీనివాస్ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పి. చిన్న ఓబులేష్ మరియు జిల్లా యువజన క్రీడల అధికారి వి. సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా బలపడాలి

ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ (ప్రజాజ్యోతి)25 జూన్:
ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంగా బలపడాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా.కూచుకుళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం తాడూర్ మండల

పరిధిలోని పొల్ముూర్ గ్రామంలోని శ్రీ సద్గురు పరిపూర్ణానంద మీ రెడ్డి సుదర్శన్ రెడ్డి రెండవ ఆరాధన ఉత్సవ సుదర్శన హెూమ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ మానవ జీవితంలో ఆధ్యాత్మికత ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ ఆత్యాత్మీకంగా బలపడాలన్నారు.ఈ కార్యక్రమంలో తాడూరు మండల జడ్పిటిసి రోహిణి గోవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు వల్లభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలి

-ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ (ప్రజా జ్యోతి)25 జూన్:-
-రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేశ్వర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో %ఎశ్రీఎ% కూచకుళ్ళ దామోదర్

రెడ్డి తో కలిసి వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఖరీఫ్ పంటలపై విత్తనాలు మరియు ఎరువులు,ప్రభుత్వ పథకాలపై సమీక్ష చేస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని,నకిలీ విత్తనాలపై దృష్టి సారించారని,ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లాలని,నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని,జిల్లా వ్యాప్తంగా అధికారులు అప్రమత్తంగా ఉండి సమాచారం సేకరించాలని, ఇతర ప్రాంతాల నుంచి విత్తనాల సరఫరా కాకుండా సరిహద్దు ప్రాంతాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని,కస్మిక తనిఖీలు చేపట్టి నకిలీ విత్తనాలు తరలించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ లోని పాఠశాలలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

మద్దూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్25:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కోడంగల్

నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాల పాఠశాలలకు ఆదర్శ%శీ%గా ఉండాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు.పాఠశాలలో దాదాపు 800 కు పైగా విద్యార్థులు ఉన్నారని తెలుసుకున్న కలెక్టర్ ఒకింత ఆశ్చర్యం వ్యక్తం చేశారు.800 మంది ఉన్న పాఠశాలలో ఏమేమి మౌలిక వసతులు కల్పించార ని హెచ్ఎం ను అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా మరుగుదొడ్లు లేవని హెచ్ఎం కలెక్టర్ కు తెలిపారు.ఒక ఉన్నత పాఠశాలలో ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉండడం గొప్ప

విషయమని,పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలన్ని కల్పించాలని ఎంపీడీవో, ఏఈ ని కలెక్టర్ ఆదేశించారు.పాఠశాలలోని మరుగుదొడ్లను కలెక్టర్ పరిశీలించారు.విద్యార్థుల సంఖ్యను బట్టి తాగునీటి వసతి, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.పాఠశాలలో కొనసాగుతున్న డిజిటల్ క్లాసును కలెక్టర్ పర్యవేక్షించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి తరగతుల నిర్వహణ ఎలా సాగుతుందని, రోజు వారీ షెడ్యూలు ఏమిటి అని విద్యార్థులను అడిగారు.ఈ జిల్లా నుంచి ఇద్దరు ఐఏఎస్ లు గా ఉన్నారని,మీరు కూడా ఐఏఎస్ లుగా ఎంపిక కావాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.పాఠశాలకు కావలసిన అన్ని రకాల వసతులు,ప్రత్యేక తరగతులు నిర్వహించి పదో తరగతి ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని ఆమె చెప్పారు.కానీ ఎంత చేసిన, ఏం చేసినా, కష్టపడి చదవాల్సింది మీరేనని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.ఇంతమంది విద్యార్థుల సంఖ్య ఉన్న ఈ పాఠశాల అభివృద్ధికి, ఉత్తీర్ణత శాతం పెంచడానికి తన వంతు కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇంతమంది విద్యార్థులలో 10 జీపీఏ, 9 ప్లస్ జిపిఏ సాధిస్తామనే పట్టుదలతో ఎంతమంది ఉన్నారో చేతులు లేపాలని కలెక్టర్ కోరగా,తరగతి గదిలోని సగానికి పైగా విద్యార్థులు చేతులు లేపడంతో ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ.. ఇదే పట్టుదలను పదో తరగతి పరీక్షల వరకు చూపి విద్యాపరంగా జిల్లా ర్యాంకును మరింత మెరుగుపరిచేందుకు ప్రయత్నించాలని విద్యార్థులకు ఆమె సూచించారు.తాను మళ్లీ ఈ పాఠశాలకు వస్తానని, పాఠశాల పరీక్షా ఫలితాలు మెరుగుపరిచేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు.చివరగా కలెక్టర్ పాఠశాల హెచ్ఎంతో మాట్లాడుతూ ఇంతమంది విద్యార్థులు ఉన్న ప్రభుత్వ పాఠశాల సీఎం జిల్లాలో ఉండడం గర్వకారణమని,దానికి తగినట్టు పరీక్ష ఫలితాలు కూడా ఉండేలా చూడాలని హెచ్ఎం కు సూచించారు.సాయంత్రంలోగా సబ్జెక్టుల వారిగా ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి తనకు నివేదిక ఇస్తే, పదో తరగతి పరీక్ష ఫలితాల మెరుగుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని తాను సూచనలు, సలహాలు చేస్తానని కలెక్టర్ హెచ్ఎం కు తెలిపారు. విద్యార్థులకు విషయ పరిజ్ఞానంతో పాటు జిల్లా, రాష్ట్ర చరిత్ర కూడా తెలపాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.అన్ని అంశాలపై ప్రణాళికతో కూడిన నివేదికను తనకు ఇవ్వాలని కలెక్టర్ హెచ్ఎం ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మద్దూరు, కొత్తపల్లి తహసిల్దారులు మహేష్ గౌడ్, అనిల్ కుమార్, మద్దూరు ఎంపీడీవో జయ రాములు,ఏఈ విలోక్, నారాయణపేట జిల్లా విద్యాశాఖ ఎస్ఓ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేసిన వీఆర్వోల సంక్షేమ సంఘం నాయకులు

భూపాలపల్లి టౌన్ ప్రజా జ్యోతి జూన్ 25 . భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం లో విధులు నిర్వహిస్తూ ఇటీవల కాలంలో మృతి చెందిన జూనియర్ అసిస్టెంట్ పంగ రమేష్ కుటుంబాన్ని మంగళవారం రోజున జిల్లా గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం నాయకులు కలిసి పరామర్శించి ,వారి యొక్క కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు .ఈ కార్యక్రమంలో భూపాలపల్లి రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ మూర్తి, ఉపాధ్యక్షుడు బండి శ్రీనివాస్ మరియు మాజీ విఆర్వోలు పాల్గొన్నారు.

కాళేశ్వర ముక్తీశ్వర స్వామినీ దర్శించుకున్న జిల్లా కలెక్టర్

కాళేశ్వరం జూన్25(ప్రజాజ్యోతి) కాళేశ్వరం ఆలయాన్ని మంగళ వారం రోజున జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆలయాన్ని సందర్శించారు ముందుగా వారికి అర్చకులు రాజగోపురం నుండి పూర్ణకుంభ వరకు స్వాగతం పలికి స్వామి వారి ఆలయంలో అభిషేకం,అమ్మవారి ఆలయంలో దర్శనం అనంతరం అర్చక స్వాములు స్వామివారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు మరియు ఆలయ కార్యనిర్వాహణ అధికారి మారుతీ కాళేశ్వరం ఎంపీటీసీ మమత-నాగరాజు మరియు వివిధ శాఖల అధికారులు,అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

గ్లోబల్ పీస్ ఫౌండేషన్ బాలు నాయక్ చారిటబుల్ ట్రస్ట్

*** ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లోని స్థానిక రైల్వే స్టేషన్ కురవి గే టు బ్రిడ్జి కింద అన్నదానం**

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ (ప్రజాజ్యోతి): మహబూబాబాద్ పట్టణంలోని రైల్వే బ్రిడ్జి క్రింద ఉంటూ జీవనం గడుపుతున్న వారికి బాలునాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం పండ్ల పంపిణీ కార్యక్రమం జరపడం జరిగింది ట్రష్టు అధ్యక్షులు భూక్యా బాలు నాయక్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో మహబూబాబాద్ లోని స్థానిక రైల్వే స్టేషన్ మరియు కురవి గేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద నిరుపేదలకు అనాధలకు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు ఆహారం పంపిణీ చేశారు ఇలాంటి కార్యక్రమాలు చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను ఆదుకోవాలని అన్నారు, వీరి కొరకు ప్రభుత్వం నివాస గృహాలు కట్టించి వీరి పిల్లలకు ఉచిత విద్యను అందించాలన్నారు.ఈ యొక్క కార్యక్రమంలోగుగులోత్ వేణు గోపాల్ నాయక్, భూక్యా సురేందర్ నాయక్ భూక్య సురేష్ , ఎస్కే . భాషీరుద్దీన్, భుక్య స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు

ఎస్. ఐ. సందీప్ కుమార్.

రాయపర్తి మండలం జూన్ 25 ప్రజా జ్యోతి. రాయపర్తి మండలం లోని కొత్తూరు గ్రామంలో మంగళ వారం ఏకశిలా హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న రాయపర్తి మండల ఎస్సై వడ్డే సందీప్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ పేషెంట్లకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అతివలకు అండగా ఆరోగ్య మహిళ

వెంకటాపురం జూన్ 25 (ప్రజాజ్యోతి) ములుగు జిల్లా వెంకటాపురం మండలం గ్రామీణ ప్రాంతానికి చెందిన అతివల అనారోగ్య సమస్యలకు ఆరోగ్య మహిళా క్లినిక్ అండగా నిలుస్తోందని వైద్యాధికారి భవ్య శ్రీ అన్నారు.మంగళవారం ఆలుబాక గ్రామంలో ఆరోగ్య మహిళ క్లినిక్ నిర్వహించారు.వివిధ గ్రామాలకు చెందిన 65 మంది రోగులను పరిశీలించి అవసరమైన మందులను అందజేశారు.మూడు కేసులను డిహెచ్ ములుగుకు సిఫార్సు చేశారు.పదిమంది మహిళల రక్తం నమూనాలను సేకరించి మెరుగైన పరీక్షల కోసం జిల్లా కేంద్రంలోని టిడి హబ్ కి పంపించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి మండలం జూన్ 25 ప్రజా జ్యోతి. రాయపర్తి మండలంలోని కొత్తూరు, బంధనపల్లి ,ఏకే తండా ,సూర్య తండా, గ్రామ పంచాయతీల పరిధిలో కొత్తూరు గ్రామంలోని జడ్పీ.హెచ్.ఎస్ పాఠశాలలో ఏకశిలా హాస్పిటల్స్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించినారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా స్థానిక పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి పాల్గొన్ని, రిబ్బ న్ కట్ చేసిప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న ఏకశిల హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత, గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, మండల ముఖ్య నాయకులు:-మాచర్ల ప్రభాకర్ , కృష్ణారెడ్డి, గబ్బెట బాబు, గోవర్ధన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, నాగేశ్వరరావు రావు,ఈ రెడ్డి నరసింహారెడ్డి, ఊల్లంగుల నరసయ్య, చిర్ర మల్లయ్య,మైముద్, అప్రోజ్, మచ్చ రమేష్, గార బిక్షపతి, నరహింహుల రాంమూర్తి, గిరాగని వేణు, రాజేందర్, ప్రవీణ్, నవీన్ మరియు హాస్పిటల్ యాజమాన్యం & సిబ్బంది, వైద్య అధికారులు, స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

వర్ధన్నపేట, జూన్ 25 (ప్రజా జ్యోతి): వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, ఖిలా వరంగల్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది అర్హులైన లబ్ధిదారులకు 63 లక్షల 7 వేల 308 రూపాయల కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను మంగళవారం వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ... పేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణ లక్ష్మి పథకం నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు, ఖిలా వరంగల్ మండలాల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు ఎమ్మార్వో విజయ సాగర్ , అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలి

ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక.సతీష్.

వెంకటాపురం జూన్25(ప్రజాజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామపంచాయతీలో ఆదివాసి భూ సమస్యలపై ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక.సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..5వ షెడ్యూల్ ప్రాంతంలో వెంకటాపురం మండలం ఆలుబాక(జడ్) సర్వేనెంబర్ 14 ప్రభుత్వ భూమిని ఏజెన్సీ ప్రాంత 1/70 చట్టానికి విరుద్ధంగా 1972 సంవత్సరంలో ఆలుబాక గ్రామానికి మైదాన ప్రాంతం నుంచి ఏజెన్సీ ప్రాంతానికి వచ్చిన వలస గిరిజనేతరులకు భూమి పట్టాలు ఎలా చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసి రెవెన్యూ ఉద్యోగి సహాయంతో రికార్డులను తారుమారు చేస్తూ ప్రభుత్వ భూములను గిరిజనే తరులకు అక్రమ పట్టాలు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల ఆధీనంలో ఉన్న ఆలుబాక(జెడ్)సర్వేనెంబర్ 14/2 భూములను సైతం అక్రమంగా పట్టాలు చేసు కున్నారని మండిపడ్డారు. రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకుల అండదండలతో, పలుకుబడితో ఏజెన్సీ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా పట్టాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం కల్పించిన 1/70 ,పేసా చట్టానికి, ఆదివాసుల హక్కులకు భంగం కలిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటాపురం మండలం ప్రభుత్వ భూములలో చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులు క్రయా విక్రయాలు చేస్తూ ఏజెన్సీ ప్రాంత 1/70 చట్టాన్ని అమలు కాకుండా రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. ఏజెన్సీ ప్రాంత ప్రభుత్వ భూములన్నీ గిరిజనేతరుల అక్రమ పట్టా పాస్ పుస్తకాలు పొందారని వాటిపైన సమగ్ర విచారణ జరిపి పట్టాలను రద్దుచేసి గిరిజనేతరులపై(ఎల్ టి ఆర్) కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కంతి.నేత్రానంద్ కుమార్,మండల ఉపాధ్యక్షులు తాటి.రాంబాబు, తుర్స.చంటి,సాంబశివరావు, లక్ష్మణ్,తాటి.రాజు,తాటి. నాగేంద్ర ,కాక గోవింద్, సమ్మయ్య,ఆలుబాక గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దళితుల భూమిపై అక్రమ పట్టాలు

వెంకటాపురం జూన్ 25 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ దళితుల భూమిని అక్రమంగా పట్టాలు చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం తహసిల్దార్ వీరభద్ర ప్రసాద్‌కు లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. పూర్వం జమీందారు హయాంలో మా పెద్దలకు గ్రామానికి ఆనుకొని ఉన్న సుమారు రెండు ఎకరముల భూమిని గ్రామకంఠం కింద జమిందార్ మాకు ఇచ్చారని,ఆ భూమిని గ్రామస్తులం అందరం కలిసి ఇంతకాలం గ్రామం అవసరాల కొరకు బహిర్భూమికి వెళ్ళుటకు ఉపయోగిస్తున్నామని అన్నారు.అట్టి భూమిని వెంకటాపురం గ్రామానికి చెందిన బాహుబలేంద్రుని.రాంమూర్తి వారి కుటుంబ సభ్యులు అక్రమంగా పట్టాలు పొందారని, దళితుల భూమిని స్వాధీనం చేసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని అంబేద్కర్ నగర్ దళితులు డిమాండ్ చేశారు.లేని పక్షంలో మా భూమి మాకు దక్కేంత వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, కోగిల మాణిక్యం, రమేష్, పోశాలు, సమ్మయ్య, కిరణ్, శివ, నర్సింహ రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను అభినందించిన ఎమ్మెల్యే

గ్రీన్ ఛాంపియన్ స్టేట్ ఫస్ట్ అవార్డు అందుకున్నందుకు అభినందనలు.

రాయపర్తి మండలం జూన్ 25 ప్రజా జ్యోతి. జడ్. పి.హెచ్.ఎస్ కొత్తూరు పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్ సందర్భంగా పాలకుర్తి నియోజక వర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాఠశాలకు రావడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ కొత్తూరు పాఠశాలకు జూన్ 5వ తారీఖున పొల్యూషన్ బోర్డ్ వారు గ్రీన్ ఛాంపియన్ స్టేట్ ఫస్ట్ అవార్డును అందుకున్నందుకు అభినందనలు తెలియజేస్తూ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు మెమెంటో సన్మాన పత్రంను అందజేస్తూ అభినందనలు తెలియజేశారు పాఠశాల ఆవరణ అంతా వీక్షించి మొక్కలను బాగా నాటినందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎం. ఈ .ఓ.రంగయ్య పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం

- ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర

ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి): రైతుల అభ్యున్నతి కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర అన్నారు.మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా విత్తనాల ఎంపికపై రైతులకు అవగాహన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, వ్యవసాయ శాఖ ఛైర్మెన్ డైరెక్టర్ హైదరాబాద్ జి.చెన్నారెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా కేంద్రంలోని రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ దివాకర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ్ చంద్రతో కలిసి పాల్గొన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. వానాకాలం సీజన్ ప్రారంభంలో రైతుకు విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలని స్థానిక వ్యవసాయ అధికారులు రైతు వేదికలలో విత్తనాల ఎంపిక పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన రైతుల నుండి రైతు భరోసా,రుణమాఫీపై అవగాహన కల్పించాలని రైతుల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతుల నుండి రైతు భరోసా, రుణమాఫీపై వారి సలహాలను,సూచనలు రాతపూర్వకంగా స్వీకరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏడిఏ శ్రీపాల్ , వ్యవసాయ అధికారి సంతోష్,వెంకటాపూర్ వ్యవసాయ అధికారి కల్యాణి,గోవిందరావుపేట వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి,ములుగు, వెంకటాపూర్,గోవిందరావు పేట మండల ఏఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

గార్ల రైల్వే స్టేషన్ డిఆర్ఎంకి వినతి

గార్ల,జూన్ 25(ప్రజా జ్యోతి) గార్ల రైల్వే స్టేషన్ ఆదాయం గణనీయంగా ఉన్నందున నిజాం నవాబు కాలం నుండి గార్ల రైల్వే స్టేషన్ కు పేరు ప్రఖ్యాతలు కలవు. గార్ల స్టేషన్ లో శాతవాహన లేదా ఇంటర్ సిటీ నిలుపుదల చేయాలని, మరియు పూర్వపు ప్యాసింజర్లు రైళ్లు మణుగూరు ప్యాసింజర్,నాగపూర్ ప్యాసింజర్,పెద్దపల్లి ప్యాసింజర్ గతంలో మాదిరిగానే పునరుద్ధరణ చేయాలని, గార్ల రైల్వే స్టేషన్ లో ఎలక్ట్రికల్, టాయిలెట్స్, నీటి సౌకర్యం డిస్ ప్లే సౌకర్యాలు కల్పించాలని పలు రైల్వే ప్రధాన సమస్యలపై డోర్నకల్ రైల్వే డివిజన్ అధికారి భరతేష్ కుమార్ జైన్, విచ్చేసిన సందర్భంగా మెమోరాండం సమర్పించారు.గార్ల రైల్వే స్టేషన్ సమీపంలోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జి రైల్వే గేట్లు మూసి నిర్మించిన అండర్ బ్రిడ్జిల వద్ద నడులోతు నీళ్లు చేరి రాకపోకలు ఇబ్బందిగా మారిందన్నారు. అంబులెన్స్ కూడా దాట లేని పరిస్థితి ఉందని తెలిపారు.సంపూర్ణంగా మరమ్మతులు చేయనందుకు వెంటనే అట్టి అండర్ గ్రౌండ్ బ్రిడ్జి శాశ్వత మరమ్మత్తులు చేయాలని గార్ల జీవంజిపల్లి గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో గార్ల రైల్వే ప్రయాణికుల కమిటీ తరపున కందునూరి ఈశ్వర్ లింగం, పానుగంటి రాధాకృష్ణ,కందునూరి శ్రీనివాస్, ఏసుమల్ల రాజశేఖర్, బాదం రాజేష్,మహమ్మద్ అబ్దుల్,బబ్లు,బన్నీ తదితరులు పాల్గొన్నారు.

అశ్రమ పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలి

మరిపెడ,జూన్25 (ప్రజా జ్యోతి)

మరిపెడ ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రములోని బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలు తెరిచి ఇన్ని రోజులు అవుతున్న ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి అని అన్నారు. సరిపడ టీచర్లు లేక విద్యార్థులకు ఇబ్బందిగా మారింది అన్నారు. నీటి సమస్య ఉండడం వలన విద్యార్థులకు స్నానం చేయడానికి ఇబ్బంది పడుతున్నరాని అన్నారు.విద్యార్థులకు స్కూల్ యూని ఫాం కూడా ఇవ్వలేదు అని అన్నారు.బాత్రూం లు కూడా సరిగ్గా లేవు అని అన్నారు..పాఠశాలలు తెరిచి ఇన్ని రోజులు అవుతున్న సమస్యలతో సతమతావుతున్నారని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గందసిరి జ్యోతి,బసు,మహేష్,నవీన్ పాల్గొన్నారు.

సేవాలాల్ సేన మానుకోట జిల్లా కన్వీనర్‌గా గుగులోతు నందులాల్ నాయక్ నియామకం

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ పట్టణం లోని శనిగాపురం లోని సేవాలాల్ గుడి ప్రాంగణంలో జరిగిన సేవాలాల్ సేన సమావేశంలో సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటీని రద్దు చేస్తూ నూతన నియామకం చేపట్టడం కోసం జిల్లా కన్వీనర్ గా గుగు లోత నందులాల్ నాయక్ ను సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ నాయక్ చేతులమీదుగా హైదరాబాద్ సుందర య్య విజ్ఞాన కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు .త మపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర కమిటీకి జాతీయ నాయకులకు ,సంజీవ నాయక్ కు కృతజ్ఞతలు తెలి యజేశారు .త్వరలో మానుకోట జిల్లాలోని 18 మండలాల కమి టీలను నియమించిన తదుపరి మానుకోట జిల్లా కేంద్రంలో జిల్లా సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్,రాష్ట్ర ముఖ్య నాయకులు అందరూ పాల్గొంటారని అన్నారు .ఈ కార్యక్రమం లో సేవాలాల్ సేన జాతీయ కోర్ కమిటీ సభ్యులు ధరావత్ మోతిలాల్ నాయక్ ,జిల్లా కమిటీ నాయకులు బాదావత్ రాం బాబు నాయక్ , మాలోత్ సురేష్ నాయక్, బోడ దిలీప్ నాయక్ ,బోడ సుమన్ నాయక్ ,జరుపుల బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రియంత్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు

*** మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షలు బట్టు దేవుసింగ్**

మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 25(ప్రజాజ్యోతి): మహబూబాబాద్ పట్టణం సిగ్నల్ కాలనీలో చిలక రాము గంగోత్రి కుమారుడి వేడుకలో బట్టు దేవుసింగ్ పాల్గొని నిండు నూరేళ్లు ఆరోగ్యం తో ఉండాలని దీవించి ఆశీస్సులు తెలపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ 26వ వార్డు అధ్యక్షులు బండి వెంకన్న వంగూరి పరశురాములు భూక్యా సురేష్ దండెం వెంకన్న రమణబోయిన వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర యాకుబు పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం

*** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.**

రాయపర్తి మండలం జూన్ 25 ప్రజా జ్యోతి. రాయపర్తి మండల మాజీ మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్, పార్టీ సీనియర్ నాయకులు ఎండీ ఎర్ర యాకుబ్ మరణం పై రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తన సంతాపం తెలిపారు. ఎం డీ ఎర్ర యాకుబ్ బి.ఆర్.ఎస్ పార్టీ లో సీనియర్ నాయకుడు గా పార్టీ కి మంచి సేవలు అందించినందుకు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అనారోగ్యంతో బిఆర్ఎస్ నాయకుడు కోఆప్షన్ నెంబర్ ఎర్ర యాకుబు మృతి

రాయపర్తి మండలం జూన్ 25 ప్రజా జ్యోతి: రాయపర్తి మండల మాజీ కో ఆప్షన్ మెంబర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, కాట్రపల్లి గ్రామస్థుడు ఎండి ఎర్ర యాకూబ్ అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ మంగళ వారం మరణించడం జరిగింది. వారి మరణం పార్టీకి తీరని లోటు. వారి ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు టిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

చదువు కోసం ఆ చిన్నారుల అవస్థలు నిత్యం బురదతో సాహసం

దళిత,గిరిజన, వసతి గృహాలకు వెళ్లే దారికి సీసీ రోడ్డు లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు

సిసి రోడ్డు వేయించాలని ఎమ్మెల్యే కు వేడుకోలు

తుంగతుర్తి జూన్ 25(ప్రజా జ్యోతి)
పేద విద్యార్థులు చదువుకోవడం కోసం అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెబుతున్న ప్రభుత్వాలు, విద్యార్థుల వసతి గృహాలకు రోడ్డు

సౌకర్యాలు కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న, ప్రజా..ప్రతినిధులు వస్తూ వెళ్తున్న వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పేద దళిత,గిరిజన, బిసి విద్యార్థుల తలరాతలు మాత్రం మారడం లేదు. తాజాగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులు చదువుల కోసం నెలకొల్పిన వసతి గృహాలకు వెళ్లేందుకు దారి లేక బురదలోని నడుచుకుంటూ పాఠశాలలకు వెళ్లవలసిన పరిస్థితి.గతంలో తహసిల్దార్ కార్యాలయం పక్క నుండి వసతి గృహాల వరకు గత ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సీసీ రోడ్డుకు ప్రత్యేక నిధులను కేటాయించగా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంతో పూర్తిస్థాయిలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టలేదు.అంతేకాకుండా వసతి గృహాలకు వెళ్లే దారిలో ఎలాంటి విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షం వచ్చిన దారిలో నీరు నిలిచి బురదమయం కావడంతో సాహసాలు చేస్తూ బడికి వెళ్లాల్సిన పరిస్థితి అక్కడి విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది. తమ కష్టాలు పరిష్కరించాలని విద్యార్థులు ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ కు విజ్ఞప్తి చేస్తున్నారు. పిల్లల చదువులకు ఇబ్బంది లేకుండా సీసీ రోడ్డు కోసం తల్లిదండ్రుల విన్నపం మండల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల నుండి వచ్చి ఇక్కడికి వసతి గృహాలలో ఉంటూ వివిధ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. వసతి గృహాలకు వెళ్లడానికి బురదలో నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందని , ఎమ్మెల్యే మందుల సామెల్ వసతి గృహాల్లో ఉండి చదువుకొని నేడు ఈ స్థాయికి వచ్చారని, అక్కడ ఉండే ఇబ్బందులు ఎమ్మెల్యేకు తెలుసునని మా బిడ్డలు పడుతున్న ఇబ్బందులను దృష్ట్యా ఎమ్మెల్యే తక్షణం సిసి రోడ్డు సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

పత్తి పరేషాన్!

- రైతన్నకు కలిసిరాని కాలం
- దేవరకొండ ప్రాంతంలో కరుణించని వరుణుడు
- రైతన్నల కంటి నిండా కన్నీళ్లు.
- ప్రతి ఏటా ఇదే పరిస్థితి
- పెట్టుబడులే తప్ప మిగులు బాటు లేని రైతన్న
- దేవరకొండ ప్రాంతాలలో నమోదు కాని కనీస వర్షపాతం

దేవరకొండ,జూన్ 25 (ప్రజా జ్యోతి)
దేశానికి వెన్నెముక, రైతు లేనిదే రాజ్యం లేదు, రైతే రాజు, అని ఇలా ఎన్నో రకాలుగా రైతన్నలను పిలుచుకుంటున్నప్పటికీ రైతుకు మాత్రం వీటితో ఏరకంగానూ ప్రయోజనం లేదు ప్రతి పంట లోను రైతుకు మిగిలేది నష్టం తప్ప కష్టం కూడా మిగలడం లేదు ఇటీవలే వర్షాలు ముందస్తుగానే మురిపించినప్పటికీ చివరికి రైతన్నలను నట్టేట ముంచేసింది రోహిణి కార్తిలో వర్షాలు ముందస్తుగా మురిపించడంతో రైతన్నల ఆశలు చిగురించాయి ఇదే అదునుగా భావించినా రైతన్నలు పత్తి విత్తనాలకై పరుగులు తీసి విత్తనాలను భూమిలో విత్తుకున్నారు విత్తుకున్న తరువాత వరుణుడు ఒకేసారి మాయమైపోయాడు విత్తిన విత్తనాలు మొలకెత్తక, మొలకెత్తిన విత్తనాలు బ్రతకలేక చతికిలబడి పోయాయి ప్రతి ఏటా ఇదే పరిస్థితి అని, పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి అని రైతన్నలు కంటినిండా కన్నీళ్లు

తీస్తున్నారు.అయినా వరుణుడు కరుణించడం లేదు వేరే ప్రాంతాలలో అడపాదడపా వర్షం పడుతున్నప్పటికీ దేవరకొండ ప్రాంతాలలో మాత్రం కనీస వర్షపాతం నమోదు కావడం లేదు ఇలాగే కొనసాగితే పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని రైతన్నలు వాపోతున్నారు..

బీఎస్ఎన్ఎల్ ట్యాక్సీ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా గరిడేపల్లి రమేష్

కోదాడ టౌన్ జూన్ 25 (ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ టాక్స్ స్టాండ్ యూనియన్ అధ్యక్షుడిగా గరిడేపల్లి రమేష్

గెలుపొందారు.మంగళవారం నిర్వహించిన ఎన్నికలలో మొత్తం పోలింగ్ అయిన ఓట్లు 131 కాగా ప్రత్యర్థి పై 102 ఓట్ల మెజారిటీతో రమేష్ గెలుపొందారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రతి సభ్యుడికి రుణపడి ఉంటానని అన్నారు.యూనియన్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం అధ్యక్షుడిగా గెలుపొందిన గరిడేపల్లి రమేష్ కు యూనియన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపి సంబరాలు జరుపుకున్నారు.

మహాఅన్నదాన కార్యక్రమం

కోదాడ టౌన్ జూన్ 25 (ప్రజా జ్యోతి)
మండల పరిధిలోని నల్లబండగూడెం సాయిబాబా దేవాలయంలో చిమిరియాల గ్రామానికి చెందిన రావూరి రాకేష్ లక్ష్మీ దంపతుల కుమార్తె ఆరాధ్య

అన్నప్రాసన్న కార్యక్రమం సందర్భంగా దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, రావూరి పూర్ణయ్య, నల్లూరి అప్పారావు, అల్సగాని బ్రహ్మయ్య, చిమిరియాల పిఎసిఎస్ చైర్మన్ రఘుపతి, శరభయ్య,మాజీ చైర్మన్ ముత్తవరపు రమేష్, కొత్త బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ ధరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

అక్రమ ఇసుక,నల్లమట్టి రవాణాకు అడ్డుకట్ట

మునుగోడు జూన్25(ప్రజా జ్యోతి): అక్రమ ఇసుక నల్లమట్టి రవాణాకు అడ్డుకట్ట వేయనున్న రెవెన్యూ సిబ్బంది. మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులకు అక్రమ ఇసుక రవాణా ఎవరైనా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచన చేశారు. అదేవిధంగా మునుగోడు మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మునుగోడు మండల తాసిల్దార్ నరేందర్, ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల కేంద్రంలోనున్న ఇసుక బండిఓనర్లను పిలిపించి వారికి ఆన్లైన్ బుకింగ్ లేకుండా అక్రమఇసుక రవాణా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని వారికి హెచ్చరిక జారీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే పూజ,రెవెన్యూఇన్స్పెక్టర్ నాగరాజు,గ్రామపంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోదాడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్

కోదాడ టౌన్ జూన్ 25 (ప్రజా జ్యోతి)
కోదాడ,జూన్ 26:కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్.మంగళవారం

కోదాడ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ ఆకస్మిక సందర్శించారు.జనరల్ వార్డ్,ఎక్స్రే రూమ్,ప్రయోగశాలను పరిశీలించారు.ప్రతిరోజు ఎన్ని నమూనాలను సేకరించి రిజిస్టర్లలో నమోదు చేస్తున్నారో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.అక్కడ నుండి ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించి పేషెంట్లకు ఇస్తున్న మందులను పరిశీలించారు.మందుల స్టాక్ వివరాలను రిజిస్టర్ ని పరిశీలించారు.ఎన్ని రకాల వ్యాక్సిన్స్ అందుబాటులో ఉన్నాయో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.అందుబాటులో ఉన్న వ్యాక్సిన్స్ వివరాలను సేకరించారు.డయాలసిస్ యూనిట్ ను పరిశీలించి రోజుకు ఎంతమంది పేషెంట్లకు డయాలసిస్ చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.ప్రసూతి వార్డును పరిశీలించి తొగర్రాయి గ్రామం నుండి వచ్చిన కొండపల్లి దీపిక ను,గొండ్రియాల గ్రామం నుండి డెలివరీ కి వచ్చిన మాగీ మేరీ ని ప్రసూతి సమయంలో అందించిన వైద్య సేవల గురించి వారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.హాస్పిటల్ సిబ్బంది అందరూ మమ్ములను చాలా మంచిగా చూసుకున్నారని వారు కలెక్టర్ కు తెలిపారు.ఏరియా హాస్పిటల్ నందు నార్మల్ డెలివరీలు ఎక్కువగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూపరింటెండెంట్ కి తెలిపారు.హాస్పిటల్ లోని సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ దశరథ్,మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్,ఆర్డిఓ సూర్యనారాయణ,తాసిల్దార్ సాయి గౌడ్,స్టాఫ్ నర్సులు జ్యోతి,ప్రసన్న, లక్ష్మి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా స్థాయి సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి:

జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు

హుజూర్ నగర్ జూన్ 25 (ప్రజా జ్యోతి)
జూన్ 30, జూలై 1 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రం లో జరుగు కుల విపక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్)జిల్లా స్థాయి సామాజిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.మంగళ వారం పట్టణంలో స్థానిక అమరవీరుల భవనం నందు ఏర్పాటు చేసిన కుల విపక్ష వ్యతిరేక పోరాటం సంఘం ఆధ్వర్యంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి ఎంపిక చేయబడిన 200మంది కెవిపిఎస్ కార్యకర్తలు 2 రోజులపాటు వివిధ సామాజికాంశాలపై తర్ఫీదు పొందుతారాని కులవిపక్ష వ్యతిరేక పోరాట సంఘం 1998 అక్టోబర్ 2న ఆత్మగౌరవం సమానత్వం కులనిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం ఒక చారిత్రక అవసరంగా ఏర్పడిందనీ 26 ఏళ్ల సామాజిక ఉద్యమ ప్రస్థానంలో అనేక సమరశీల పోరాటాలు నిర్వహించింది. 2004 నుండి 2013 వరకు సుదీర్ఘంగా ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట సాధన కోసం రాష్ట్రంలో 102 సామాజిక ప్రజా సంఘాలను ఐక్యం చేసి విశాల ఐక్య ఉద్యమం నిర్వహించి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించింది.కులవిపక్ష అంటరానితనంపై వేలాది మంది కార్యకర్తలు వందలాది గ్రామాల్లో సర్వేలు నిర్వహించి సుమారు 128 రకాల వివక్ష రూపాలను గుర్తించి వీటిని రూపమాపడానికి ప్రత్యేక కమీషన్ వేయాలని కెవిపిఎస్ సుదీర్ఘ ఉద్యమం నిర్వహించి ఎస్సి ఎస్టీ కమీషన్ ను పోరాడి సాధించిందన్నారు. రాబోయే రోజులలో కెవిపిఎస్ నిర్వహించబోయే సామాజిక ఉద్యమాలలో మీ వంతు భాగస్వాములు కావటానికి సూర్యాపేటలో

నిర్వహించబోయే సామాజిక శిక్షణ తరగతులలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మీసాల వీరబాబు, కేవీపీస్ గొబ్బి అబ్రహం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను , జిల్లా సహాయ కార్యదర్శి. పోసనబోయిన హుస్సేన్, చింతకాయల శంభు లింగం. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు బ్రహ్మోత్సవాలు:

హుజూర్ నగర్, జూన్ 25 (ప్రజా జ్యోతి):
హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ గోదా పద్మావతి సమేత కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయం నందు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగింది. మంగళవారం ఉదయం స్వామివారు యాగశాలలో ప్రవేశం, గరుడ హోమం, పూర్ణాహుతి, ప్రజారోహణం, బలి ప్రసాదం, అనంతరం సంతానర్థులకు గరుడ ప్రసాదం నివేదన సామూహిక విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం మొదలగు భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పులిచింతల నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకట్ నారాయణ గౌడ్, కోశాధికారి తాటికొండ రంగారెడ్డి, గౌరవ అధ్యక్షులు దేవరం రవీందర్ రెడ్డి, ముసుకుల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ నూతన ఫైర్ ఆఫీసర్ గా సుబ్బరామ్ రెడ్డి:

హుజూర్ నగర్ జూన్ 25(ప్రజా జ్యోతి)

హుజూర్ నగర్ నూతన ఫైర్ ఆఫీసర్ గా పశ్య సుబ్బరామ్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.గరిడేపల్లి మండలం అప్పన్న పేట కు చెందిన సత్య నారాయణ రెడ్డి నిర్మల దంపతుల పెద్ద కుమారుడు 2023 లో విడుదల అయిన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాలలో ఫైర్ ఆఫీసర్ గా ఎంపిక అయ్యారు. ట్రైనింగ్ అనంతరం హుజూర్ నగర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో తన బాధ్యతలను సక్రమంగా నిర్వ హిస్తానని తెలియచేసారు.వీరి ఎంపిక పట్ల గ్రామ ప్రజలు బంధు మిత్రులు స్నేహితులు అభినందనలు తెలియ చేసారు.ఈ కార్యక్రమాల్లో సిబ్బంది యం.శ్రీనివాసరావు, ఏ.రవి బాబు, ఎస్.సురేందర్ రెడ్డి, డి.ప్రకాష్, పి.శ్రీను,సైదులు.

నేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

-మాధక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే దుష్పరిణామాలు, దుష్ఫలితాలు

హుజూర్ నగర్ జూన్ 25 (ప్రజా జ్యోతి)
అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించనున్నట్లు సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాం కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మాధక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే దుష్పరిణామాలు, దుష్ఫలితాలు, వాటిని విక్రయించినా లేదా వినియోగించినా చట్టం ప్రకారం ఎదురు కాబోయే సాధక బాదకాలను పలువురు న్యాయవాదులు ఈ సదస్సులో విద్యార్థిని, విద్యార్థులకు సవివరంగా వివరించి వారికి మాదక ద్రవ్యాల వినియోగం పట్ల పూర్తి అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు. న్యాయవాదులు, విద్యార్థిని, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ.

- ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు హాజరు కావాలి.
- పాఠశాలలను ఆకస్మికంగా పరిశీలిస్తా.
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కోదాడ టౌన్ జూన్ 25 (ప్రజా జ్యోతి)
కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలను కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు.ముందుగా పాఠశాలలోని స్టాఫ్ రూమ్ లోగల హాజరు పట్టికను పరిశీలించి ఉపాధ్యాయుల హాజరు యంఇఒ ను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ అన్ని తరగతి గదులను పరిశీలించారు, 10వ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించారు, పదవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు, సబ్జెక్టు, లెక్కలు, ఫిజికల్ సైన్స్ పై శ్రద్ధ ఎక్కువగా చూపాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ లో హాజరు ప్రకారం ఉపాధ్యాయులు క్లాస్ రూములలో లేకపోవడం పట్ల కలెక్టర్ వివరాలను ఎంఈఓ సలీం అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో గత సంవత్సరం కంటే పిల్లలు తక్కువగా నమోదు కావడంపై కలెక్టర్ ఆసహనం వ్యక్తం చేశారు. బడిబాట కార్యక్రమం నిర్వహించిన తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న 8వ తరగతి చదువుతున్న విద్యార్థి నందిగామ హరీష్ ,మల్లారెడ్డిగూడెం గ్రామ వాసి తో కలెక్టర్ మాట్లాడారు. నయా నగర్ లో ఉన్న బీసీ హాస్టల్ లో ఉండి చదువుకుంటున్నానని కలెక్టర్కు వివరించాడు, హరీష్ ను ఏడవ తరగతిలో తరగతి పరీక్షలలో వచ్చిన మార్కులను పాఠశాల , హాస్టల్లో ఉపాధ్యాయులు, వార్డెన్స్ యొక్క వివరాలను, పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజన వివరాలను హరీష్ ను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు పాఠశాలలకు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. ఇకనుండి పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించడం జరుగుతుందని నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.
అక్కడ నుండి పట్టణంలోని సాలార్జంగ్ పేట, తుమ్మర బండ పాలెం లో గల ప్రభుత్వ భూమిని ఈద్గా , షాదీఖానా నిర్మాణం కోసం స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో ఉండేలా, రహదారుల నిర్మాణానికి వీలుగా, ప్రశాంత వాతావరణంలో షాదీ ఖానా ,ఇద్గా నిర్మాణాలు చేపట్టే విధంగా ఉండాలని దానికి అనుగుణంగా ఉండే ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలని కలెక్టర్ ఆర్ డి ఓ సూర్యనారాయణకు తెలిపారు. అక్కడనుండి చిలుకూరు వద్ద సోషల్ వెల్ఫేర్ హాస్టల్ కం స్కూల్ బిల్డింగ్ నిర్మాణం కోసం 20 ఎకరాల స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల, ఆర్డిఓ సూర్యనారాయణ, తాసిల్దార్ సాయి గౌడ్, ముస్లిం పెద్దలు ఆల్తా హుస్సేన్, బషీర్ ,వార్డు మెంబర్లు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీటీసీ నిధులతో సీసీరోడ్డు

గాంధారి మండలం (ప్రజా జ్యోతి) జూన్ 25 గాంధారి మండల కేంద్రంలోని మసీదులో స్థానిక ఎమ్మెల్యే ఆదేశానుసారం ఎంపీటీసీ తూర్పు రాజులు నిధులతో సుమారుగా రెండు లక్షల రూపాయలతో మసిద్ లో సీసీ రోడ్డు పనులకు జెడ్పీటీసీ శంకర్ నాయక్, ఎంపీపీ రాధా బలరామ్, ఎంపిటిసి తూర్పు రాజులు శంకుస్థాపన చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంతవరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మండలంను అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి మాట్లాడుతూ గాంధారిలో ప్రధానంగా రెండు కిలోమీటర్ల రోడ్డు మరియు సంగెం రేవు బ్రిడ్జి మరియు పోచమ్మ గుడి రోడ్డు పనులు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆశీస్సులతో అతి తొందరలో ప్రారంభించుకుంటాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పీ ఏ సి ఎస్ డైరెక్టర్ సంతోష్, గాంధారి మాజీ ఉప సర్పంచ్ సంతోష్, ఏఎంసి డైరెక్టర్ శంకర్ మరియు మాజిద్ కమిటి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

21 రోజుల్లోగా అనుమతులు మంజూరు చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వన్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25. టీఎస్ బి పాస్ క్రింద ప్రభుత్వ మార్గదర్శకాలకు లోబడి ఉన్న లే అవుట్ లకు 21 రోజులలోగా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి లే అవుట్ కమిటీ సమావేశంలో సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిబంధనల మేరకు లే అవుట్ లు ఉన్నాయా? లేవా అని క్షేత్ర స్థాయిలో స్థాయిలో పరిశీలించి నిర్ధారిత సమయంలోగా అనుమతులివ్వాలన్నారు. కామారెడ్డి, ఎల్లారెడ్డి మున్సిపాలిటీ లో 2 చొప్పున లే అవుట్ అనుమతులు పెండింగులో ఉన్నాయని అన్నారు.శుక్రవారం తిరిగి సమావేశమయ్యే నాటికి .ప్రభుత్వ నిబంధనలు మేరకు లే అవుట్ లో అండర్ డ్రైనేజీ, విద్యుత్, సెప్టిక్ ట్యాంక్, ఇంకుడు గుంత, పచ్చదనం, 10 శాతం మార్టిగేజ్ వంటివి పొందుపరిచారా, వాటిని ఏర్పాటు చేస్తున్నారా పరిశీలించాలన్నారు. ప్రధానంగా రెవిన్యూ, నీటిపారుదల, పంచాయతీ రాజ్, రోడ్లు, భవనాలు, మునిసిపాలిటీ, విద్యుత్ శాఖలు తమ పరిధి లో వచ్చే అంశాలను పరిశీలించి వారం రోజులల్లో వివరాలను పొందుపరుస్తూ కలెక్టర్ లాగిన్ కు పంపాలని, అక్కడ పరిశీలించి తుది లే అవుట్ అనుమతికి మునిసిపల్ కమీషనర్ కు పంపడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కామారెడ్డి ఆర్డీఓ రంగనాథ రావు, మునిసిపల్ కమీషనర్ సుజాత, ఆర్ అండ్ బి ఈఈ రవి శంకర్, జిల్లా నీటిపారుదల అధికారి నరసింహ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ రమేష్ బాబు, కలెక్టరేట్ పర్యవేక్షకులు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోదామును సందర్శించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25. కామారెడ్డి ఎస్పి ఆఫీస్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను మంగళవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని 276, కామారెడ్డి నియోజకవర్గంలోని 274, జుక్కల్ నియోజకవర్గం లోని 262 మొత్తం 812 వివి ప్యాట్ల నుంచి థర్మల్ పేపర్ రోల్స్, అడ్రస్ ట్యాగుల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఈవీఎం గోదాంకు తాళం వేసి సీజ్ చేశారు. కార్యక్రమంలో కామారెడ్డి ఆర్డిఓ రంగనాథరావు, ఎన్నికల విభాగం అధికారులు ప్రేమ్ కుమార్, అనిల్ కుమార్, తాసిల్దార్ జనార్ధన్, ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల అధికారులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తు కొరకు
ప్రభుత్వ పాఠశాలకు పంపించండి

జమ్మికుంట, జూన్ 25 (ప్రజా జ్యోతి) జమ్మికుంట మండలం కొత్తపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా ప్రచారం నిర్వహించి పాఠశాలకు రాని తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను పాఠశాలకు పంపించమని కోరినారు. ప్రభుత్వము విద్యార్థులకు మధ్యాహ్న భోజనము, ఉచిత రెండు జతల దుస్తులుమరియు ఉచిత పాఠ్యపుస్తకాలు అందిస్తుందని నాణ్యమైన విద్యను అందించే ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేస్తున్నారని మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు విన్నవిస్తూ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు రాజేందర్, రమేష్, ఐలయ్య, అవినాష్ మరియు స్వామి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

అశోక్ నగర్ 17 వార్డులో నూతన
బోరు మోటర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

– గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25. కామారెడ్డి పట్టణంలోని మంగళవారం అశోక్ నగర్ 17వ వార్డులోని హనుమాన్ టెంపుల్ లో నూతన బోర్ మోటర్ ను ప్రారంభించిన కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, మాట్లాడుతూ వార్డ్ అభివృద్ధికి కృషి చేస్తాను మరియు తాగునీటి సమస్యకు పరిష్కరించడం జరిగింది. అవసరమైతే ట్యాంకర్లు కూడా పంపించండి అని మున్సిపల్ అధికారులకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్ అవధూత నరేందర్, మాజీ కౌన్సిలర్ సుధాకర్, పాత శివ కృష్ణమూర్తి, వనిత రామ్మోహన్, చాట్ల వంశీ, పాల్గొన్నారు

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి (రాజంపేట) జూన్ 25 జిల్లాలోని రాజంపేట మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ ప్రాంగణంలో వాహనదారులకు ఏ ఎస్సై గంగా రెడ్డి ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన మంగళవారం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ద్వి చక్ర వాహనదారులు సరియైన పత్రాలను వెంబడి ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు హెల్మెట్ దరించాలన్నారు. అనంతరం బ్యాంక్ ఖాతాదారులు ఇతరులు ఫోన్ చేసినట్లయితే వారికి ఓ టి పి తెలుపకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పోలీసు సిబ్బంది పండరి, చిరంజీవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాయమ ఉపాధ్యాయుడికి సన్మానం

సిరికొండ, జూన్ 25 (ప్రజా జ్యోతి) హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని తుంపల్లి ఉన్నత పాఠశాలలో వ్యాయమ ఉపాధ్యాయుడి నుండి పిడిగా ప్రమోషన్ పొందిన నాగేష్ ని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ మాట్లాడుతూ..... ఇప్పటివరకు పి.ఇ.టి గా నాగేష్ తూంపల్లి గ్రామం వచ్చి తొమ్మిది సంవత్సరాల కాలంలో 82 మంది విద్యార్థులను జాతీయ స్థాయిలో,254 మంది విద్యార్థులను రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా హాకీ అకాడమీలో మరియు స్పోర్ట్స్ తెలంగాణ హాకీ అకాడమీలో ఎందరో క్రీడాకారులు ఎంపికయ్యేటట్లు శ్రమించి, హాకీ క్రీడాకారులు ఆర్మీ ఉద్యోగులుగా, మరియు పోలీసు ఉద్యోగులుగా ఉద్యోగం సాధిస్తున్నారని, పి.డి గా ప్రమోషన్ పొంది తను ఇంకా రెండు సంవత్సరాలు తూంపల్లి పాఠశాలలో ఉండి మరింత మంది విద్యార్థులను గొప్ప స్థాయికి తీసుకెల్లె అవకాశం వచ్చినందుకు తుంపల్లి విద్యార్థుల అదృష్టంగా భావిస్తున్నం అని అన్నారు. అలాగే వివిధ పాఠశాలల నుండి బదిలీలో భాగంగా తూంపల్లి పాఠశాలకు వచ్చిన నూతన ఉపాధ్యాయులను కూడా ఫౌండేషన్ వారు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు రాజు, రవి, జీవన్ పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం

మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 25 మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మంగళవారం జరిగింది.ఎంపీపీ మాస్తా ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు హాజరయ్యారు.సమావేశంలో ఆయా శాఖల వారీగా అధికారులు మాట్లాడుతూ వారి వారి శాఖలు చేసిన పనుల వివరాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మెన్ విఠల్ రావు మాట్లాడుతూ ముందుగా ఎంపీటీసీలకు,అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అలాగే సొసైటీ అక్రమాలపై వస్తున్న వార్తలపై స్పందిస్తూ సొసైటీ అంతే ప్రజలది దాన్ని కాపాడు కొని బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఇకనైనా సొసైటీలో అక్రమాలు జరగకుండా చూడాలన్నారు. అలాగే ఎంపీపీ మాస్తా ప్రభాకర్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవి కాలంలో సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎంపీపీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పదవి ఉన్న లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.అనంతరం అధికారులు జడ్పి చైర్మెన్,ఎంపీపీ, ఎంపీటీసీలకు సన్మాన కార్యక్రమాలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుక్కి సుజాత, ఎంపీటీసీలు వెంకటేశ్వర్ రావు, పురుషోత్తం రావు, కారం సుజాత, పూజిత, పెద్దులు, ఎంపిడిఓ క్రాంతి, తహశీల్దార్ మహ్మద్ షబ్బీర్,మండల విద్యాధికారి రాజ్ గంగారెడ్డి ,మండల పశు వైద్యాధికారి ఉమమా సహెర్, మండల వ్యవసాయ అధికారి పద్మ, ఎంపీఓ శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, ఆర్డబ్లుఎస్ ఏఈ గోపాల్, ఐకేపీ ఏపీఎం అనిల్ కుమార్, ఏపీఓ ఓంకార్, మండల వైద్యాధికారులు ప్రకాష్, ఆనంద్ కుమార్, ఇతర శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

అంగన్ వాడి కేంద్రాలలో
పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభానికి చర్యలు

– రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 25. అంగన్ వాడి కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్య ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి పై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడి సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడి సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాల ను వివరిస్తూ అంగన్ వాడి టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడి సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు.అంగన్ వాడి కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ప్రతి అంగన్ వాడి కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడి శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలై నెలలో అంగన్ వాడి పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టెదటమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడి టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడి టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గణనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లల లో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వృద్ధుల సంక్షేమం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 14567 ద్వారా జిల్లాలో ఎవరైనా వయోవృద్ధులు వారి పిల్లలు– సంతానము లేదా వారసులు సరిగ్గా చూసుకోనట్లయితే, వారి సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించినట్లయితే, వారికి అందాల్సిన కనీస అవసరాలతో పాటు జీవించే హక్కును కాలరాయడం, దుర్భాషలాడడం భౌతిక హింస ,శారీరక, మానసిక హింసలకు గురి చేసినట్లయితే వారిపై చట్టరీత్యా తగు చర్యలు జైలు శిక్ష, జరిమానా విధించడం జరుగుతుందని ఈ సందర్భంగా సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌ను
ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి : జూన్ 25 (ప్రజాజ్యోతి) : జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ మంగళవారం రోజున ఆకస్మికంగా జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.

పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. జగిత్యాల పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని ,టౌన్ పరిసరాలు ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. పట్టణ పరిధిలో ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం జరగకుండా చూసుకోవాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ మరియు టౌన్ సిబ్బంది అందరూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై పై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.డిఎస్పి రఘు చందర్ టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్ , సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల పాట్ట కొడుతున్న కేంద్ర ప్రభుత్వం

– వ్యవసాయ కూలీల సమగ్రమైన చట్టము తేవాలి
– ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 12 వేల రూపాయల పెన్షన్‌ను అమలు చేయాలి
– అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) జిల్లానాయకులు రమేష్ డిమాండ్

సిరికొండ, జూన్ 25 (ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఉపాధిలేకుండా చేసి కూలీల పొట్ట కొడ్తున్నదని, వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం సమగ్రమైన చట్టము తేవాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐపీకేఎంఎస్) జిల్లానాయకులు ఈ. రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం తహసీల్దార్ కు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు.. ప్రస్తుతం దేశంలో 59% శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. ఇందులో రెక్కలు తప్ప ఎలాంటి ఆస్తులు లేని14 కోట్ల మంది వ్యవసాయ కార్మికులే ఉన్నారు. నారు పోసిన నుండి కోత కోసే వరకు వివిధ రకాలుగా పనులు చేస్తూ,శ్రమను నమ్ముకుని జీవిస్తున్న వ్యవసాయ కార్మికులు చాలీ చాలని వేతనాలతో బ్రతుకీడుస్తున్నారు. సరి అయిన పని లేక తక్కువ ఆదాయంతో అర్ధాకలితో అలమటిస్తున్నారు. వ్యవసాయ రంగంలో యాంత్రికరణ జరగడంతో ఉపాధి కోల్పోయి, దిక్కుతోచని అయోమయమైన పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. రోజురోజుకు వీరి పరిస్థితి దయనీయంగా మారింది. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్లు, కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ఉపాధిహామీ పథకానికి నిధుల్లో కోత విధించడంతో వ్యవసాయ కార్మికుల పరిస్థితి మరింత గడ్డు పరిస్థితుల్లోకి నెట్టబడింది.రోజురోజు పెరుగుతున్న నిత్యవసర ధరల అనుగుణంగా 600 రూపాయల కూలిని పెంచాలని మేము అనేక ఆందోళనలు నిర్వహించిన భారత ప్రధాని మోడీకి చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు ఉందన్నారు. కార్పొరేట్లకు పదేళ్లలో 30 కోట్ల రుణాలు మాపి చేశారు,రెక్కలు తప్ప ఆస్తులు లేని వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి పూనుకోకుండా ఎగనామం పెట్టారు.దయనీయమైన పరిస్థితుల్లో ఉన్న వ్యవసాయ కూలీలను ప్రత్యేక వర్గంగా గుర్తించి వీరి సంక్షేమానికి కృషి చేయాలని ఏఐపీకేఎంఎస్ డిమాండ్ చేస్తున్నదని, ముఖ్యంగా వీరికి సమగ్రమైన వ్యవసాయ కార్మిక చట్టం తెచ్చి , 50 సంవత్సరాలు పైబడిన వారికి నెలకు పదివేల రూపాయలు చొప్పున పెన్షన్ అందించాలని,అన్ని రకాల రోగాలకు వర్తించే హెల్త్ కార్డు అందించి,ఇండ్ల నిర్మాణానికి స్థలం కేటాయించి 10 లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.వ్యవసాయ కార్మికులలో అధిక భాగం మహిళలే కూలీ పనుల్లో, వేతనాలు చెల్లింపులో వివక్షత తప్పడం లేదు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికుల పట్ల మానవత దృక్పథంతో ఆలోచించి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేస్తున్నాం. రెక్కలు తప్ప ఆస్తులు లేని వ్యవసాయకార్మికులకు సంవత్సరానికి 12వేల జీవనభృతి దేనికి సరిపోదని, బీడీ కార్మికులకు, గీతా కార్మికులకు ఇస్తున్నట్టుగా నెలకు 2016 రూపాయలు ఇవ్వాలని,బీడీ,గీతా కార్మికులకు ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ 4 వేయిలకు పెంచుతామని హామీని కూడా వ్యవసాయ కార్మికులకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం.(ఏఐపీకేఎంఎస్) జిల్లా నాయకులు జి.సాయిరెడ్డి, బి.కిషోర్,సిపిఐ(ఎంఎల్) మస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్, డివిజన్ నాయకులు ఆర్. దామోదర్, మండల నాయకులు ఎం. లింబాద్రి, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం.(ఏఐపీకేఎంఎస్) మండల నాయకులు బి. సర్పంచ్ సాయిలు, జె. బాల్ రెడ్డి, జె. ఎర్రన్న, ఎస్. కిషోర్, నాగన్న, టి. ప్రభాకర్, ఎస్. నర్సయ్య,పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఎండి. అనిస్,పిడిఎస్ యు మండల నాయకులు కె.ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కేసులో ఉన్న భూమిని వెంచర్ వేసి అమ్మేసిండ్రూ

– సహకరించిన ఎంపీఓ,
పంచాయితీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలి
– కలెక్టర్ కీ బుదవారంపేట గ్రామస్థుల వినతి

రామగిరి, జూన్ 25 (ప్రజాజ్యోతి) : మంథని సివిల్ కోర్టులో కేసు నడుస్తున్న బుదవారంపేట గ్రామపంచాయితీ పరిధిలోని సర్వే.నం : 4/6 లో గల 0.19 గుంటల భూమిలో యాదెచ్చగా అక్రమంగా వెంచర్ వేయడమే కాక ఏకంగా విక్రయాలు కూడా జరుపుతున్నారని ఆరోపిస్తూ సోమవారం మండలంలోని బుధవారం పేట గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ఇదే విషయంపై ఈ నెల 10న ప్రజావాణిలో ఫిర్యాదు చేసినగాని, సంబంధిత మండల ఏపీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి సహకారంతో కోర్టు కేసులో ఉన్న భూమిలో వెంచర్లు వేసి ఆరుగురికి ప్లాట్లను ఆమ్మి మంథని రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కూడా చేయించారన్నారు. రిజిస్ట్రేషన్ చేసిన సదరు భూమిపై 2017 సంవత్సరములో మంథనిలో సివిల్ కోర్టులో సి.ఎన్.ఆర్.నెం. సిసి0000319/2017 లో కేసు నడుస్తున్న అక్రమార్కులు ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి సహకారంతో విక్రయాలు జరిపినట్లు పేర్కొన్నారు. సర్వే.నం : 4/6 లో రిజిస్ట్రేషన్లను రద్దుచేసి, కోర్టు కేసులో ఉన్న భూమిలో అక్రమ వెంచర్ ఏర్పాటు చేసిన వ్యక్తులపై, అందుకు సహకరించిన అధికారిపై, గ్రామపంచాయతీకి నష్టం చేకూర్చిన పంచాయతీ కార్యదర్శి పై తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీహర్ష కీ బుదవారంపేట గ్రామప్రజకు వినతిపత్రం అందజేశారు.

వైభవంగా రేణుక మాతా అభిషేకం

కొల్చారం ప్రజాజ్యోతి : అదిశక్తి పరాశక్తి అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ బాలమణి నారా గౌడ్ దంపతులు కోరుకున్నారు.అమ్మను నమ్ముకుని చేసిన పనులుస త్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 24 వ మం గళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ బాలమణి నారాగౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్ర మంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్ పాపగౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, ఉపేందర్ గౌడ్, కిట్టు గౌడ్,సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

29న జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశం

సంగారెడ్డి, జూన్ 25(ప్రజా జ్యోతి న్యూస్): సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 29 న జిల్లా స్థాయి కార్యకర్తల సమా వేశం నిర్వహిస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు మిట్టపల్లి రా జేశ్వర్ ఒక ప్రకటన తెలిపారు అనం తరం ఆయన మాట్లాడుతూ ఈ స మావేశం హత్నూర మండలం దౌల్తా బాద్ లోని బి.ఎన్.రెడ్డి గార్డెన్ లోని సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఈ సమావేశానికి రాష్ట్ర తెలంగాణ కన్వీనర్ దొడ్డు సుధాకర్ వీరితోపాటు తెలంగాణ రాష్ట్ర నాయకులు బుర్ర నర్సయ్య గౌడ్ అదేవిధంగా తెలంగాణ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు హేమ తెలం గాణ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి యమున గౌడ్ మెదక్ జహీరా బాద్ పార్లమెంటు నియోజకవర్గం డాక్టర్ అడ్వకేట్ సాల్మన్ రాజు తదితరులు పాల్గొంటారని ఆయన సూచించారు అదేవిధంగా ఈ స మావేశానికి పటాన్చెరువు సంగారెడ్డి జహీరాబాద్ నర్సాపూర్ మెదక్ గజ్వేల్ దుబ్బాక సిద్దిపేట తదితర ప్రాంతాల నుండి మండల నాయ కులు తాలుక నాయకులు ప్రజలు కార్యకర్తలు మైనార్టీలు మహిళలు యువకులు మేధావులు విద్యార్థులు వ్యాపారవేతలు తదితరులు పాల్గొ నాలని ఆయన సూచించారు అదేవిధంగా ఈ సమావేశం విజయ వంతం చేయాలని పలువురిని ఆయన కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

సిద్దిపేట (నంగునూరు) ప్రజాజ్యోతి: మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం సందర్భం గా మంగళవారం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నంగునూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు డ్రగ్స్ వలన కలిగే నష్టాలు దాని నివా రణ మార్గాలు పైన వ్యాసరచన పోటీలు డ్రైవింగ్ ఉపన్యాస పోటీలు నిర్వహించారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చినవారికి సర్టిఫికెట్లు రేపు అందజేయడం జరుగు తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

జగదేవపూర్, జూన్ 25(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సం క్షేమం కట్టుబడి పని చేస్తుందని కాంగ్రెస్ యూత్ నాయ కులు, మాజీ సర్పంచ్ కరు ణాకర్పే ర్కొన్నారు. మంగళ వారం ఆ యన జగదేవపూ ర్లో మా ట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమా నికి కట్టుబడి పని చేస్తున్నా రని స్పష్టం చేశారు. ఎన్నికల ఇచ్చిన ఆరు గ్యారంటీ అమలను తూచా తప్పకుం డా అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు రెం డు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి నేడు ఒకే దఫాల రుణమాఫీ చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు. కాంగ్రెస్ అంటే మాట తప్పని ప్రభు త్వమని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముందుంది అన్నారు. అలాగే పేద ప్రజలకు సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి పనిచే స్తున్నారని ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి పక్షాలు ఎన్ని ఆరోపణలు చేసిన కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పథకా లను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ

మర్కూక్ జూన్ 25(ప్రజాజ్యోతి) : రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పే రుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్య క్రమం నిర్వహిస్తుంది అందులో భాగంగా ఈరోజు వానా కాలం లో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివార ణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జ యశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడంతో పాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను ని వృత్తి చేయడం జరిగింది ముఖ్యంగా ఈ వానాకాలం సాగు కు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్త న మరియు ఎరువులు పురుగుమందుల యజమాన్యం ని మిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రై తు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నా రు అందులో భాగంగా ప్రథమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతు లకు లాభాలు చేకూరుతాయో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ధి చేకూతుందో వంటి అం శాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడడం జరిగింది అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశా నికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాత పూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికా రులకు ఆదేశించడం జరిగింది. ఈరోజు మర్కూక్ రైతు వేది క నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు అనిల్ కుమార్ గారు మండల వ్యవసాయ అధికారులు టి నాగేం దర్ రెడ్డి, వసంత రావు, శేష శయన, ప్రగతి ములుగు వ్యవసాయ డివిజన్ చెందిన రైతులు మరియు వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొనడం జరిగింది అనంతరం రైతుల కు ఈ వానాకాలంలో ప్రభుత్వం ద్వారా అందించే వివిధ ప థకాల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

సిఎం ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్

- రెవెన్యూ పాలన పారదర్శకంగా ఉండాలి
- తహసీల్దార్ ను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ రేగోడ్ ప్రజాజ్యోతి : జిల్లా వ్యాప్తంగా ధరణి సమస్య లను స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించే విధంగా పగడ్బం దీగా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పే ర్కొన్నారు.బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మె దక్ జిల్లా రేగోడు తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణి పెండెన్సీ నివేదికలను, సిబ్బంది పనితీరును తహ సిల్దారును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ ధరణి పెండెన్సీసమస్యలకు స్పెషల్ డ్రైవ్ ద్వారా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని రేగోడు తహసిల్దార్ కార్యాలయ పరిధిలో110 ధరణి దరఖాస్తులు గాను 100 అప్లికేషన్స్పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాయని,కేవలం10 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో కలవని సిబ్బంది పనితీరును అభినందించారు. రాబోవు రెండు రోజుల్లో పరిష్కరించే విధంగాచర్యలు తీసు కున్నామన్నారు. ధరణిలో కొన్ని మాడ్యూల్స్ తహసిల్దార్ స్థాయిలో,మరికొన్ని ఆర్డీవో స్థాయిలో ఉంటాయని పేరు మార్పు,ఎక్స్ టెంట్ కరెక్షన్,కోర్టు కేసు పి.పి.బి, పట్టా లాం డ్స్ గవర్నమెంట్, ల్యాండ్స్ సంబంధిత విషయాలలో ప్రణాళిక బద్ధంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం టున్నామన్నారు.ప్రజలు ప్రజావాణిలో కుటుంబ కలహా లు, కోర్టు కేసుల సమస్యలు,మూడు నాలుగు సంవత్సరాల ఆస్తి తగాదాలు సంబంధించినవి దరఖాస్తులు సమర్పిస్తు న్నారని వీటిని సివిల్ కోర్టుసమస్యలుగా పరిగణిస్తూవాటిని ఎలా పరిష్కరించుకోవాలో ప్రజలకు అవగాహన కలిగిస్తూ ప్రాపర్ గా గైడ్ చేస్తున్నామని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆదేశాల మేరకు ధరణి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని చెప్పారు.రెవెన్యూ పాలన పారదర్శకం గా నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కలెక్ట ర్ అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెం ట రేగోడు తహసిల్దార్ బాలమణి,సంబంధిత రెవెన్యూ అధి కారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- మెదక్ జిల్లా అభివృద్ధిని కాంక్షించాలి
- టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్

మెదక్ ప్రజాజ్యోతి : ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అదే క్రమంలో మెదక్ జిల్లా అభి వృద్ధిని కాంక్షించాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీ వో భవన్లో ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మా ట్లాడుతూ ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా ఆర్థిక ఆర్థికేతర అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వా టిని పరిష్కరించే బాధ్యత నూతన ప్రభుత్వం పై ఉందని ఉ ద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికలలో ఉద్యోగులకు ఇచ్చిన హా మీలను నెరవేర్చాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, అన్ని రకాల పెం డింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని,, గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న మూడు విడుదల కరువు భత్యం నూతన ప్రభుత్వంలో ఒక కరువు భత్యం మొత్తం నాలుగు విడుదల కరువు బత్యం విడుదల చేసే విధంగా చర్యలు తీసు కోవాలని, ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ఫిట్మెంట్ ప్రకటిం చాలని, శరతులతో కారుణ్య నియామకాలు పొందిన టైపి స్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో చేర్చాలని, నీటిపారుదల శాఖ పర్యవేక్షిక ఇంజనీర్ కార్యాలయము చీఫ్ ఇంజనీర్ సంగారెడ్డి కార్యాలయానికి మార్చాలని, సిద్దిపేట జిల్లాకు తరలించిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటివ్ కార్యాలయాన్ని తిరిగి వెనక్కి తీసు కురావాలని తదితర డిమాండ్లపై కార్యవర్గ సమావేశంలో తీ ర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింప చేశారు. ఉద్యోగుల సమ స్యలతో పాటు మెదక్ జిల్లా ప్రజల సంక్షేమంలో మమేకమై వారి ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా సమస్యలు కూడా తమ బాధ్యతగా భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఏకైక సంఘం టీఎన్జీవో అని సంఘ గౌరవాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో జి ల్లా కార్యదర్శి మినీకి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యు రాలు గాండ్ల అనురాధ, జిల్లా సహ అధ్యక్షులు ఎండి ఇక్బా ల్ పాషా, కోశాధికారి మాణిక్యాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షు లు మంగ మనోహర్, ఎండి ఫజలుద్దీన్, కోటి రఘునాథ రావు, లీల, సంయుక్త కార్యదర్శులు చిరంజీవాచార్యులు, పంపరి శివాజీ, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రె డ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు దోమ మరియ, మెదక్, ఏడుపాయల వనదుర్గ, నర్సాపూర్, చే గుంట మరియు రామాయంపేట యూనిట్ల అధ్యక్ష కార్యద ర్శులు ఆరేళ్ల రామా గౌడ్, సూర్య శ్రీనివాస్, కె శేషాచారి, కె అశోక్ రెడ్డి, నిఖిల్ శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఫోరం కా ర్యదర్శి శ్రీ హర్ష, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్, తదితరు ఉద్యోగులు పాల్గొన్నారు.

లయనిజాన్ని మరింతగా విస్తరింప చేయాలి

- సేవా కార్యక్రమాల్లో ముందుంటూ క్లబ్ కు మంచి పేరు తీసుకురావాలి
- లయన్స్ క్లబ్ మాజీ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ ఎస్. రవీందర్ గౌడ్

అందోల్, జూన్25 (ప్రజాజ్యోతి): సేవా కార్యక్రమాల్లో ముందుంటూ లయన్స్ క్లబ్ కు మంచిపేరు తీసుకు రావాలని సమాజ సేవలో లయన్స్ క్లబ్ నెలకొల్పిన సేవా దృక్పథం అనే లయనిజాన్ని మరింత విస్తరింపజేయాలని క్లబ్ డిస్టిక్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎస్. రవీందర్ గౌడ్ సూ చించారు. మంగళవారం జోగిపేట లయన్స్ క్లబ్ 49వ ఇ న్స్టాలేషన్ నెట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ ఎన్నో సేవా కార్యక్రమా లను చేస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతుందన్నారు. పే ద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలతో మమేక మవుతుందన్నారు. 2024-25 సంవత్సరానికిగాను నూత నంగా ఎన్నికైన కార్యవర్గం సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలన్నారు. పర్మినెంట్ కార్యక్రమాలు చేస్తే ప్రజల్లో మంచి గుర్తింపు వస్తుందన్నారు. జోగిపేట ప్రాం తంలో 49 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు క్లబ్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయని గుర్తుచేసారు. సమాజ సేవలో లయనిజాన్ని మరింతగా విస్తరింప చేయాలని ఆయన సూచించారు. సేవలు అందించడంలో అన్ని క్లబ్ ల కంటే జోగిపేట క్లబ్ బెస్ట్ గా ఉండాలని ఆయన ఆకాం క్షించారు. అనంతరం ఏకగ్రీవంగా నూతనంగా ఎన్నికైన క్లబ్ కార్యవర్గ సభ్యులు జోగిపేట లయన్స్ క్లబ్ పట్టణ అధ్య క్షులు ఆల్లె శ్రీకాంత్, కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, కోశాధి కారి జి. సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రవి శేఖర్ రెడ్డి లతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ కోఆర్డినేటర్ ఎస్. జగ న్మోహన్ రెడ్డి, పి ఆర్ ఓ ఎం. పద్మనాభ రెడ్డి, ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ ఎస్. కృష్ణారెడ్డి, డైరెక్టర్లుగా ఎస్ నారాయణ రెడ్డి, డాక్టర్ కే. అనంతరెడ్డి, విఠల్ రావు, ఎం. జగన్మోహన్ రెడ్డి, వర్మ, ఎస్. సురేందర్ గౌడ్, టిఎల్. శ్రీనివాస్, యశ్వం త్ రెడ్డి, రంగా సురేష్, సభ్యులు పి. ప్రవీణ్, ఎం. విజయ్ కుమార్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు తదిత రులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మర్కూక్ జూన్ 25(ప్రజాజ్యోతి) : సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బొమ్మని నర్సమ్మ కొన్ని రోజు ల నుండి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రోజు మధ్యాహ్నం మరణించింది. విషయం తెలుసుకున్న మర్కు క్ మండల వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి బాధిత కుటుం బానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం స్థానిక మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వా మి,ల చేతుల మీదుగా అందజేశారు.అలాగే మాజీ ఉప సర్పంచ్ గుర్రాల స్వామి ఐదు వందలు వార్డు సభ్యులు కొండ గాలేష్ ఐదు వందలు రూపాయలు అందజేశా రు.వారితో పాటు గ్రామస్తులు శ్రీహరి తదితరులు ఉన్నారు.

కేసీఆర్‌ను కలిసిన గుడాల శేఖర్ గుప్తా

మర్కూక్ జూన్ 25(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర మాజీ ము ఖ్యమంత్రి కేసీఆర్ ను మంగళవారం మర్కుక్ మండలం ఎర్ర వల్లి లోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో సారథి ఫౌండేషన్ చైర్మ న్ గుడాల శేఖర్ గుప్త ఈ సందర్భంగా గుడాల శేఖర్ గుప్తా మా ట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ అధినేత కేసీఆర్ ను వారి వ్యవసాయ క్షేత్రంలో మర్యా ద పూర్వకంగా కలవడం జరిగింది అని అతస్థైర్యానికి నిలు వెత్తు నిదర్శనం కెసిఆర్ అని తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగా ల్లో అభివృద్ధి చెందడానికి విశేష కృషి చేసిన కెసిఆర్ ఒక మహా న్నత వ్యక్తి అని అన్నారు ఎంతో ఆప్యాయంగా పలకరించిన కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యేలతో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశం

మర్కూక్ జూన్ 25(ప్రజాజ్యోతి) : మాజీ స్పీకర్ పోచారం శ్రీని వాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్ రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, మురా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి లంచ్ చేసిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొం దరపడొద్దని సూచించారు.ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎ స్ హయాంలోనే జరిగాయని.. అయినా మనం భయపడలేదని కేసీఆర్ గుర్తు చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని సూ చించారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని స్పష్టం చేశారు. రేప ట్నుంచి వరుసగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీలు ఉంటా యని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

జగదేవపూర్, జూన్ 25(ప్రజాజ్యోతి): పారిశుద్ధ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటి యూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగ ళవారం మండల కార్యాలయంలో ఎంపీడీవో యాదగిరికి పారి శుద్ధ కార్మికుల తో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదారు నెలల నుంచి గ్రామపం చాయతీ పారిశుద్ధ కార్మికులకు సిబ్బందికి వేతనాలు అందించ డం లేదని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి పెండిం గ్‌లో ఉన్న వేతనాలను అందించాలని డిమాండ్ చేశారు. అలా గే పారిశుద్ధ కార్మికుల సమస్య లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక డంపు లపై పోలీసుల కొరడా

చేర్యాల ప్రజాజ్యోతి : చేర్యాల సీఐ శ్రీను, మద్దూర్ పోలీస్ సి బ్బంది దూల్మిట్ట రెవిన్యూ సిబ్బందితో కలిసి జాలపల్లి వాగు శివారులో 12 ఇసుక డంపులను పట్టుకుని 150 ట్రాక్టర్ల లోడ్ల ఇసుకను తగు చర్య గురించి దూల్మిట్ట తహసిల్దారుకి అప్పగిం చారు.ఈ సందర్భంగా చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. శ్రీను మాట్లాడుతూ చేర్యాల సర్కిల్ పరిధిలోని చేర్యాల, కొము రవెల్లి, మద్దూర్ పోలీస్ స్టేషన్లో పరిధిలో ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసిన మరియు డంపు చేసిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక డంపు చేసిన అక్రమ రవాణా చేసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని సమాచార అందిం చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తత.

-పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్.

పరిగి, జూన్ 25 : (ప్రజా జ్యోతి)
వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగు, చికెన్ గుణ్య మొదలగు వ్యాధులు రాకుండా అప్రమత్తంగా వుండాలని పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, కమీషనర్ వెంకటయ్య, కౌన్సిలర్ వారల రవీంద్ర అన్నారు. దీనిలో

భాగంగా మంగళవారం పరిగి మున్సిపాలిటీ లోని 4వ వార్డులో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ సూచనల మేరకు పరిగి మున్సిపల్ చైర్మన్ అశోక్ కుమార్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, వార్డ్ కౌన్సిలర్ రవీంద్ర తోపాటు మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకన్న నివారణ చర్యలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ లార్వాలను నిర్మూలించేందుకు టెన్నిపాస్ అనే మందును నిల్వ ఉన్న నీటిపై పిచికారి చేయించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం డెంగ్యూ, మలేరియా వ్యాధుల నుండి రక్షించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దళిత బిడ్డ తాడుతో కట్టేసి కొట్టిన మధుసూదన్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలి

-ఎం ఎస్ పి కారాబాద్ జిల్లా అధ్యక్షుడు రవి మాదిగ డిమాండ్ .

మైనర్ బాలుడు అని తెలిసి దళిత బిడ్డను విచక్షణ రహితంగా చితకబాదిన మధుసూదన్ రెడ్డి పై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని వికారాబాద్ జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షుడు రవి మాదిగ నవబుపెట్ మండల కేంద్రంలో ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కేసారం గ్రామానికి చెందిన బ్యాగారి రాములు కుమారుడు యాదగిరి 7వ తరగతి మైనర్ బాలుడు, అదే

గ్రామంలోని పశమ్మగారి మధుసూదన్ రెడ్డి రిటైర్ టీచర్ ఇంటి దగ్గర ఉన్న జమ చెట్టుకు జామకాయలు తెంపుకునే సమయంలో మధుసూదన్ రెడ్డి బ్యాగారి యాదగిరి మైనర్ బాలున్ని తాడుతో కట్టేసి విచక్షణ రహితంగా కొట్టడం,తన్నడం జరిగింది. గ్రామంలో పంచాయితీ పెట్టి మాట్లాడదాం అని పిలిస్తే మధుసూదన్ రెడ్డి కొడుకు జగన్మోహన్ రెడ్డి మీ మాల మాదిగ వాళ్ళతో మాట్లాడటం ఎంటిరా..... అని కులం పేరుతో తిడుతూ.... మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అని బెదిరించాడు.అనంతరం స్థానిక షాబాద్ పోలీస్ స్టేషన్లో కేస్ బుక్ చేయమని పోతే షాబాద్ పోలీస్ లు కేస్ బుక్ చేయకుండా బ్యాగరి రాములు కుటుంబ సభ్యులను రోజు తిప్పించుకుంటున్నారు.స్థానిక జిల్లా ఎస్పీ, కలెక్టర్ వెంటనే స్పందించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు బుక్ చేయాలని డిమ్యాండ్ చేశారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ,మండల ప్రధానోపాధ్యాయుల సమావేశం

దోమ జూన్ 25 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని రైతు వేదిక నందు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ,దోమ మండల ప్రదానోపాధ్యాయుల

సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి దోమ స్పెషల్ ఆఫీసర్ హనుమంత్ రావ్,ఎంపిడీఓ మహేష్ బాబు,ఎంఈఓ హరించందర్ హాజరయ్యారు. ఈ సమావేశం లో దోమ మండలం లో ఉన్న అన్ని పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేశారా లేదా అని ఒక్కొక్క పాఠశాల వారిగా తెలుసుకోవడం జరిగింది. అలాగే స్కూల్ వారిగా ఎంత మంది ఏ తరగతులలో అడ్మిషన్ అయ్యారు ఎంత మందికి బుక్స్, నోట్ బుక్, యూనిఫామ్, వర్క్ బుక్స్ ఇవ్వడం జరిగింది అని ఒక్కొక్క పాఠశాల వారిగా తెలుసుకోవడం జరిగింది. అలాగే కొత్తగా ప్రమోషన్స్ ద్వారా దోమ మండలానికి వచ్చిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులందరి నీ సన్మానించడం జరిగింది. అన్ని పాఠశాలలో సదుపాయాల కల్పన తదితర అంశాలను చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎంఎన్ఓ వెంకట్, కాంప్లెక్స్ హెచ్ యం లు లాల్య నాయక్,అంబర్నాథ్, ఆంజనేయులు గౌడ్ ఆయా పాఠశాలల హెచ్ యం లు,సీఆర్పి లు,ఎంఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కొత్త జడ్పి భవనం ప్రారంభోత్సవం

- రాష్ట్రంలోనే మొదటి కార్యాలయంగా రికార్డు
- ఫలించిన సునీతా మహేందర్ రెడ్డి కృషి
నేడు ప్రారంభించనున్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ అతినిధి, జూన్ 25(ప్రజా జ్యోతి): ఎట్టకేలకు హ్యాట్రిక్ జడ్పి చైర్ పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి కృషి ఫలించబోతుంది. జిల్లా పరిషత్ నిధులు రూ.5 కోట్లతో నిర్మించిన నూతన భవనం ఈ నెల 26వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభం కానుంది. వికారాబాద్- పరిగి మార్గంలో నిర్మించిన జడ్పి నూతన కార్యాలయ ప్రారంభానికి రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. జిల్లా పరిషత్ నిధులతో చేపట్టిన నిర్మాణం గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణం పూర్తిచేశారు. ప్రారంభోత్సవానికి మాజీ మంత్రి, చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, కాలే యాదయ్య, జడ్పిటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొంటారని జడ్పి చైర్పర్సన్ సునీతారెడ్డి మంగళవారం తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొనాలని ఆమె కోరారు.

అగ్నివీరుడు ఆత్మహత్య

దోమ జూన్ 25 (ప్రజా జ్యోతి) : ఇటీవలే అగ్నిపథ్ ఆర్మీ శిక్షణ పూర్తిచేసుకున్న నవ జవాన్ ఆత్మ హత్య చేసుకున్న సంఘటన దోమ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై కథనం ప్రకారం మృతుని తండ్రి దోమ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు లో వివరాలు ఇలా ఉన్నాయి.. గోటికే రాములు తండ్రి నాగయ్య, వయస్సు 45 సం.లు వృత్తి వ్యవసాయం, కులం బిసి డి (యాదవ), నివాసం కొత్తపల్లి గ్రామం దోమ మండలం, వికారాబాద్ జిల్లా తమరితో మనవి చేయునది ఏమనగా, నాకు ఇద్దరు కొడుకులు మరియు ఒక కూతురు కలరు. నా మొదటి కొడుకు అయిన కుంట చింటూ, వయస్సు 21 సం.లు అందజా 7 నెలల క్రితం అగ్నిపత్ (ఇండియన్ ఆర్మీ) లో సెలక్షన్ అయి ఏఎస్ సి సెంటర్ బెంగుళూరు లో ట్రైనింగ్ పూర్తి చేసి తేది 22.06.2024 రోజు 15 రోజుల సెలవులపై మా ఇంటికి వచ్చినాడు.నిన్న తేది 24.06.2024 రోజు సాయంత్రం 5 గంటల కు గుండాల్ గ్రామానికి చెందిన కుక్కల నాగేశ్ కూతురు దాదాపూర్ స్కూల్ నుండి గుండాల్ గ్రామానికి నడుచుకుంటూ వస్తుండగా నా కొడుకు అయిన చింటూ మరియు తన మిత్రుడు శ్రీకాంత్, శివ మోటార్ సైకిల్ మీద వెళ్ళి నాగేశ్ కూతురుని వెంబడించినారు అని అట్టి విషయం నాగేశ్ కి తెలిసి అప్పుడే నా కొడుకును మందలించినాడు. తరువాత అతను కొంత మందితో మా కొడుకు లేని సమయంలో మా ఇంటికి వచ్చి ఇలా చేయడం మంచింది కాదు అని, నాకు చెప్పి మందలించి వెళ్ళినారు. అట్టి విషయంలో ఊర్లో తెలిస్తే మా పరువు పోతుందని అనుకోని నా కొడుకు చింటూ నిన్న రాత్రి అందాజ 12 గంటలకు మా ఇంట్లో ఎవ్వరికీ చెప్పకుండా బండి తీసుకొని బయటకు వెళ్ళినాడు, తిరిగి ఎంతకూ ఇంటి రాకపోయే సరికి, తర్వాత నా చిన్న కొడుకు అయిన మహేశ్ మరియు నా బామ్మర్ది అయిన

మహేశ్ ఇద్దరు కలిసి వెతకడానికి వెళ్ళినారు,
కొద్దిసేపటికి నా చిన్న కొడుకు మహేశ్ నాకు ఫోన్ చేసి చింటూ అన్న మన చేను దగ్గర ఉన్న కానుగ చెట్టుకు తాడుతో ఉరివేసుకొని చనిపోయినాడు అని చెప్పగా వెంటనే నేను, నా భార్య అందరమూ అక్కడికి వెళ్ళిచూడగా అక్కడ నా కొడుకు ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు. నిన్న సాయంత్రం గుండాల్ గ్రామానికి చెందిన నాగేశ్ కూతురును వెంబడించినందుకు వారు మందలించినందున గ్రామంలో తన పరువు పోతుందేమో అని మనస్తాపం చెంది ఉరివేసుకొని చనిపోయినాడు. దీనిపై చర్య తీసుకోగలరని మనవి అని ఫిర్యాదు చేసినారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు మన కోసం మన పిల్లల కోసం వేగవంతం చేయాలి.

-మన సొంత ఇంటి పని లాగానే పాఠశాల భవనా పనులను పూర్తి చేయాలి.
-అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తయ్యే వరకు ప్రతి పాఠశాలను పర్యవేక్షణ ఉంటుంది.
-నవాబుపేట్ మండల ఎంపీడీవో అనురాధ.

నవాబుపేట్ జూన్ 25 (ప్రజా జ్యోతి) అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయడం కోసం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో

మంగళవారం మధ్యాహ్నం ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో అనురాధ మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఇంకా పూర్తికానటువంటి పాఠశాలల్లో పెండింగ్లో ఉన్న పనులన్నీ త్వరలో పూర్తి చేయాలని తెలిపారు. ఆయా గ్రామాలలోని పాఠశాలల్లో ఉన్నటువంటి పనులను లిఖితపూర్వకంగా తెలిపిన మీరు ఆ పనులు పూర్తి చేయడం సులువుగా ఉంటుంది కాబట్టి త్వరలోనే ఇంకా పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఈ పనులన్నీ ఇష్టముతో చేయాలి. ఎందుకంటే మన పిల్లల కోసం వారి భవిష్యత్తు కోసం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చేస్తున్నటువంటి పనులు. మన ఇంటికి ఏదైనా సమస్య ఉంటే ఎలా వెంటనే పరిష్కరిస్తామో అదేవిధంగా పాఠశాల యొక్క పని మన కుటుంబం యొక్క పని లాగా భావించి పూర్తి చేయాలన్నారు. మన పిల్లలు భవిష్యత్తు ఎరిగి వారు ప్రైవేట్ పాఠశాలలకు పోకుండా ప్రభుత్వ పాఠశాలలోనే ఉండే విధముగా మనము ఐక్యమత్యంతో కలిసి పాఠశాల పనులను లోపం లేకుండా సమర్థవంతంగా పనిచేసే ప్రైవేటుకు ఏ ఒక్క విద్యార్థి వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేరే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. పాఠశాలకు పెయింట్ వేసే ముందు ఎక్కడెక్కడ అయితే గోడలకు క్రాకులు ఉన్నాయో వాటిని సిమెంట్ తో సరి చేయాలని సూచించారు. ఈ పనులు పూర్తయి వరకు ప్రతి పాఠశాలను పర్యవేక్షించి పరిశీలిస్తామని తెలిపారు. ఇంకా ఏ పాఠశాలలో అయినా పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజయ్ కుమార్, విద్యాధికారి గోపాల్, అమ్మ ఆదర్శ పాఠశాల ఏ ఈ పరుశురాం, ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల కు పౌష్టిక ఆహారాన్ని అందించాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 25(ప్రజా జ్యోతి):
బలహీనంగా ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం అంగన్వాడీల బలోపేతం, పిల్లలకు యూనిఫాంల తయారీ, త్రాగునీరు సరఫరా , టాయిలెట్ల నిర్మాణం లతో పాటు దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ ల సమస్యల పరిష్కారం పై మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జిల్లా కలెక్టర్ కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 1107 అంగన్వాడి కేంద్రాల్లో ఇప్పటికే మంజూరైన వివిధ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడి భవనాలకు మరమ్మత్తులు, టాయిలెట్ల నిర్మాణం, తాగునీరు సౌకర్యం ఉండే విధంగా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బలహీనంగా, ఎదుగుదల, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు, అంగన్వాడీలలో బాలామృతాన్ని కచ్చితంగా అందించాలని తెలిపారు. సదరం క్యాంప్ ల ద్వారా అర్హులైన దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యేలా, అదేవిధంగా జిల్లాలో వీరికి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ లో రిజర్వేషన్ ప్రాతిపదికన అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న బాల సదనం, శిశు గృహాలను త్వరలో సందర్శిస్తానని ఆయన తెలిపారు. వయోవృద్ధుల ఖర్చుల నిర్వాహణ కు సంబంధించిన దరఖాస్తుల పెండింగ్ లను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని అధికారులు సూచించారు. ట్రాన్స్ జెండర్లకు సంబంధించిన గుర్తింపు కార్డులను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంక్షేమ అధికారి

వెంకటేశ్వరమ్మ, ఎఫ్ ఆర్ ఓ వెంకటేష్, సఖీ కేంద్రం అధికారి యశోద, బాలల పరిరక్షణ అధికారి ఆంజనేయులు, శిశు గృహ మేనేజర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

సరికొత్త ఉత్పత్తులతో మారుతి ఇస్పాత్ అండ్ పైప్

హైదరాబాద్, 25 జూన్ (ప్రజా జ్యోతి) : హైదరాబాద్ కేంద్రంగా దక్షిణాదిలోని రెండో అతిపెద్ద స్టీల్ ఉత్పత్తి సంస్థ అయినా ఎంఎస్ అగర్వాల్ గ్రూప్ అనుబంధ సంస్థ మారుతీ మారుతీ ఇస్పాత్, పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్(ఎంఐపిపిఎల్) సంస్థ ఎంఎస్ వాయు అనే కొత్త బ్రాండ్ పేరిట ఈఆర్డబ్ల్యూ స్టీల్ పైపులను ఆవిష్కరించిందని మారుతీ ఇస్పాత్, పైప్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ అభిషేక్ అగర్వాల్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం నగరంలోని హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాణిజ్య, వ్యాపార విస్తరణపై దృష్టి పెట్టి వచ్చే ఐదేళ్లలో రూ.2000 కోట్ల పెట్టుబడుల లక్ష్యంతో సరికొత్త బ్రాండ్ను ప్రవేశపెట్టిందన్నారు. దక్షిణాధి రాష్ట్రాలతో పాటు, మధ్య, పశ్చిమ రాష్ట్రాలకు విస్తరించగా కొత్త బ్రాండ్తో వ్యాపారాన్ని విస్తరించనుందన్నారు. వచ్చే ఐదేళ్లలో 6 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యంతో ఎంఐపిపిఎల్ విస్తరణ ప్రణాళికలో ఇదొక కీలకమైందని పేర్కొన్నారు. మార్కెట్లో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటూ దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలకు వేగంగా విస్తరించేందుకు కొత్త ప్రాంతాల్లోనూ ఉత్పత్తి సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. వాణిజ్య, వ్యాపార వ్యూహాత్మక విస్తరణలో భాగంగా ఎంఐపిపిఎల్ ఇతర విభాగాల్లోనూ అడుగుపెడుతోందని తెలిపారు. విస్తరణ, వైవిధ్యమైన ప్రణాళికలను అమలుచేసే లక్ష్యంతో 2026 నాటికి ప్రారంభ పబ్లిక్ ఆఫర్(ఐపిఓ)ని నిర్వహించాలని భావిస్తోందన్నారు. నాణ్యమైన ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి కట్టుబడి ఉంటూనే తయారీ యూనిట్లో ఆధునిక సౌకర్యాలతో నాణ్యమైన పైపులు, స్పాంజ్ ఐరన్, ఈఆర్డబ్ల్యూ స్టీల్ పైపులు, బిల్లెట్లను ఉత్పత్తి చేయడానికి సమర్థవంతమైన ఆర్అండ్డీ విభాగాన్ని ఎంఐపిపిఎల్ కలిగి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లోని కర్నూల్ మంత్రాలయంలో ఉన్న 300ఎకరాల ప్లాంట్ నుండి సుస్థిర భవిష్యత్తు వృద్ధి లక్ష్యంతో, మారుతీ ఇస్పాత్ ప్రస్తుతం 8 ఎండబ్ల్యూ-డబ్ల్యూ హెచ్ఆర్ బి శక్తిని ఉత్పత్తి చేస్తోందన్నారు. అదేవిధంగా విండ్, సోలార్ పవర్ వంటి గ్రీన్, పునరుత్పాదక వనరుల నుండి 90 శాతంనికి పైగా శక్తిని ఉత్పత్తి చేయాలని యోచిస్తోందన్నారు. వ్యర్థాల తగ్గింపు కోసం ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించి ఉత్పత్తిని పెంచాలని చూస్తోందని తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

– మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు

కూకట్ పల్లి, జూన్ 25 (ప్రజా జ్యోతి) :
నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు కాంట్రాక్టర్లకు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని టి.అంజయ్య నగర్ లో మంగళవారం నూతనంగా ప్రారంభించిన సిసి రోడ్ పనులను మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాల దృష్యా అభివృద్ధి నిర్మాణం పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఖాజా పాషా, ఫయాజ్, ఖలీల్ పాషా, మహబూబ్, భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- బీవీహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నరసింహులు

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 25 (ప్రజా జ్యోతి):
దివ్యాంగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీ వీ హెచ్ పి ఎస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో, దివ్యాంగుల ప్రధాన సమస్యలపై, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంగం తరుపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు పోతురాజు సుధీర్ అధ్యక్షతన వివిధ సమస్యల పైన జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఆసరా పెన్షన్ లు 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు ఇవ్వాలని, గత 4సంవత్సరాలనుండి పెండింగ్ లో వున్నా పెన్షన్ లు వెంటనే మంజూరు

చెయ్యాలని అన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చెయ్యాలని, అర్హులైన వారికి, బ్యాటరీ సైకిల్స్, మోటారైజ్డ్ వెహికిల్స్ ఇవ్వాలని, ప్రతి దివ్యాంగుని కుటుంబానికి అంత్యోదయ కార్డు ఇవ్వాలని తెలిపారు ఆర్ టీసీ బస్సులలో దివ్యాంగులకు ప్రత్యేక సీటు కేటాయించిన సీటు ఇచ్చేలా డిపో మేనేజర్ లకు, సలహాలు సూచనలు ఇవ్వాలని, దివ్యాంగులకు బ్యాంకులతో సంబంధం లేకుండా 10 లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా అర్హత వున్న వాళ్లకు 3 వీలర్ మోటారు బైక్ లు ఇవ్వాలని అన్నారు. సదరం సర్టిఫికెట్స్ క్యాంపుకు వెళ్లిన ఒక్క రోజులోనే ఇవ్వాలని, నకిలీ పెన్షన్ లను వెరిఫికేషన్ చేసి తొలగించి, అర్హులైన వారికి కొత్త పెన్షన్ లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్ళ లో, ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని తెలిపారు, ఈ కార్యక్రమం లో వివిధ మండలాల, గ్రామాల దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సంధించిన లక్ష్మీసామ్రాజ్యంను అభినందించిన ఏపీ సీఎం

సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మి

హైదరాబాద్, జూన్ 25 (ప్రజా జ్యోతి) : ఏపీలో ఘన విజయం సాధించి మరోసారి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన టీడీపీ

అధినేత చంద్రబాబు నాయుడుతో పాటు, మంత్రి లోకేష్ బాబు, కేంద్ర మంత్రి పి.చంద్రశేఖర్లను రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకురాలు ఎన్.లక్ష్మీ సామ్రాజ్యం ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్.లక్ష్మీ సామ్రాజ్యం మాట్లాడుతూ ఇటీవల అమెరికాలోని లాస్ వెగాస్లో జరిగిన నార్త్ అమెరికన్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్లో తాను గోల్డ్ మెడల్ సాధించడం పట్ల వారు అభినందనలు తెలిపినట్లు లక్ష్మి చెప్పారు. టిడిపి పాలనలో చంద్రబాబు, లోకేష్ బాబు విజన్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

నీట్ పరీక్ష లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి...

తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్ ఎస్ యువి కార్యదర్శి గొల్ల జాన్....

కూకట్ పల్లి, జూన్ 25 (ప్రజా జ్యోతి) :
నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై గత 15 రోజులు గా విద్యార్థులు న్యాయం కోసం పోరాటం చేస్తున్నారు.
తెలంగాణలో 70 వేలకు పైగా విద్యార్థులు నీట్ పరీక్ష రాశిరని, నీట్ ఎగ్జామ్ కు ఒక్కరోజు ముందే పేపర్ లీక్ అయినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న వివిధ యువజన విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి నీట్ విద్యార్థులకు న్యాయం చేయాలని గత కొద్దిరోజులుగా పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే స్టూడెంట్ మార్చ్, గాంధీభవన్ నుండి ర్యాలీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటి ముట్టడి, యూనివర్సిటీల ముందు నిరసన కార్యక్రమాలు, సిగ్నిచర్ క్యాంపైన్, మీడియా సమావేశాల్లో పలు కార్యక్రమాల ద్వారా నీట్ విద్యార్థుల పక్షాన నిలిచారన్నారు. రేపటి రోజు పేపర్ కొన్న వారు దేశానికి డాక్టర్లుగా వస్తారని అది ఎంతో ప్రమాదరమన్నారు. అందుకు దీనిపై ప్రతి ఒక్కరు పోరాడాల్సిన బాధ్యత ఉంటుందని చెప్పారు. ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడు వరుణ్ చౌదరి, ఇన్చార్జ్ కన్హయ్య కుమార్, ఎలాంటి పిలుపునిచ్చినా నీట్ విద్యార్థుల పక్షాన పోరాటం చేయడానికి మేము సిద్ధంగా ఉంటామని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వం, ఎన్ టి ఏ తీరుకు నిరసనగా పార్లమెంట్ ముట్టడికి జాతీయ నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల జాన్, రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్, రాష్ట్ర ఇన్చార్జ్ మహమ్మద్ ఫాహాద్, నేషనల్ జనరల్ సెక్రెటరీ అనులేఖ మరియు కమిటీ సభ్యులు,జిల్లా అధ్యక్షులు ముఖ్య నాయకులు నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కార్మికుల 2 నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలి

- సూపర్డెంట్ గారికి వినతి పత్రం
- మూడు రోజుల్లో పెండింగ్ వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ.
- కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరిక

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు 2 నెలలు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని హాస్పిటల్ వర్కర్స్ %ఉ% ఎంప్లాయిస్ యూనియన్ (టి యు సి సి) ఆధ్వర్యంలో 11.30 గంటల వరకు పెద్ద ఎత్తున నినాదలు చేస్తూ ధర్నా చేయడం జరిగింది. అనంతరం యూనియన్ గౌరవ అధ్యక్షులు బండారి శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు కార్మికులకు గత రెండు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో వారం గడిస్తే వేతనాలు రాక మూడు నెలలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు స్కూల్స్ ఫీజులు, బుక్స్, యూనిఫామ్ ఇబ్బందులు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు చెల్లించలేకపోతే ఓనర్ లు వెళ్ళిపోంటున్నారని తెలిపారు. ఇతర కిరాణ సరుకులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున తక్షణమే పెండింగ్లో ఉన్న రెండు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. కార్మికుల వేతనాలకు సంబంధించిన బడ్జెట్ 542 పడకల ఉంటే 332పడకలకు మాత్రమే బిల్లు రావడం ఏంటో అర్థం కావడం లేదని దీనికి కారకులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే కార్మికుల వేతనాల బడ్జెట్ ను వచ్చే విధంగా చర్యలు తీసుకోవలని సూపర్డెంట్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. తక్షణమే కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని కోరుతున్నాం.లేదంటే కరీంనగర్ జిల్లా కలెక్టరెట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆస్పటల్ వర్కర్స్ %ఉ% ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, ఉపాధ్యక్షులు కళావతి, యూత్ లీగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రినేత మరియు హాస్పటల్ పనిచేసే శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులు 100 మంది పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్

మల్లాపూర్ జూన్ 25 ప్రజా జ్యోతి: లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయ ఆవరణలో మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవఖాన సహకారంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు విస్తృతంగా సేవలను అందిస్తున్నామని, గ్రామాల్లో లయన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు అందజేయాలని తెలిపారు. ఈ శిబిరంలో సుమారు 84 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి 61 మంది రోగులను కంటి శాస్త్ర చికిత్స నిమిత్తం రేకుర్తి కంటి దావకానకు తరలించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్,తోట రాజారాం,రీజియన్ కార్యదర్శిలు రుద్ర రాంప్రసాద్,మాజీ అధ్యక్షుడు దేవ మల్లయ్య, డాక్టర్ స్వామి, కార్యదర్శిలు తోట రాజరెడ్డి, సుతారి రాజేందర్, కోశాధికారులు జైపాల్ రెడ్డి, మార్గం రాజేశ్వర్, సభ్యులు దారిశెట్టి చిన్నారెడ్డి, ఖ్యాతం సురేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మైదాస్ శ్రీనివాస్, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు ముద్ధం సత్యనారాయణ గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్‌కు తోటి ఫోటోగ్రాఫర్లు చేయూత

- రూ. 10వేల ఆర్థిక సాయం

గోదావరిఖని , జూన్ 25 (ప్రజాజ్యోతి) ఇటీవలే ప్రమాదానికి గురై మంచాన పడ్డ గోదావరిఖని ఫొటోగ్రాఫర్ వేల్పుల ప్రదీప్ కు తోటి ఫోటోగ్రాఫర్లు చేయూతనందించారు.కాగా పలువురు ఫోటోగ్రాఫర్లు గోదావరిఖని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ,జిల్లా ఫోటో%ఉ% వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కుటుంబ భరోసా కు దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్ర కుటుంబ భరోసా ఎకౌంటు నుండి రూ. 10 ఆర్థిక సహాయం అందించింది. మంగళవారం స్థానిక విఠల్ నగర్ లోని ప్రదీప్ నివాసానికి వెళ్లి రూ. 10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి , ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, ఉపాధ్యక్షులు దుస్స మహేష్, తొగటి శ్రీధర్, సంయుక్త కార్యదర్శులు గుడెల్లి.శ్రీనివాస్, చిప్ప కుమారస్వామి. రాగుల రాము పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

- పిల్లలకు విద్య తోపాటు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందజేయాలి
- ప్రభుత్వ పాఠశాలను అకస్మితంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్ జూన్ 25 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఐతరాజ్ పల్లి గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, గర్రెపల్లి, పూసాల గ్రామాలలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, నర్సయ్యపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, సుల్తానాబాద్ లో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పూసాల లోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు షెడ్యూల్ ప్రకారం బాలమృతం, కోడిగుడ్లు, పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా సదరు పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో కలెక్టర్ సంభాషిస్తూ వారి విద్యా ప్రమాణాలు, చదివే, రాసే సామర్థ్యాన్ని పరిశీలించారు. పిల్లలకు ఏకరూప దుస్తులు అందాయా, మధ్యాహ్న భోజనం నాణ్యత ఎలా ఉంది, పాఠ్యపుస్తకాలు వచ్చాయా వంటి పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థులకు కూడా ఏక రూప దుస్తులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని , పిల్లలకు నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనం అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పిల్లల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రాథమిక విద్యార్థులకు పూర్తిస్థాయిలో రాయడం, చదవడం, ఇంగ్లీష్,బేసిక్ మ్యాథ్స్ పై సంపూర్ణ పట్టు ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో నియంత్రించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఎంపీడీవో దివ్య దర్శనం డి ఈ దేవేందర్ ఎంపీఓ ఫయాజ్ అలీ ఏ ఈ సతీష్ మండల విద్యాశాఖ అధికారి సురేందర్, సంబంధిత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్స్, ఎపి పిఆర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

- హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కల పరిశీలన
- మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచాలి
- కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్

జగిత్యాల ప్రతినిధి : జూన్ 25 (ప్రజాజ్యోతి): గ్రామ పంచాయతి అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట, పైడి మడుగు, కోరుట్ల పట్టణంలో గ్రామ పంచాయతీలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీలలో రికార్డుల నమోదు సరిగా ఉన్నాయా లేదా అని రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో మురుగు నీరు నిల్వ ఉండకుండా శానిటేషన్ ఎప్పటికప్పుడు చేస్తున్నారా అని, మిషన్ భగీరథ నీరు ఇంటింటికీ సరఫరా అవుతున్నాయా లేదా అని సర్వే ద్వారా తెలుసుకుంటున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హరిత హారంలో భాగంగా నర్సరీ మొక్కలను కలెక్టర్ పరిశీలించారు. మొక్కలకు నీరు పోసి సంరక్షించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మాదాపూర్ లో విఘ్నేశ్వర రైస్ మిల్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. కోరుట్ల పట్టణంలోని సివిల్ సప్లై ఆధ్వర్యంలో ఉన్న మండల స్థాయి గోదాంను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే విధంగా కోరుట్ల మున్సిపాలిటీలో డ్రైనేజి వ్యవస్థను, చెరువులను కలెక్టర్ పరిశీలించారు. ప్రకాశం రోడ్డులో గల ముంపు ప్రాంతాలలో గల కంచెర కుంట చెరువును కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంను దృష్టిలో ఉంచుకుని నీటి నిల్వలు ఉండకుండా, ఇండ్లలోకి నీరు వెళ్ళకుండా నీటిని దారి మళ్లించి పెద్ద డ్రైనేజిని నిర్మించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు సరైన వసతులు, మందులు అందుబాటులో ఉన్నాయా, సిబ్బంది పేషెంట్లకు అందుబాటులో ఉంటున్నారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మించిన డయాలసిస్ సెంటర్ ను, నిర్మాణంలో ఉన్న హాస్పిటల్ కొత్త బిల్డింగ్ ను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట %ణ=ణూ% సంపత్ రావు, కోరుట్ల ఆర్. డి. ఓ. ఆనంద్ కుమార్, సివిల్ సప్లై సంబంధిత అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ, మున్సిపాలిటీ సిబ్బంది, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు విస్తృతంగా వైద్య సేవలు అందించాలి

- గర్రెపల్లి పిహెచ్‌సి పరిధిలో సబ్ సెంటర్లు అందిస్తున్న వైద్య సేవలపై సమీక్ష
- సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అతిస్మితంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సుల్తానాబాద్ జూన్ 25 (ప్రజా జ్యోతి) ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు విస్తృతంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. గర్రెపల్లి పీ.హెచ్.సి. పరిధిలో ఉన్న సబ్ సెంటర్లలో అందిస్తున్న వైద్య సేవలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సబ్ సెంటర్ల వారీగా గర్భిణీ స్త్రీల ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్, గర్భిణీ మహిళలకు అందించే టీకాలు, ఎన్.సి.డి స్క్రీనింగ్, సబ్ సెంటర్లలో ఓపి, తదితర అంశాలను కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సబ్ సెంటర్ ల పరిధిలో ఎవరైనా స్త్రీలు గర్భం దాలిస్తే తప్పనిసరిగా ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగేలా చూడాలని, క్షేత్రస్థాయిలో పని చేసే ఆశా కార్యకర్తలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పని చేయాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీ స్త్రీలు రెగ్యులర్ గా చెక్ అప్ చేయించుకొని, అవసరమైన మందులు వాడే విధంగా ఫాలో అప్ చేయాలని, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మార్గదర్శకాలు ప్రకారం సబ్ సెంటర్ పరిధిలో ఎన్.సి.డి స్క్రీనింగ్ చేపట్టాలని, ప్రస్తుతం చేస్తున్న స్క్రీనింగ్ పక్కాగా చేపట్టాలని, మధుమేహం, బీపి గుర్తించిన వ్యక్తులకు వెంటనే మందులు అందజేయాలని, మందుల కొరత రాకుండా ఎప్పటికప్పుడు స్టాక్ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ఆర్.బి.ఎస్.కె పర్యటించే సమయంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు అందుబాటులో ఉంటూ పూర్తి స్థాయిలో ప్రతి పిల్లవాడికి వైద్య పరీక్షలు నిర్వహించేలా చూడాలని, సబ్ సెంటర్ పరిధిలో గల తక్కువ బరువు, తక్కువ ఎత్తు పిల్లలను గుర్తించి, వారి ఎదుగుదలకు అంగన్ వాడీలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. సబ్ సెంటర్ పరిధిలో ప్రతిరోజు జరుగుతున్న ఔట్ పేషెంట్ వివరాలు తెలుసుకున్న కలెక్టర్, ప్రతి వారంలో ఒక రోజు సబ్ సెంటర్ పరిధిలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, ఈ సమాచారాన్ని ముందస్తుగా ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. సబ్ సెంటర్ లలో ఎదైనా సామాగ్రి అవసరం ఉంటే వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ తనిఖీ చేశారు ఆసుపత్రిలో ఉన్న ఔట్ పేషెంట్ వార్డు, జనరల్ వార్డ్, లేబర్ వార్డు, చిన్నపిల్లల వార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ అవుట్ పేషెంట్ ల సంఖ్య, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్ , సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఆర్.ఎం.ఓ డాక్టర్ మహేందర్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్టియు నూతన కార్యవర్గం

గోదావరిఖని, జూన్ 25 (ప్రజాజ్యోతి) భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర అధ్యక్షులుగా గోదావరిఖనికి చెందిన కే.విశ్వనాథ్ ఎన్నికయ్యారు.మంగళవారం ఇల్లందులో ఐఎఫ్టియు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గతంలో బిజెపి ప్రభుత్వం చేసిన 44 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వం బొగ్గు బావులను వేలంపాట వేయాటన్ని నిరసిస్తూ జులై 1 తేదీ నుండి 10వ తేదీ వరకు వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేయాలని కౌన్సిల్ పిలుపునిచ్చింది.ప్రధాన కార్యదర్శిగా ఆరెల్లి క్రిష్ణ,ఉపాధ్యక్షులుగా పి.వరదయ్య,ఉపాధ్యక్షులుగా ఎస్ కె .మధార్ ,సహాయ కార్యదర్శులుగా బి.రాంసింగ్, నున్న అప్పారావు,కోశాధికారి గా డి.లచ్చన్న తో పాటు కమిటీ సభ్యులు గా టి.సాయిలు,అల్తప్ ,మందాడి శ్రీను,దుర్గ ప్రసాద్ , జె రాజేందర్ ,పసునూరి రాజు ,మూతి రాంబాబు,అభిలాష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం 4 కోడ్ లుగా చేయడానికి తాము వ్యతిరేకిస్తుంన్నామని, కార్మికుల హక్కుల కోసం కొత్త చట్టాలను జీవో లను జారీ చేయాలని, చిన్న పరిశ్రమలపై జీఎస్టీని తొలగించాలని,సింగరేణి బొగ్గు బావుల వేలంపాటను వెంటనే ఆపాలని ,కొత్త అండర్ గ్రౌండ్ బాగులను ప్రారంభించాలని,ఉపాధి కూలీలకు రోజుకు రూ.750 రూపాయలు చెల్లించాలని,నెలవారి జీతాలు పొందుతున్న కార్మికులకు నెలకు రూ.26వేల జీతం చెల్లించాలని,మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను వెంటనే అరికట్టాలని ,నేరస్తులను కఠినంగా శిక్షించాలని, ఆదివాసీలపై బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో చేస్తున్న దాడులను నిలిపివేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వమే నడపాలని,హమాలి కార్మికులకు సమగ్ర చట్టాన్ని రూపొందించాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్ నెలకు రూ.7వేలు చెల్లించే విధంగా చట్టం అమలు చేయాలని,అన్ని రంగాలలో పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వం పక్క ఇంటి నిర్మాణం చేయాలని సమావేశంలో తీర్మానం చేశారు.

భూ సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ జి శ్యామ్ ప్రసాద్ లాల్

రామగిరి, జూన్ 25 (ప్రజాజ్యోతి) : 1 సింగరేణి క్రింద చేపట్టాల్సిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో సింగరేణి ఆర్జి 1, ఆర్జి 2, ఆర్జి 3 పరిధిలో ఉన్న పెండింగ్ భూ సేకరణపై సంబంధిత సింగరేణి ఏరియా జిఎంలతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ సింగరేణి పెండింగ్ భూ సేకరణకు సంబంధించి సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సర్వేయర్లను ఆదేశించారు. అర్జి 1 పరిధిలో ఉన్న సింగిరెడ్డిపల్లి, ఆర్జీ 2 పరిధిలో ఉన్న పెద్దంపేట, ఆర్జీ 3 పరిధిలో ఉన్న బుధవారం పేట రత్నాపూర్, తుర్కపల్లి, అక్కెపల్లి, లద్నాపూర్ భూసేకరణ, ఆర్%ఉ%ఆర్ స్థితిగతులపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డి. శ్రీనివాస్, కలెక్టరేట్ పర్యవేక్షకులు జి. సునీత, సింగరేణి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ టార్గెట్‌గా బూడిద లొల్లి

- కాంగ్రెస్‌లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి సహకరిస్తున్నది ఎవరు.?
- కాంగ్రెస్‌లోకి కౌశిక్ రెడ్డి వెళ్తున్నాడా.?
- కొన్ని రోజులుగా హుజురాబాద్‌లో రచ్చకెక్కుతున్న బూడిద రాజకీయం
- పొన్నం వర్సెస్ పాడి మధ్యలో నలుగుతున్న ఇరు పార్టీల నాయకులు
- సవాల్ ప్రతి సవాల్‌లతో వేడెక్కిన హుజురాబాద్ రాజకీయం
- ఇద్దరు నేతల హౌస్ అరెస్ట్ పోలీసులు లాటిఛార్జితో కాంగ్రెస్ కార్యకర్తలకు గాయాలు

జమ్మికుంట, జూన్25(ప్రజా జ్యోతి): హుజరాబాద్ నియోజకవర్గం లో కొన్ని రోజులుగా కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకుల మధ్య సవాల్ ప్రతి సవాల్ లు కొనసాగుతున్నాయి. ఎన్టిపిసి నుండి రవాణా అవుతున్న ఫ్లై యాష్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డాడని హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేస్తూ మంత్రిపై రోజుకు రకంగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి పొన్నంపై ఆరోపణలు చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆధారాలు ఉంటే చూపించాలని అనవసరమైన రాద్ధాంతం చేస్తే ప్రజా క్షేత్రంలో పరువు తీస్తామంటూ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి కౌశిక్ రెడ్డికి గట్టి కౌంటర్లు ఇస్తున్నారు. ఇప్పటి వరకు సవాళ్లు ప్రతి సవాళ్లు చేసుకుంటున్నారు..సోమవారం హైదరాబాదులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీడియా సమావేశంలో పొన్నం ప్రభాకర్ కి సవాల్ విసిరారు. కరీంనగర్ అపోలో వెంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం 11 గంటలకు ఫ్లై యాష్ లో కోట్ల రూపాయల అవినీతి చేయలేదని ప్రమాణ చేయాలని సవాల్ విసిరగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ మీ సవాలను నేను స్వీకరిస్తున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలు సామాన్య ప్రజల దగ్గర తీసుకొని నువ్వు చేసింది మోసం కాదా అని ప్రశ్నించారు..వొడితల ప్రణవ్ సాక్షాదారాలతో సహా నిరూపిస్తానని మంగళవారం రోజు హుజరాబాద్ మండలంలోని చెల్పూర్ ఆంజనేయస్వామి ఆలయం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రమాణం చేయాలని ప్రణవ్ సవాల్ విసిరారు... దీనితో ప్రణవ్ సవాళ్ నేను స్వీకరిస్తున్నాను మంగళవారం ఉదయం 11 గంటలకు చెల్పూర్ ఆలయానికి వస్తున్నాను అని ఎమ్మెల్యే తెలపగా నియోజకవర్గంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. మంగళవారం ఉదయం నుండి నియోజకవర్గంలో ఏం జరుగుతుందోనని కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్న ఈ వ్యవహారం ఎక్కడికి దారితీస్తుందో అని ఇరువర్గాల కార్యకర్తలు నాయకులతో పాటు ఇటు పోలీసు యంత్రాంగం కూడా కాస్త ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం నుండి అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులను పోలీసు ఎక్కడికక్కడ అరెస్టు చేసి స్టేషన్ కి తరలించారు... ఆంజనేయ స్వామి ఆలయం వద్ద కాంగ్రెస్ నాయకులకు పోలీసులకు మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి లాటిచార్జ్ కు దారితీసింది. ఈ లాఠీచార్జిలో ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలకు తీవ్ర గాయాలయ్యాయి.హుజరాబాద్ మండలం సింగాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ ను పోలీసులు హౌస్ అరెస్టు చేయగా వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసంలో పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.

- ఎమ్మెల్యే పాడి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నాడా.?

హుజురాబాద్ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరనున్నాడా.? ఒకటికి పది సార్లు ఒక వ్యక్తిని దొంగ అంటే అది నిజమైనట్టు పదేపదే చెప్పిందే చెబుతూ నానా రభస చేస్తున్న కౌశిక్ రెడ్డి త్వరలో కాంగ్రెస్ పార్టీలోకి వెళు న్నాడు అనేది నియోజకవర్గంలో జోరుగా చర్చ జరుగుతుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ ను టార్గెట్ చేస్తూ పదేపదే రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన కౌశిక్ రెడ్డి పార్టీలోకి తీసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని ఒక ఆలోచనతో ఇదంతా కాంగ్రెస్ నాయకులు చేపిస్తున్నారనేది ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. కౌశిక్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తే ఏ గొడవ ఉండదని అంతా సర్దుకుపోతుందని కౌశిక్ రెడ్డి రాకను వ్యతిరేకిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జిల్లా అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లను ఒప్పించే ప్రయత్నం చేయవచ్చు అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇదంతా వెనక ఉండి కౌశిక్ రెడ్డి చేత ఈ విధంగా చేపిస్తున్నారని స్థానికంగా ప్రజలు,రాజకీయాలు నాయకులు చర్చించుకుంటున్నారు...ప్రజలు ఓట్లేస్తే గెలిచిన కౌశిక్ రెడ్డి అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం పొన్నంపై విమర్శలతోనే తన ర

ప్రైవేట్ స్కూళ్ల ఆగడాలను అరికట్టాలి

అధిక ఫీజు వసూళ్లను కట్టడి చేయాలి
అనుమతులు లేని విద్యాసంస్థలను నిలిపివేయాలి
విద్య హక్కు చట్ట ప్రకారం 25% విద్యార్థుల ప్రవేశాలకు అనుమతించాలి
మణుగూరు జేఏసీ నాయకులు డిమాండ్

మణుగూరు, జూన్ 25, ప్రజాజ్యోతి
మణుగూరు మండలంలో విద్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు నిర్ధారించడం కొరకు, కమిటీని ఏర్పాటు చేసి, ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజులు ప్రకటించి బహిర్గతం చేయాల్సి ఉన్నది. కానీ ఆ విధంగా కమిటీ ద్వారా కానీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారము ఫీజులు నిర్ణహించకుండానే ప్రైవేట్ పాఠశాల యజమానులు వారికి ఇష్టం వచ్చిన విధంగా విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేయుచున్నారు. విద్యా సంస్థలలో కనీస మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు కావలసిన క్రీడా మైదానం, గ్రంథాలయం, సురక్షిత త్రాగునీరు, తగిన బోధన సిబ్బంది, బోధన సామాగ్రి, తదితర వంటి సదుపాయాలు లేకుండా కూడా.. అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు అటువంటి

విద్యాసంస్థలపై తగిన చర్యలు తీసుకుని అత్యధిక ఫీజులు వసూలను కట్టడి చేసి, విద్యార్థులకు విద్యాసంస్థలు నాణ్యమైన బోధన,నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా స్థానిక తహశీల్దార్, నిరంతర పర్యవేక్షణ చేయగలరని మనుగు జేఏసీ కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు, విద్యాహక్కు చట్టం, నిబంధనల ప్రకారము ఉచితంగా విద్యను అందించే కోటాలో, ఏజెన్సీ ప్రాంతంలో గల ప్రైవేట్ విద్యాసంస్థలలో విద్యను గిరిజనుల కు పూర్తి గా ఉచితంగా అందించాలని ఉన్నప్పటికీ, ఆ దిశగా చర్యలు తీసుకోవడంలో సదరు విద్యాసంస్థలు విఫలం అయినాయి. కావున ఇప్పటికైనా నిరుపేద గిరిజనులకు విద్యా హక్కు చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో 100% ప్రవేశాలు కల్పించేలా తగిన చర్యలు తీసుకుని విద్యా హక్కు చట్టం ప్రతిష్టంగా అమలు చేస్తూ, అత్యధిక ఫీజులు వసువులను కట్టడి చేయగలరని స్థానిక తహశీల్దార్ కు మణుగూరు జేఏసీ నాయకులు వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ ను కలిసి, మండలంలోని ప్రతి గ్రామ పంచాయితీలలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పెసా గ్రామసభ అనుమతి తప్పనిసరిగా స్వీకరించాలని. పంచాయితీ లోని పలు గ్రామాభివృద్ధి లో భాగంగా పెసా చట్టాన్ని అమలు చేస్తూ.. ప్రభుత్వ కార్యక్రమాలకు, ప్రజాప్రతినిధులతో పాటు స్థానిక పెసా కమిటీలను ఆహ్వానిస్తూ.. భాగస్వాములను చెయ్యాలని, గ్రామాల్లోని 1/70 చట్టానికి విరుద్ధంగా, పలు భూ బదలాయింపులు, రియల్ ఎస్టేట్ మాఫియా, బహుళ అంతస్తులకు, కబ్జా చేసిన ప్రభుత్వ భూములకు, విచ్చలవిడిగా ఇంటి పన్నులు.. కరెంట్ మీటర్లు.. ఇస్తూ, పలు వెంచర్లకు సహకరిస్తూ.. ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తున్నారని. ఇట్టి అక్రమాలపై ఎటువంటి అనుమతులు ఇవ్వకూడదని, అలా ఇస్తూ అధికార దుర్వినియోగం చేపడితే, భారీ ఎత్తున ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడి చేస్తామని, సంబంధిత అధికారులను జేఏసీ కమిటీ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా.. సంబంధిత అధికారు, ఎంపిడిఓ, ఎమ్మార్వో సానుకూలంగా స్పందించి, పూర్తి స్థాయిలో సహకరిస్తామని, చట్టాలను గౌరవిస్తూ.. పకడ్బందీగా అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. మణుగూరు జేఏసీ అధ్యక్షుడు సోడె రవి కుమార్ దొర, ఉపాధ్యక్షులు పూనెం రమేష్, ఇర్ప రవి కుమార్ దొర, గనిబోయిన ముత్తయ్య, జేఏసీ కార్యదర్శి పూనెం నాగరాజు, ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు వజ్జ జ్యోతి బసు, కృష్ణ, నరేష్, కోడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబాలకు అండగా భరోసా వెల్ఫేర్ సొసైటీ

మణుగూరు, జూన్ 25, ప్రజాజ్యోతి
భరోసా వెల్ఫేర్ సొసైటీ కమిటీ పేద కుటుంబాలకు అండగా ఉంటుందని గౌరవ అధ్యక్షులు లింగబాబు అధ్యక్షులు ఎండి అమినుద్దీన్ అన్నారు. మంగళవారం సమితి సింగారంలోని విద్యానగర్ కాలనీ లోని మడిపేద్ది నాగేష్ కుటుంబానికి 6000 రూపాయల విలువగల బియ్యం నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. భరోసా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు దాతలు ఇజ్జాల రవికుమార్, సుదీప్తి దంపతుల

సహకారంతో భరోసా వెల్ఫేర్ సొసైటీ కమిటీ వారి ఆధ్వర్యంలో అందించారు కుటుంబానికి ఇల్లు కూడా సరిగా లేని కారణంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు. లేవలేని ఇద్దరు దంపతులు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. తల్లి లేని కారణంగా ఆడపిల్లలు వారి నానమ్మను తాతయ్యను చిన్నపిల్లల చూసుకుంటున్నారు. తన తండ్రి రెక్క ఆడితేనే డొక్కాడని ఆ కుటుంబానికి సహాయమందించినందుకు ఆ కుటుంబం వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఆరుట్ల సురేష్ బాబు కుటుంబానికి కూడా బియ్యం నిత్యఅవసర సరుకులు భరోసా కమిటీ వారు అందించారు. ఆ కుటుంబ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలి

కొత్తగూడెం, జూన్ 25, ప్రజాజ్యోతి
ప్రతిఒక్కరూ తప్పనిసరిగా సైకిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత అన్నారు. జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ ఆదేశాల మేరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో

మంగళవారం అన్ని అంగన్వాడి సెంటర్ల పరిధిలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీలు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా అనే వ్యాధి మన శరీరంలోని హిమోగ్లోబిన్ పై ప్రభావితాన్ని చూపిస్తుందని దాని ద్వారా హిమోగ్లోబిన్ తగ్గిపోయి రక్తహీనత వచ్చి మనిషి నీరసంగా, వ్యాధి నిరోధకత లేకుండా ,అనేక జబ్బుల బారిన పడతాడని అనగా గుండె నొప్పి, పక్షవాతం, పుపూస రక్త పోటు, అందత్వం, పిత్తాశయ రాళ్లు, గర్భధారణ సమస్యలు, అవయవ నష్టం తదితర వ్యాధులు రావచ్చని తెలియజేశారు. కాబట్టి .,అందరూ సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయించుకోవాలని దాని కొరకై వైద్య ఆరోగ్యశాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మన్సిపల్ కౌన్సిలర్లు సాహెరా బేగం, బండి నరసింహా అన్ని ప్రాజెక్టుల సిడిపిఓ లు , సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు హెల్త్ విజిటర్స్ ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ప్రభుత్వాలు మారుతున్నా ప్రాజెక్టులు రావటం లేదు

సీతారామతో సింగరేణి మండలానికి నీరు అందించాలి
కండిషన్ లేకుండా రుణమాఫీ చేయాలి-సీపీఐ(ఎం)

కారేపల్లి, జూన్ 25, ప్రజా జ్యోతి : ప్రభుత్వాలు మారుతున్న సాగునీరు అందించే ప్రాజెక్టులు సకాలంలో పూర్తి కావడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కార్యకర్తలకు తరగతులు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రాజెక్టులు పథకాల పేరుతో ప్రజలను మభ్యపుచ్చి అనంతరం ప్రాజెక్టు పక్కన

పెట్టడం, పథకాలను అమలుపై కొర్రీలు పెట్టడం పాలకులకు పరిపాటయిందని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టుతో సింగరేణి మండలాన్ని సస్యశ్యామలం చేయవచ్చని, సీతారామ ప్రాజెక్టు నీటితో సింగరేణి మండలం అంతా సాగునీరు అందించేలా ప్రాజెక్టు కాలువ రూపకల్పన చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి నేడు కుటుంబానికి రెండు లక్షలంటూ కొర్రీలు పెట్టటం సరికాదన్నారు. బ్యాంకులలో రుణం తీసుకున్న ప్రతి రైతుకు రెండు లక్షల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం చేస్తున్న ప్రతి రైతుకు కౌలు రైతుతో సహా రైతు భరోసారూ. 15వేలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, బానోతు బన్సీలాల్, పండగ కొండయ్య, ముండ్ల ఏకాంబరం, కుర్సం శ్రీను, పాసిన్ని నాగేశ్వరరావు, అజ్మీర శోభన్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన రామసహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం ప్రతినిధి, జూన్ 25 ప్రజాజ్యోతి:



ఖమ్మం పార్లమెంటు సభ్యుడిగా గెలుపొందిన రామసహాయం రఘురాం రెడ్డి మంగళవారం పార్లమెంటులో ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. మే నెలలో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పై 4,67,847 ఓట్ల భారీ మెజరిటీతో గెలుపొందారు.

అంతర్గత పరీక్ష ప్రశ్నపత్రాలను తెలుగు ,ఇంగ్లీష్ భాషలో అందించాలి

మణుగూరు రూరల్, జూన్ 25, ప్రజాజ్యోతి
కార్మిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం నిర్వహించే ప్రతి అంతర్గత పోస్ట్ కు సంబంధించిన పరీక్ష పత్రాలను తెలుగు, ఇంగ్లీష్, మరియు ఉర్దూ భాషలలో నిర్వహించాలని కోరుతూ ఏరియా యస్ఓ టూ జియం శ్యామ్ సుందర్ గ మణుగూరు ఏరియా టిబిజికెయస్ నాయకులు నాగెల్లి వినతి పత్రాన్ని అందజేశారు. యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేసిన సమయంలోనే ఎలాంటి సిలబస్ అడుగుతారో తెలియజేయడం వల్ల కార్మికుడి విలువైన సమయాన్ని ఆదా చేయడమే కాకుండా నైపుణ్యత, సమర్థతతో కూడిన కార్మికులు సంస్థకు అందుతారని దానివల్ల నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ఆయన తెలిపారు. ఈపి ఆపరేటర్ టెస్ట్ లో వ్రాత పరీక్ష కు 25 మార్కులు కేటాయించడం జరిగిందని ఆ మార్కులను ప్రత్యేక కాలములో చూపించే విధంగా యాజమాన్యం చొరవ చూపాలని తెలిపారు. విభాగాల వారీగా మార్కులు తెలియజేయడం వల్ల కార్మికుడు ఎక్కడ తన నైపుణ్యాన్ని కోల్పోయినాడో తెలుసుకొని రానున్న రోజుల్లో జరిగే ప్రతిభా పరీక్షలకు తప్పులు చేయకుండా సరిదిద్దుకోవడానికి ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు. మణుగూరు ఏరియా నందు అంతర్గత పోస్ట్ లకు దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వృత్తి విద్యా శిక్షణ కేంద్రం ద్వారా ప్రత్యేక శిక్షణ తరగతులు అందించాలని తద్వారా సంస్థకు మేలైన ప్రయోజనాలు

అందుతాయని ఈ సందర్భంగా ఆయన వినతిపత్రం ద్వారా యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, ముకేష్, సుధాకర్, నాగేశ్వర రావు, మస్తాన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

జూలై 1 నుండి అమలు కానున్న నూతన చట్టాలు

పోలీస్ అధికారులకు, సిబ్బందికి ముగిసిన శిక్షణా తరగతులు
ప్రతి ఒక్క పోలీసు అధికారి కొత్త చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి
శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం, జూన్ 25, ప్రజాజ్యోతి
కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉమెన్స్ కళాశాల నందు నూతన చట్టాల గురించి ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జులై

ఒకటో తేదీ నుండి అమలులోకి రానున్న నూతన చట్టాల పట్ల ప్రతి ఒక్క పోలీసు అధికారులు, సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రతి సబ్ డివిజన్ లోని అధికారులు, సిబ్బందికి ఈ శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. జులై 1వ తేది నుండి దేశవ్యాప్తంగా కొత్త చట్టాలను అమలు చేస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు అనుగుణంగా కొత్త చట్టాలను అనుసరిస్తూ ముందుకు సాగాల్సి ఉంటుందన్నారు. కొత్త చట్టాలైన భారతీయ న్యాయ (బిఎన్ఎస్) భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం-2023 పూర్తి అవగాహన కలిగి ఉన్నపుడే సమర్థవంతంగా విధులు నిర్వహించగలమని, కొత్త చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన రావాలంటే ప్రతి ఒక్కరిలో నేర్చుకోవాలనే తపన ఉన్నప్పుడే సాధ్యం అవుతుందన్నారు. కొత్త చట్టాల అమలు జరిగిన వెంటనే ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. అప్పుడే బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి ఆయా సెక్షన్ల కింద కేసులు నమోదు చేయవచ్చాన్నారు. అరెస్ట్,వాంగ్మూలం నమోదు నందు పాటించవలసిన జాగ్రత్తలు పాటిస్తూ నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించవలసిన తీరు, తదితర అంశాలపై కొత్త చట్టాలలో మార్పుల గురించి వివరించారు. భారతన్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలుగా ఉంటుందన్నారు. అధికారులు, సిబ్బంది ప్రతి ఒక్కరూ కొత్త చట్టాలను నేర్చుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఈ నూతన చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడంలో సమన్వయాధికారిగా వ్యవహరించిన డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్యస్వామీ మరియు కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు మరియు సిబ్బందికి శిక్షణకు సంభందించి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఈ సందర్భంగా అభినందించారు.అదేవిధంగా ఈ తరగతుల ద్వారా శిక్షణను అందించిన సిఐ ఇంద్రశేనారెడ్డి ఎస్సై రాణాప్రతాప్ లను ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, ఇన్స్పెక్టర్ నాగరాజు, సిఐలు వెంకటేశ్వర్లు, కరుణాకర్, శివప్రసాద్, ఇంద్రశేనారెడ్డి ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యను అందిస్తున్న కూసుమంచి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను అభినందించిన జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజ్

కూసుమంచి జూన్25 ప్రజా జ్యోతి
పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ జిల్లాలోని

అతిపెద్ద పాఠశాలగా పేరుగాంచిన కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుల కృషిని ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అభినందించారు. మంగళవారం కూసుమంచి ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు అందుతున్న విద్య గురించి ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు మెరుగయ్యాయని, నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. కూసుమంచి ఉన్నత పాఠశాల ప్రైవేట్ పాఠశాలలు, గురుకులాలకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తుందని జిల్లా పరిషత్ సమావేశంలో

చర్చ జరిగినట్లు అందుకే పాఠశాలను సందర్శించినట్లు వారు తెలిపారు. ప్రధానోపాధ్యాయున్ని పాఠశాల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల అవసరం మేరకు రెండు తరగతి గదులు మంజూరు చేయనున్నట్లు, ఇతర బోధనేతర సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ వేణుగోపాల్ రెడ్డి, ఎంఈఓ రామాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు .వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతన్న శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

భూ నిర్వాసితుల రైతులకు పరిహారం జమ ... రాష్ట్ర మంత్రులకు హర్షం వ్యక్తం చేసిన రైతులు
మంత్రుల చిత్రపటాలకు పూలు పాలాభిషేకం చేసిన రైతులు

సత్తుపల్లి జూన్25 ప్రజా జ్యోతి. ఆర్. సి
మండల పరిధిలోని యాతాలకుంట గ్రామానికి చెందిన 100 మంది రైతుల భూములు సీతారామ ప్రాజెక్టులో కోల్పోవటం వలన ఎన్నో సంవత్సరాలుగా అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడంతో కేవలం 7 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం రైతులందరూ స్థానిక ఎమ్మెల్యే రాగమయి

దయానంద్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, బట్టి విక్రమార్కుల, దృష్టికి తీసుకెళ్లడంతోనే గడువు పెట్టి అదే సమయానికి 100 మంది రైతులకు 10 కోట్ల పరిహారం రైతులకు అందడంతో మంగళవారం రైతులందరూ మంత్రులకు ,ఎమ్మెల్యేకు పూలు పాలాభిషేకం ఘనంగా నిర్వహించి, మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో తిరిగి తిరిగి ఇబ్బంది పడ్డామని కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పిన 75 రోజుల్లో పరిహారం అందించడం ఆనందంగా ఉందన్నారు. రైతు రాజుగా ఉండాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో చల్లగుళ్ళ నరసింహారావు, గాదె చెన్నారావు, నరుకుళ్ళ అప్పారావు, నరేందర్, తాటి మోహన్ రావు, వెచ్చ రాంప్రసాద్, తమ్మిన రవి, పల్లె రామకృష్ణ, బట్టు మధుసూదన్ రెడ్డి, తురస భానుచందర్, సవలం ప్రభాకర్, ఉడతనేని అప్పారావు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి నగదు బహుమతి అందజేసిన భాగం ఫౌండేషన్

బోనకల్,జూన్ 25,ప్రజాజ్యోతి:
పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి మంగళవారం భాగం సేవా ఫౌండేషన్ నిర్వాహకులు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. మండల పరిధిలోని చిరునోముల గ్రామానికి చెందిన వేమా

అరవింద్, చిరునోముల ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, 2023-24 విద్యా సంవత్సరానికి గానూ జిల్లా పరిషత్ పాఠశాలల 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలంలో ప్రథమ ర్యాంకు సాధించాడు. అతని ప్రతిభను ప్రోత్సహిస్తూ భాగం సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తహసిల్దార్ పున్నం చందర్ ,ఫౌండేషన్ నిర్వాహకులు భాగం రాధాకృష్ణ చేతుల మీదుగా విద్యార్థికి రూ 5వేల ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ క్రమశిక్షణ సంకల్ప బలంతో విద్యార్థులు సులభంగా లక్ష్యాన్ని చేదించవచ్చన్నారు. విద్యార్థికి అభినందనలు తెలిపారు. చదువులలో రాణిస్తున్న విద్యార్థులకు ప్రోత్సాహాన్నిస్తున్న భాగం సేవ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు ,వారి సేవా నిరతికి. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న భాగం రాకేష్ కి అభినందనలు తెలిపారు. చదువులలో రాణిస్తున్న విద్యార్థులను, సామాజికపరమైన సేవా కార్యక్రమాలను నిర్వహించడానికి పలు స్వచ్ఛంద సేవా సంస్థలు మరింత ముందుకు రావాలని కోరారు.

రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతి..

భద్రాచలం,జూన్ 25, ప్రజా జ్యోతి
భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎ ఎస్ ఆర్ కాలనీ మరియు అయ్యప్ప కాలనీలో రోడ్స్ మరియు డ్రైనేజ్ సమస్యల పై పిట్టల లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావుని కలిసి వినతిపత్రాన్ని అందజేసిన కాలనీ వాసులు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్,కొండి శెట్టి కృష్ణమూర్తి,చాట్ల రవి,గాడి విజయ్,పుల్లగిరి నాగేంద్ర, కాలనీ వాసులు రమణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్టాండర్డ్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ లిమిటెడ్ ఏర్పాటు

– అనుబంధ సంస్థను ప్రకటించిన స్టాండర్డ్ క్యాపిటల్

జూబ్లీహిల్స్,జూన్25(ప్రజాజ్యోతి)

ఆర్థిక సేవల రంగంలో ప్రముఖస్థానంలో నిలిచిన స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ కంపెనీ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కోసం అనుబంధ సంస్థ స్టాండర్డ్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఇన్సూరెన్స్ బ్రోకర్స్) రెగ్యులేషన్స్, 2018 కింద డైరెక్ట్ బ్రోకర్‌గా వ్యవహరించడానికి ఇప్పటికే ఎన్ఓసి తీసుకోబడిందని, ఐఆర్డిఎఐ బీమా బ్రోకింగ్ లైసెన్స్ తీసుకోవడానికి కూడా దరఖాస్తు చేస్తుందని పేర్కొన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే వ్యక్తులకు విద్యా రుణాలను అందించడానికి ప్రముఖ ఫిన్‌టెక్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నదని,ఈ సహకారం విద్యార్థులకు విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, వారి విద్యాపరమైన లక్ష్యాలను సాధించడానికి వారిని శక్తివంతం చేయడానికి కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. స్టాండర్డ్ క్యాపిటల్ మార్కెట్స్ లిమిటెడ్ ఆర్థిక సేవల రంగంలో అగ్రగామిగా నిలిచిందని, ప్రతి క్లయింట్ ప్రత్యేకతలను గుర్తించి వారి వృత్తిపరమైన సేవలను అందించడానికి కంపెనీ స్థిరంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు. కంపెనీ విభిన్న శ్రేణి వ్యక్తిగత రుణాలను అందిస్తుందని, సౌకర్యవంతమైన రీపేమెంట్ నిబంధనలను కూడా అందిస్తుందని, ఖాతాదారులు తమ లక్ష్యాలను ఎలాంటి ఆందోళనలకు తావులేకుండా నమ్మకంగా కొనసాగించగలరని పేర్కొన్నారు. ఆర్థిక సహాయాన్ని కోరుకునే వ్యాపారాల కోసం, కంపెనీ సౌకర్యవంతమైన ఓవర్‌డ్రాఫ్ట్ ఎంపికలతో వ్యాపార రుణాలను కూడా పొడిగిస్తుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

ఎన్‌డిఎకు షాక్ ఇచ్చిన ఇండియా కూటమి

మొదటిపేజీ తరువాయి..

అవుతారని భావించిన బీజేపీ, ఎన్డీయే కూటమికి విపక్ష కాంగ్రెస్ భారీ షాక్ ఇచ్చింది. సంఖ్యా బలం తక్కువున్నా.. కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పదవికి అభ్యర్థిని నిలిపింది. ఈ మేరకు కేరళ నుంచి 8సార్లు ఎంపీగా గెలుపొందిన కొడికున్నిల్ సురేష్‌ను ఇండియా కూటమి నుంచి స్పీకర్ అభ్యర్థిగా ప్రకటిస్తూ కాంగ్రెస్ నిర్ణయించింది. ఆయన మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షానికి అప్పగించాలన్న సంప్రదాయాన్ని బీజేపీ తుంగలో తొక్కుతోందని రాహుల్ ఆరోపించారు. ఇకపోతే సీనియార్టీ ప్రకారం సురేశ్ ప్రోటెం స్పీకర్ కావాల్సి ఉన్నా, అధికార ఎన్‌డిఎ కూటమి ఒడిషాకు చెందిన మరో సీనియర్ భర్తృహరిని ఎంపిక చేసింది. ఈ నిర్ణయంపై ఇండియా కూటమి ఆగ్రహంతో ఉంది. ఈ క్రమంలో కనీసం డప్యూటి స్పీకర్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ కోరుతోంది. డిప్యూటి పదవిని తమకే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే సయోధ్య కుదరకపోవడంతో దేశ చరిత్రలో తొలిసారిగా లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఇప్పటికి వరకు జరిగిన లోక్‌సభ స్పీకర్ పదవులన్నీ ఏకగ్రీవం అయ్యాయి. కాగా 75 ఏళ్ళ దేశ చరిత్రలో లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం ఇదే తొలిసారి కానుంది. తొలుత స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం అవుతుందని భావించారు. కానీ స్పీకర్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ మెలిక పెట్టింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇండియా కూటమి సభ్యులతో జరిపిన చర్చల్లో.. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు ఇస్తే స్పీకర్‌కి మద్దతు తెలుపుతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు ఎన్డీయే కూటమి దాదాపు అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ, కాంగ్రెస్ అనూహ్యంగా అభ్యర్థిని పోటీలో నిలిపింది. దీంతో స్పీకర్ పదవికి తొలిసారి పోటీ జరుగబోతున్నది. తొలిసారి ప్రతపక్ష అభ్యర్థిగా కొండికునాల్ సురేశ్ పోటీపడుతున్నారు. కాగా ఎన్ డిఏ అభ్యర్థిగా ఓమ్ బిర్లా పోటీపడుతున్నారు. నామినేషన్ల పక్రియ మధ్యాహ్నం 12.00 గంటలకు ముగిసింది. ప్రతిపక్ష ఇండియా బ్లాక్ తో మోడీ నేతృత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ విషయంలో ఓ అంగీకారానికి రాలేకపోయింది. దాంతో స్పీకర్ పదవికి పోటీ నెలకొంది.18వ లోక్ సభ తొలి రోజు సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సహా 262 మంది కొత్తగా ఎన్నికయిన ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. కాగా మిగతా 281 మంది కొత్త ఎంపీలు మంగళవారం ప్రమాణ స్వీకారం చేసారు. వారిలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ ఉన్నారు.స్పీకర్ ఎన్నిక బుధవారం జరుగనున్నది. ఇదిలావుండగా ఇండియా బ్లాక్ కు చెందిన ఎంపీలు పార్లమెంటు లోపల, వెలుపల 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అన్న నినాదాలతో, రాజ్యాంగం ప్రతులను పట్టుకుని నిరసన తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 27 న ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే పక్రియ కొనసాగనున్నది. వచ్చే వారం ఉభయ సభలలో ప్రధాని మోడీ చర్చలపై సమాధానాలు ఇవ్వనున్నారు.

రాజ్యాంగ ప్రతులతో విపక్ష ఎంపిల ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

విపక్ష ఇండియా కూటమి ఎంపీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రొటెం స్పీకర్ నియమించిన తీరుకు వ్యతిరేకంగా సమావేశాలు ప్రారంభం నుంచి విపక్ష కూటమి పార్టీల ఎంపీలంతా రాజ్యాంగ ప్రతులతో సభలో నిరసన తెలుపుతున్నారు. అదేవిధంగా రాజ్యాంగ ప్రతులతోనే ప్రమాణ స్వీకారం కూడా చేస్తున్నారు. పోడియం వద్దకు వెళ్లి ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా కూటమి పార్టీల ఎంపీలంతా ఇదే విధానాన్ని ఫాలో అవుతున్నారు. అఖిలేశ్ యాదవ్ కూడా రాజ్యాంగ ప్రతిని పట్టుకుని ప్రమాణం చేశారు. ఈ క్రమంలో ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రమాణ స్వీకారం దుమారం రేపింది. అసదుద్దీన్ ఒవైసీ హైదరాబాద్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే అసదుద్దీన్ ఒవైసీ వివాదాస్పద నినాదాలు చేశారు. ప్రమాణం పూర్తి చేస్తూ చివర్లో జై భీమ్, జై మీమ్, జై తెలంగాణ, జై పాలస్తీనా అని అసదుద్దీన్ నినాదాలు చేశారు. అసదుద్దీన్ జై పాలస్తీనా అనడంపై అధికార పక్ష నేతలు సైతం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇజ్రాయెల్ పై యుద్ధంలో హమాస్ తో ఆశ్రయం ఇచ్చిన పాలస్తీనాకు భారత ఎంపీ ఎలా మద్దతు ఇస్తారని బీజేపీ ఎంపీలు తీవ్ర అభ్యంతరం తెలిపారు. దీనిపై స్పందించిన స్పీకర్ ఆ పదాలను రికార్డ్స్ నుంచి తొలగిస్తామని చెప్పారు. ఎవరైనా వివాదాస్పద నినాదాలు చేస్తే వాటిని రికార్డ్స్ నుంచి తొలగిస్తారు. అసదుద్దీన్ వాడిన వివాదాస్పద పదాల్ని లోక్ సభ రికార్డ్స్ లో నుంచి తొలగించే అవకాశం ఉంది. ఆదిలాబాద్ ఎంపీ గోడెం నగేష్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఎంపీలు గడ్డం వంశీ కృష్ణ, ధర్మపురి అరవింద్, రఘునందనరావు, కొండా విశ్వేశ్వరరెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి ఇంగ్లీష్‌లో ప్రమాణం చేశారు. ఇక సురేశ్ షెట్కర్, ఈటల రాజేందర్, డీకే అరుణ, మల్లు రవి, కుందూరు రఘువీర్, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, కడియం కావ్య, బలరాం నాయక్ తెలుగులో ప్రమాణస్వీకారం చేశారు. ఇక హైదరాబాద్ ఎంపీ, ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఉర్దూలో ప్రమాణం చేశారు. జై సమ్మక్క సారలమ్మ అని ఈటల రాజేందర్ నినాదం చేసారు. . జై లక్ష్మీ నర్సింహ స్వామి అని నినదించిన కిరణ్‌కుమార్ రెడ్డి. జై భద్రకాళి అని నినాదం చేసిన కడియం కావ్య. .

సికిల్ సెల్ ఎనిమియా పూర్తి నిర్మూలనకు సహకరించాలి

టేకులపల్లి, జూన్ 25, ప్రజాజ్యోతి:

సికిల్ సెల్ ఎనిమియా పూర్తి నిర్మూలనకు సహకరించాలని టేకులపల్లి మండల ఎంపీడీవో జి.రవీందర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా మహిళా శిశు దివ్యాంగ వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు టేకులపల్లి సిడిపిఓ, ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకున్నప్పుడే వ్యాధి నిర్మూలన సాధ్యపడుతుందన్నారు. జూలై మూడో తారీకు వరకు జరిగే అవగాహన సదస్సులతో పాటు వ్యాధి నిర్ధారణకు జరిగే స్క్రీనింగ్ పరీక్షలను ఉపయోగించుకోవాలని కోరారు. సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో ఈ వ్యాధిని గుర్తించడానికి వైద్య సిబ్బంది స్క్రీనింగ్ పరీక్షలు చేస్తారని గ్రామాలలో నిర్దేశిత వయసు ఉన్న ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్ష చేయించుకోవడానికి సహకరించాలని అంగన్వాడీ టీచర్లను కోరారు. జన్యుపరంగా సంభవించే ఈ రక్త సంబంధిత వ్యాధిని సమాజం నుండి నిర్మూలించడానికి ఈ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మనిషి రక్తంలోని ఎర్రరక్త కణాలు గుండ్రని ఆకారంలో ఉండి శరీరంలోని అన్ని భాగాలకు పోషకాహారం ఆక్సిజన్ నిరంతరాయంగా కొనసాగుతుందని కానీ సికిల్ సెల్ వ్యాధి ఉన్నవారి లో రక్తకణాలు కొడవలి ఆకారంలో ఉండి రక్తనాళాల గుండె రక్తం సాఫీగా ప్రవహించడానికి అవరోధం కలిగి ఉంటుందని ఇలాంటి వారిలో రక్తహీనత ఏర్పడి తరచూ రక్తం ఎక్కించాల్సి ఉంటుందని ఆరోగ్యవంతులలో రక్త కణం జీవితకాలం 120 రోజులు అయితే ఈ వ్యాధి ఉన్నవారిలో 20 నుండి 25 రోజులేనని కాబట్టి తీవ్రమైన రక్తహీనత, కామెర్లు, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కీళ్ల నడుము చాతి నొప్పి, కాళ్లు, చేతుల వాపు, దృష్టి సమస్యలు, ఎదుగుదల సరిగా ఉండకపోవడం, గర్భధారణ సమస్యలు,గుండెపోటు వంటివి ఉంటాయని అన్నారు పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ గారు మాట్లాడుతూ ఈ వ్యాధికి సరైన మందులు లేవు.కాబట్టి గర్భధారణకు ముందే భార్యాభర్తలు సికెల్ సెల్ నిర్ధారణ పరీక్షలు విధిగా

చేయించుకొని ఈ వ్యాధిని తర్వాతి తరాలకు అందించకుండా ఉండడం ద్వారా సికిల్ సెల్ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి దేవా, సూపర్వైజర్లు పోరండ్ల శ్రీనివాస్, గుంజ విజయ, ఐసిడిస్ సూపర్వైజర్లు అనురాధ, సక్కుబాయి, లక్ష్మి, నిర్మల, యశోద, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిబాపూలే స్టడీ సర్కిల్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలి

పల్లె పల్లెనా డివైఎఫ్ఐ యువజన సర్వేలు.

కొమురం భీం జిల్లా. జూన్ 25(ప్రజా జ్యోతి)

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడిలో పల్లె పల్లెనా డివైఎఫ్ఐ యువజన సర్వేలు ప్రారంభమయ్యాయి మండలంలోని గ్రామాల్లో సర్వేలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పలు సమస్యలు యువకులు డివైఎఫ్ఐ బృందానికి విన్నపించారు. నావేగూడ గ్రామంలో అనేక

సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామానికి రాకపోకలు బంద్ అవుతున్నాయి గ్రామానికి వెళ్లే దారిలో ఒక వర్రె ఉంది దానికి వంతెన లేక వర్షాకాలంలో ఇబ్బందులు ఏమైనా అత్యవసర పరిస్థితి వస్తే ప్రజలు ఇబ్బందులు పడాల్సిందే. అదేవిధంగా జ్యోతి బాపులే పేరుతో సరి సర్కిల్ కోసం ఒక భవనం నిర్మించడానికి డిఎంఎఫ్టి నుంచి ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా అది ఒక కాంట్రాక్టర్కు టెండర్ ఇస్తే ఆ కాంట్రాక్టర్ పిల్లర్లు వేసి పునాది వరకు నిర్మించారు అంతేకాకుండా ఆ కాంట్రాక్టర్కు గ్రామ ప్రజలు 50 వేల రూపాయల నిధి ప్రజల వద్ద నుంచి వసూలు చేసి ఇస్తే ఇప్పటివరకు ఆ కాంట్రాక్టర్ ఆ గ్రామానికి రాలేదని ప్రజలు డివైఎఫ్ఐ బృందానికి విన్నవించారు. అంతేకాకుండా మురికి కాలువలో సిటి సిసి రోడ్లు లేక ప్రజలకు ఇబ్బంది అవుతుందని వివరించారు. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ బృందం స్పందిస్తూ వెంటనే ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి ఆ గ్రామానికి ఒక వంతెన అదే విధంగా సరే సర్కిల్ కోసం ఇచ్చినటువంటి నిధులను దానికి ఉపయోగించే విధంగా ఆ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వెంటనే జ్యోతిబాపూలే సరే సర్కిల్ భవన నిర్మాణాన్ని ప్రారంభించాలని డివైఎఫ్ఐ బృందం అధికారాన్ని ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేసింది అదేవిధంగా తేజపు గ్రామపంచాయతీలోని తేజుకుడకు ప్రధాన రహదారి లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ప్రజాప్రతినిధులు హామీలకు పరిమితం అవుతున్నారు తప్ప రోడ్డు సమస్యను పరిష్కరించడం లేదని గ్రామం కు ఒక కిలోమీటర్ ప్రధాన రహదారి ఉంటుంది దాన్ని నిర్మించడంలో ప్రజాప్రతినిధులు అధికారులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. గ్రామం మొత్తానికి ఒకే ఒక మురికి కాల్వ ఉంది అది చెత్త చెదారంతో నిండి ఉంది గ్రామపంచాయతీ సిబ్బంది చెత్త తీయడంలో నిర్లక్ష్యం వాయిస్తున్నారు. గ్రామ పంచాయతీకి సిబ్బంది కేవలం ఇద్దరు కార్మికులే ఉన్నారు కారోబార్ కూడా లేకపోవడంతో ఆ గ్రామ పంచాయితీ వ్యవహారాలను చూసే నాధుడే కరువయ్యారు. సీసీ రోడ్లు మురికి కాలువలు లేక గ్రామంలో ఇబ్బంది కలుగుతున్నాయని ప్రధానంగా రహదారి మంజూరు చేసే నిర్మించాలని సిసి రోడ్డు మురికి కాలువలు మంజూరు చేసి వీరి దీపాలు అమర్చే విధంగా అధికారులు ప్రజాప్రతితులు చూడాలని భారత ప్రజాతంత్ర యువజన డి వై ఎఫ్ ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో ప్రజలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గుడిసెల కార్తీక్. డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నిఖిల్ వడ్డూరి శ్రీకాంత్ డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు జాడి తిరుపతి. మరియు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

ఆదాయపన్నును మంత్రులే చెల్లించాలి

మొదటిపేజీ తరువాయి..

ఆదాయపు పన్ను చెల్లించాలని సీఎం మోహన్ యాదవ్ సూచించారు. ఇందుకు కేబినెట్‌లో ఏకాభిప్రాయం వ్యక్తమైంది. మధ్యప్రదేశ్ సర్కారు తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. మంత్రులు, అధికారులు సొంతంగానే విద్యుత్ బిల్లులు చెల్లించాలని అస్సాంలోని హిమంత బిశ్వశర్మ సర్కారు నిర్ణయం తీసుకున్న కొద్ది రోజులకే మధ్యప్రదేశ్ సర్కారు నుంచి ఈ నిర్ణయం వెలువడడం గమనార్హం.

నీట్‌అక్రమాలపై సిబిఐ దూకుడు

మొదటిపేజీ తరువాయి..

నీట్ అక్రమాలపై బిహార్, గుజరాత్‌లో నమోదైన కేసుల దర్యాప్తునకు ఆదివారానికే పట్నా, గోధ్రాకు చేరుకున్న సీబీఐ ప్రత్యేక బృందాలు దర్యాప్తును ముమ్మరం చేశాయి. పట్నాకు చేరుకున్న సీబీఐ బృందం.. కొద్దిరోజులుగా అక్కడ పేపర్ లీక్ కేసును అత్యంత సమర్థంగా దర్యాప్తు చేస్తున్న ఆర్థిక నేరాల విభాగం కార్యాలయానికి సోమవారం ఉదయం వెళ్లి కీలక వివరాలు సేకరించింది. ముమ్మర దర్యాప్తు చేసి ఇప్పటికే 18 మందిని అరెస్టు చేసిన ఈవోయు.. వారి మొబైల్ ఫోన్లను, సిమ్‌కార్డులను, ల్యాప్‌టాప్‌లను, పోస్ట్‌డేటెడ్ చెక్కులను, కాల్చేసిన నీట్ ప్రశ్నపత్రం అవశేషాలను స్వాధీనం చేసుకుంది. నీట్ అక్రమాలపై దర్యాప్తు బాధ్యతను సీబీఐకి బదిలీ చేస్తూ బిహార్ సర్కారు ఆదివారం సాయంత్రం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో.. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న నిందితులందరినీ విచారణ నిమిత్తం సీబీఐ బృందం ట్రాన్సిట్ రిమాండ్‌పై ఢిల్లీకి తీసుకెళ్లే అవకాశం ఉందని ఈవోయు అధికారి ఒకరు తెలిపారు. ఈ కేసులో కీలక నిందితుడైన దానాపూర్ మునిసిపల్ కార్పొరేషన్ జూనియర్ ఇంజనీర్ సికందర్ ప్రసాద్ యాదవేందుపై ఆదాయానికి మించి ఆస్తుల కేసు కూడా సీబీఐ నమోదు చేసే అవకాశం ఉందని వెల్లడించారు. యాదవేందును ఈ కేసులో ప్రధాన నిందితుడిగా గుర్తించినట్టు ఆ అధికారి వెల్లడించారు. అతడికి క్రిమినల్ కార్యకలాపాల్లో పాల్గొన్న చరిత్ర ఉంది. 2012లో జూనియర్ ఇంజనీర్ కాక ముందు అతడు రాంచీలో కాంట్రాక్టర్‌గా పనిచేసేవాడు. గతంలో జరిగిన రూ.3 కోట్ల విలువైన ఎల్ఈడీ స్కామ్‌లో అతడికి జైలు శిక్ష పడింది' అని ఆ అధికారి వివరించారు. మరోవైపు.. గోధ్రాకు చేరుకున్న సీబీఐ బృందం స్థానిక పోలీసు అధికారులను కలిసి, నీట్ పేపర్ లీక్‌కు సంబంధించి వివరాలు సేకరించినట్టు పంచమహల్ జిల్లా ఎస్పీ హిమాన్షు సోలంకి తెలిపారు. సీబీఐ దర్యాప్తునకు తాము అన్ని విధాలుగా సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో గుజరాత్ పోలీసులు ఇప్పటిదాకా ఐదుగురిని అరెస్ట్ చేశారు. అక్కడి ఒక కేంద్రంలో పరీక్ష రాసే 27 మంది అభ్యర్థులతో వారు ఒప్పందం చేసుకున్నారు. దాని ప్రకారం.. వారు ప్రశ్నపత్రంలో తమకు తెలిసిన సమాధానాలు రాసి మిగతావాటిని వదిలిపెడితే, వాటికి వీరు సమాధానాలు రాస్తారు. ఇందుకోసం ఒక్కొక్క అభ్యర్థి నుంచి రూ.10 లక్షలు తీసుకున్నారు. ఈ మేరకు వారిపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. వారు సహకరించినప్పటికీ.. ఆ 27 మందిలో ముగ్గురు మాత్రమే నీట్‌ను క్లియర్ చేసినట్టు సమాచారం. ఇక.. మహారాష్ట్రలోనూ నీట్ అక్రమాలకు పాల్పడ్డ ఆరోపణలపై నాందేడ్ యాంటీ టెర్రరిజమ్ స్క్వాడ్ (ఏటీఎస్) అధికారులు లాతూర్‌కు చెందిన జలీల్ ఖాన్ ఉమర్ ఖాన్ పఠాన్ అనే జిల్లా పరిషత్ స్కూల్ టీచర్‌ను అరెస్ట్ చేశారు. అతడితో పాటు లాతూరుకే చెందిన సంజయ్ తుకారామ్ జాధవ్ అనే టీచర్‌పైన, నాందేడ్‌కు చెందిన ఇరాన్నా మష్నజీ కొంగల్వార్, ఢిల్లీకి చెందిన గంగాధర్ అనే ఇద్దరు వ్యక్తులపైన కేసు నమోదు చేశారు. జలీల్‌ఖాన్‌ను అరెస్ట్ చేసిన ఏటీఎస్ అధికారులు.. పరారీలో ఉన్న మిగతా ముగ్గురి కోసం గాలిస్తున్నారు. కాగా.. నీట్ పరీక్షను రద్దు చేసి, మళ్లీ పరీక్ష నిర్వహించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించిన రాజస్థాన్ హైకోర్టు.. ఆ పిటిషన్లపై స్పందన తెలపాలంటూ జాతీయ టెస్టింగ్ ఏజెన్సీకి, కేంద్రానికి నోటీసులు జారీ చేసింది.

గుప్త నిధుల పేరుతో మోసం చేసిన వ్యక్తుల అరెస్టు

పాలకుర్తి, జూన్ 25(ప్రజాజ్యోతి):–

కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన బాధితురాలి వద్ద నుండి గుప్త నిధులు, జ్యోతిషం పేరుతో 15 లక్షల రూపాయలు తీసుకుని మోసం చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశామని జనగామ డిసిపి రాజ మహేంద్ర నాయక్ తెలిపారు.

మంగళవారం పాలకుర్తి పోలీసు స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుప్త నిధులు, జ్యోతిషం పేరుతో మోసాలకు పాల్పడ్డ ముఠాను అరెస్టును చూపించారు, ముఠా మోసం చేసిన తీరును అయన వివరించారు. మూడు నెలల క్రితం మహిళ తన అత్త ఎస్సీ కాలనీ కొడకండ్ల నందు తిరుగుతుండగా కడమంచి రజనీకాంత్ గ్రామము చీర్లవంచ, అగ్రహారం, వేములవాడ మండలం, సిరిసిల్ల జిల్లా అనే వ్యక్తి తన వద్దకు వచ్చి తను కొన్ని సమస్యలతో బాధపడుతున్నానని ఇప్పటివరకు తన ఇంట్లో నలుగురు చనిపోయారని చెప్పినాడు. ఇంట్లో నలుగురు చనిపోయారు అని చెప్పేసరికి అతని మాటలు నమ్మి. అట్టి రజినీకాంత్ ను తన ఇంటికి తీసుకెళ్లి చూపెట్టగా ఇంట్లో గుప్తనిధి ఉందని దానివల్లనే ఇలా నలుగురు చనిపోయారని చెప్పాడు. ఆ గుప్త నిధులను బయటకు తీయని ఎడల మిగతా వారందరూ కూడా చనిపోతారు అని భయభ్రాంతులకు గురి చేయడంతో ఏం చేయాలని అడగ్గా మీ ఇంట్లో ఉన్న గుప్త నిధులను బయటకు తీయాలని ఒక పూజ చేయాలని దానికోసం ముందుగా అంజనం వేసి చూడాలని, అంజనం కోసం యాదగిరిగుట్ట లోని షాప్ కి వెళ్లి ఒక పౌడర్ తీసుకొని రావాలని చెప్పగా మేము అక్కడికి వెళ్లి175000 కట్టి అట్టి పౌడర్ తీసుకొని వచ్చి ఆ స్వాములకు సమాచారం అందించడంతో రజనీకాంత్, మోటం సురేష్, అనే ఇద్దరు వచ్చి పరీక్షించి నిజంగానే మా ఇంట్లో గుప్త నిధులు ఉన్నాయని అందుకుగాను పూజా సమాను కోసం 9,20,000 ఖర్చు అవుతుందని చెప్పగా 9,20,000 తీసుకొని వేములవాడలోని విగ్నేశ్వర పూజ స్టోర్ లో తొమ్మిది లక్షల ఇరవై వేలు కట్టి పూజ సామాను తీసుకోగా ఆ పూజ చేయడం కోసం నరసింహ, సురేష్ లు కలిసి కొడకండ్ల లోని మా ఇంటి వద్దకు వచ్చి పూజ చేసి 15 రోజులు

ఇదే విధంగా మమ్ములను పూజ చేయమని చెప్పి 15 రోజుల తర్వాత మళ్లీ ఇలాంటి పూజ ఒకటి చేయాలని అందుకు 14 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పగా అందులో భాగంగా తను తన భర్త, తన అక్క, బావ, కలిసి కరీంనగర్ లోని శ్రీ రాజరాజేశ్వర పూజా షాప్ దగ్గరికి వెళ్లి 7 లక్షల రూపాయలు చెల్లించి వచ్చినాము మిగిలిన ఏడు లక్షలు కట్టాలని కట్టినట్లయితే అట్టి పూజా సామాన్లు తీసుకొని వస్తామని చెప్పగా మీరైతే ముందు పూజ చేయండి తర్వాత డబ్బులు ఇస్తామని చెప్పడంతో ఈరోజు కొడకండ్ల గ్రామానికి పూజ సామాన్ తో పాటు నరసింహ పూజ చేయడం కోసం కొడకండ్ల కి రావడం జరుగగా. పోలీసు వారు ముందస్తు ప్రణాళికతో నరసింహను కొడకండ్ల ఎస్ ఐ మరియు అతని బృదం పట్టుకోగా, అతని వద్ద నుండి కార్, ఫోన్ స్వాధీనం చేసుకోవటం జరిగిందని తెలిపారు. బాధితురాలికి సంబంధిచినటువంటి 12 లక్షల 97 వేల రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు . 540 వెండి నగా బొమ్మ కాయిన్స్, లక్మి దేవి కాయిన్స్, వీటి విలువ సుమారు 40000, 76 బంగారు రేకు నాగ, లక్ష్మీ దేవి కాయిన్స్ వీటి విలువ సుమారు లక్ష యాభై వేలు ఉంటుంది, పూజ కోసం ఉపయోగించే చెక్క పెట్టెలు, ఒక క్యాష్ కౌంటింగ్ మెషీన్, 2 కార్స్ స్వాధీనం చేసుకున్నమన్నారు. తరువాత నర్సింహా చెప్పిన విదంగా వినుకొండ సంపత్ కుమార్ అనే వ్యక్తి ఎస్ఆర్ఆర్ శ్రీ రాజరాజేశ్వర పూజా దుకాణం కు వెళ్లి అతని వద్దనుండి బాధితురాలికి సంబంధిచినటువంటి 2 లక్షల 50 వేల రూపాయలు మరియు అప్పుడప్పుడు పూజలకు తిరగటం కోసం ఉపయోగించే ఒక కార్ నీ చూపించగా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరిద్దరి వద్ద నుండి మొత్తం 15 లక్షల 47 వేల రూపాయలు మరియు 540 వెండి రేకు నాగపడిగా బిళ్ళలు మరియు 76 బంగారు రేకు నాగపడిగా బిళ్ళలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. గతంలో కూడా నర్సింహా మీద ఇదే విధమైన మోసాలు చేసినందుకు గాను రాచకొండ జిల్లా ఆత్మకూరు పోలీసు స్టేషన్ నందు కేసు ఐనది మిగతా నిందితులు కడమంచి రజనీకాంత్, మోటాం సురేష్ లు ఇద్దరూ పెద్దూరు గ్రామం సిరిసిల్ల మండలం జిల్లా కి చెందినవారు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని తెలిపారు. గ్రామాలలో తిరుగుతూ ప్రజలకు జాతకం జోతిష్యం చెబుతామంటూ వాళ్ళ బలహీనతలను ఆసరాగా చేసుకొని గుప్తనిధులు, మంత్రాలు, తంత్రాలు అనే పేర